# మొత్తం జ్ఞానం యొక్కసారం - స్మృతి .... 2-1-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు సమర్థ తండ్రి నలువైపుల ఉన్న తన సమర్థ పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి ఒక సమర్థ బిడ్డ తన సమర్థతను అనుసరించి ముందుకు వెళ్తున్నారు. ఈ సమర్థ జీవితం అంటే సుఖమయ శ్రేష్ఠ సఫలతా సంపన్న జీవితం యొక్క ఆధారం ఏమిటి? ఆధారం ఒకే మాట - 'స్మృతి'. డ్రామా అంతా 'స్మృతి' మరియు 'విస్మృతి' రెండింటి ఆట. ఈ సమయంలో స్మృతి యొక్క ఆట నడుస్తుంది. బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని బాప్‌దాదా దేని ఆధారంగా పరివర్తన చేసారు? మీరు ఆత్మ, శరీరం కాదు అని కేవలం స్మృతి ఇప్పించారు. ఈ స్మృతి ఎంతో అలౌకిక పరివర్తనను తీసుకువచ్చింది; అన్నీ మారిపోయాయి కదా! మానవ జీవితం యొక్క విశేషతయే - స్మృతి. స్మృతి అనేది బీజం; ఈ బీజం ద్వారా వృత్తి, దృష్టి, కృతి, మొత్తం స్థితియే మారిపోతుంది. అందువలనే ఎటువంటి స్మృతియో అటువంటి స్థితి అని మహిమ చేస్తారు. పునాది అయిన స్మృతినే బాబా పరివర్తన చేసారు. పునాది శ్రేష్ఠంగా ఉంది కనుక జీవితం అంతా శ్రేష్ఠంగా అయిపోయింది. మీరు శరీరం కాదు, ఆత్మ అనే ఎంత చిన్న విషయాన్ని పరివర్తన చేసారు - ఈ పరివర్తన ద్వారానే ఆత్మ మాస్టర్ సర్వశక్తివాన్ కనుక స్మృతి వస్తూనే సమర్థంగా అయ్యింది. ఇప్పుడు ఈ సమర్థ జీవితం ఎంత ప్రియంగా అనిపిస్తుంది! స్వయం కూడా స్మృతిస్వరూపంగా అయ్యారు మరియు ఇతరులకు కూడా ఇదే స్మృతి ఇప్పించి ఎలా ఉన్నవారిని ఎలా చేసేస్తున్నారు! ఈ స్మృతి ద్వారా ప్రపంచాన్నే మార్చేసారు. ఈ ఈశ్వరీయ ప్రపంచం ఎంత ప్రియమైనది!

సేవార్థం ప్రాపంచిక ఆత్మలతో ఉంటున్నా కానీ మనస్సు సదా అలౌకిక ప్రపంచంలో ఉంటుంది; దీనినే స్మృతిస్వరూపం అని అంటారు. ఏ పరిస్థితి వచ్చినా కానీ స్మృతిస్వరూప ఆత్మ సమర్థంగా ఉంటుంది కనుక పరిస్థితిని ఏవిధంగా భావిస్తుంది? ఆటగా భావిస్తుంది; ఎప్పుడూ భయపడరు. ఎంత పెద్ద పరిస్థితి అయినా కానీ సమర్థ ఆత్మకు గమ్యానికి చేర్చేటందుకు అవి మార్గమధ్య దృశ్యాలవంటివి. మార్గమధ్యలో దృశ్యాలు బావుంటాయి కదా! ఖర్చు పెట్టుకుని మరీ అటువంటి దృశ్యాలను చూడడానికి వెళ్తారు. ఇక్కడ కూడా ఆబూని చూడడానికి వెళ్తున్నారు కదా! ఒకవేళ మార్గం మధ్యలో దృశ్యాలు ఏమీ లేకపోతే ఆ మార్గం బావుంటుందా? విసిగిపోతారు. అదేవిధంగా స్మృతిస్వరూప సమర్థ ఆత్మకు పరిస్థితి, పరీక్ష, విఘ్నం, సమస్య ఇలా ఏదైనా అనండి కానీ అవన్నీ మార్గమధ్య దృశ్యాలవంటివి. గమ్యం యొక్క మధ్యలోని ఈ దృశ్యాలను అనేకసార్లు దాటాము అని వారికి స్మృతి ఉంటుంది; క్రొత్తేమీ కాదు అనుకుంటారు. దీనికి కూడా పునాది ఏమిటి? స్మృతి. ఒకవేళ ఈ స్మృతి మర్చిపోయారు అనగా పునాది కదిలింది అంటే జీవితం అనే బిల్డింగ్ అంతా కదలడం ప్రారంభిస్తుంది. మీరు అచంచులు కదా! మొత్తం చదువు యొక్క నాలుగు సబ్జక్ట్‌లకి ఆధారం కూడా స్మృతియే. అన్నింటికంటే ముఖ్య సబ్జక్ట్ - స్మృతి. స్మృతి అంటే నేనెవరు? బాబా ఎవరు? అని గుర్తు ఉంచుకోవటం. రెండవ సబ్జక్ట్ - జ్ఞానం. రచన మరియు రచయితల జ్ఞానం లభించింది. అనాదిలో మీరు ఎవరు, ఆదిలో ఎవరు మరియు వర్తమాన సమయంలో ఎవరు అంటే బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవత అని స్మృతి ఇప్పించారు, ఇంకా మరెన్నో స్మృతి ఇప్పించారు కనుక జ్ఞానానికి కూడా ఆధారం స్మృతి అయ్యింది కదా! ఇక

Created by Universal Document Converter

మూడవ సబ్జక్ట్ - దివ్యగుణాలు; బ్రాహ్మణాత్మలైన మీ గుణాలు ఇవీ అని దివ్యగుణాలను స్మృతి ఇప్పించారు. గుణాల జాబితా స్మృతి ఉంటుంది కనుకే సమయానుసారంగా ఆ గుణాలను కార్యంలో మరియు కర్మలో ఉపయోగిస్తున్నారు. కొన్ని సమయాలలో స్మృతి తక్కువ అవ్వటం వలన ఫలితం ఏమి వస్తుంది? సమయానికి గుణాలను ఉపయోగించలేరు. సమయం గడిచిపోయిన తర్వాత స్మృతి వస్తుంది, ఆ తర్వాత చేయాలనుకోలేదు కానీ అయిపోయింది, ఇకముందు అలా చేయము అంటారు. అంటే దివ్యగుణాలను కూడా కర్మలోకి తీసుకువచ్చేటందుకు సమయానికి స్మృతి రావాలి. మీ గురించి మీకే నవ్వు వస్తుంది కదా! ఏ విషయం అయినా లేదా వస్తువు అయినా కానీ సమయానికి మర్చిపోతే పరిస్థితి ఎలా ఉంటుంది? వస్తువు ఉంది కానీ సమయానికి జ్ఞాపకం రావటంలేదనుకోండి అప్పుడు భయమేస్తుంది కదా! అలాగే ఇక్కడ కూడా సమయానికి జ్ఞాపకం రావటం లేని కారణంగా అప్పుడప్పుడు భయపడిపోతున్నారు. మరి అయితే దివ్యగుణాలకు కూడా ఆధారం ఏమైంది? సదా స్మృతి స్వరూపం. అప్పుడు నిరంతరం మరియు స్వతహాగా దివ్యగుణాలు సహజంగా ప్రతి కర్మలో, లేదా కార్యంలో ఉపయోగపడుతూ ఉంటాయి. నాల్గవ సబ్జక్ట్ - సేవ. దీనిలో కూడా నేను విశ్వకళ్యాణకారిని, నిమిత్త ఆత్మను అని స్మృతి స్వరూపంగా కాకపోతే సేవలో సఫలత పొందలేరు మరియు ఆ సేవ ద్వారా ఏ ఆత్మని స్మృతిస్వరూపంగా తయారు చేయలేరు. కనుక సేవ అంటేనే స్వయం యొక్క మరియు బాబా యొక్క స్మృతిని ఇప్పించడం. కనుక నాలుగు సబ్జక్ట్సకి ఆధారం - స్మృతియే అయ్యింది కదా! మొత్తం జ్ఞానం యొక్క సారం కూడా ఒకే మాట - స్మృతి. అందువలనే బాప్‌దాదా ముందుగానే అంతిమ పేపర్‌లో ఏమి ప్రశ్న వస్తుందో చెప్పేశారు. పెద్ద పేపర్ ఉండదు, పేపర్‌లో ఒకే ప్రశ్న ఉంటుంది. ఏ ప్రశ్న ఉంటుంది? నష్టోమోహా స్మృతిస్వరూప. ప్రశ్న మొదటే చెప్పేసారు కనుక అందరు పాస్ అవ్వాలి. అందరు మొదటి నెంబర్‌లో పాస్ అవుతారా లేక నెంబర్ ప్రకారం పాస్ అవుతారా?

డబల్‌విదేశీయులు ఏ నెంబర్‌లో పాస్ అవుతారు? (మొదటినెంబర్) మాలను సమాప్తి చేసేయమంటారా? లేక వేరే మాల తయారుచేయాలా? ఉల్లాసం అయితే చాలా మంచిగా ఉంది. చివర వచ్చినా కానీ వేగంగా వెళ్ళే విశేష అవకాశం డబల్ విదేశీయులకు ఉంది. ఇది మీకు అవకాశం. వేరే మాల తయారుచేస్తే సత్యయుగంలో పిక్‌నిక్ స్థానాలలో ఉండవలసి వస్తుంది, ఇది ఇష్టమైతే వేరే మాల తయారుచేస్తాను. మీ కోసం మాలలో స్థానాన్ని ఉంచారు, వచ్చేస్తారు. మంచిది. టీచర్స్ అందరు స్మృతిస్వరూపులు కదా! నాలుగు సబ్జక్టులలో స్మృతిస్వరూపులు. కష్టమైన పని కాదు కదా! టీచర్స్ అంటే తమ స్మృతిస్వరూప ముఖకవళికల ద్వారా ఇతరులను కూడా స్మృతిస్వరూపంగా తయారుచేయటం. మీ ముఖకవళికలే ఇతరులకు నేను ఆత్మను అనే స్మృతిని ఇప్పించాలి. మస్తకంలో మెరిసే ఆత్మను లేదా మణిని చూడాలి. సర్పానికి ఉన్న మణిని చూసినప్పుడు సర్పం వైపు ఎవరికీ ధ్యాస వెళ్ళదు,మణి వైపుకి వెళ్తుంది అదేవిధంగా అవినాశి మెరిసే మణిని చూడటం ద్వారా దేహాభిమానం యొక్క స్మృతి రాదు, ధ్యాస స్వతహాగానే ఆత్మ వైపు వెళ్తుంది. టీచర్స్ ఈ సేవకు నిమిత్తులు. విస్మృతిలో ఉన్న వారికి స్మృతి ఇప్పించడమే - సేవ. సమర్ధంగా ఉన్నారా లేక అప్పుడప్పుడు భయ పడుతున్నారా? టీచర్సే భయపడితే విద్యార్థులు ఏమవుతారు? టీచర్స్ అంటే సదా స్వతహా మరియు నిరంతర స్మృతిస్వరూపం నుండి సమర్ధస్వరూపులు. ఎలా అయితే బ్రహ్మాబాబా ముందు ఉన్నారో అలాగే టీచర్స్ కూడా ముందు ఉన్నారు కదా! నిమిత్తులు

Created by Universal Document Converter

అంటే ముందు ఉండేవారు. సేవకి సమర్పణ అవ్వడానికి ధైర్యం చూపారు, సమర్థంగా అయ్యారు. ఈ స్మృతి త్యాగానికి భాగ్యం. త్యాగం చేసేసారు, ఇప్పుడు భాగ్యం గొప్పవిషయమా! త్యాగం చేసారు కానీ ఆ త్యాగం త్యాగం కాదు ఎందుకంటే ప్రాప్తి చాలా ఎక్కువ. ఏమి త్యాగం చేసారు? కేవలం తెల్లవస్త్రాలే ధరిస్తున్నారు, అంటే మరింత అందంగా అయ్యారు, ఫరిస్తాలు, దేవదూతలైపోయారు. ఇంకేమి కావాలి! ఆహారపానీయాలు కొన్నింటిని వదిలారు, అది అయితే ఈరోజుల్లో వైద్యులు కూడా ఎక్కువ తినకండి, తక్కువగా తినండి, సాధారణంగా తినండి అని చెప్తున్నారు. ఈరోజుల్లో వైద్యులు కూడా తిననివ్వటంలేదు. ఇంకేమి వదిలారు? నగలు పెట్టుకోవటం మానేసారు. ఈరోజుల్లో నగలు వెనుక దొంగలు వస్తున్నారు. కనుక వదిలి పెట్టి మంచి పని చేసారు, తెలివైనపని చేశారు. అందువలన త్యాగానికి కోటానుకోటిరెట్లు ప్రాప్తి లభించింది. మంచిది.

ఇప్పుడు బాబాకి ఏథెన్స్ ఆత్మలు జ్ఞాపకం వస్తున్నారు. (ఏథెన్స్‌లో పెద్ద సేవాకార్యం నడుస్తుంది) వారు కూడా చాలా జ్ఞాపకం చేస్తున్నారు. ఏదైనా విశాలకార్యం జరుగుతున్నప్పుడు ఆ బేహద్‌కార్యంలో బేహద్‌బాబా మరియు బేహద్‌పరివారం తప్పకుండా జ్ఞాపకం వస్తారు. సేవకు వెళ్ళిన పిల్లలు ధైర్యం గల పిల్లలు. ఎవరైతే నిమిత్తం అయ్యారో వారి ధైర్యం కార్యాన్ని శ్రేష్ఠంగా మరియు అచంచలంగా చేస్తుంది. బాబా యొక్క స్నేహం మరియు విశేషాత్మల యొక్క శుభభావన, శుభకామన పిల్లల వెంట ఉన్నాయి. బుద్ధివంతులకి బుద్ధివంతుడైన బాబా ఎవరోకరిని నిమిత్తం చేసి తన కార్యాన్ని పూర్తి చేస్తారు. అందువలన నిశ్చింతా చక్రవర్తులై లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి, శుభభావన, శుభకామన యొక్క తరంగాలు వ్యాపింపచేస్తూ ఉండండి. ప్రతి ఒక్క సేవాధారి బిడ్డకు బాప్‌దాదా పేరు మరియు విశేషత అనుసారంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు.

**సదా నిరంతర స్మృతిస్వరూప సమర్థ ఆత్మలకు, సదా స్మృతి స్వరూపంగా అయ్యి ప్రతి పరిస్థితిని మార్గమధ్యదృశ్యంగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా బాబా సమానంగా నలువైపుల స్మృతి యొక్క అలను వ్యాపింపచేసే మహావీర్ పిల్లలకు, సదా తీవ్రవేగంతో పాస్‌విత్‌ఆనర్ అయ్యే మహారథి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పవిత్రహంసల యొక్క పరిభాష .... 6-1-90

**అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు జ్ఞానసాగరుడైన బాబా పవిత్రహంసల సంఘటనను చూస్తున్నారు. హోలీహంస అంటే స్వచ్ఛత మరియు విశేషత కలిగిన ఆత్మలు. స్వచ్ఛత అంటే మనసా, వాచా, కర్మ, సంబంధం – అన్నింటిలో పవిత్రత. పవిత్రతకు గుర్తుగా సదా తెలుపు రంగు చూపిస్తారు. పవిత్రహంసలైన మీరు కూడా శ్వేతవస్త్రధారులు, స్వచ్ఛమైన హృదయం అంటే స్వచ్ఛతా స్వరూపులు. తనువు, మనస్సు, హృదయంతో సదా స్వచ్ఛమైనవారు అంటే మచ్చలేనివారు. ఒకవేళ ఎవరైనా శరీరంతో అంటే బయటికి ఎంత స్వచ్ఛంగా ఉన్నా, శుభ్రంగా ఉన్నా కానీ మనస్సుతో స్వచ్ఛంగా లేకపోతే మొదట మనస్సుని స్వచ్ఛంగా ఉంచుకోండి అంటారు కదా! స్వచ్ఛమైన మనస్సు లేదా స్వచ్ఛమైన హృదయానికి యజమాని రాజీ అవుతారు. స్వచ్ఛమైన మనస్సు గలవారి అన్ని అభిప్రాయాలు

Created by Universal Document Converter

అంటే కోరికలు పూర్తి అవుతాయి. హంస యొక్క విశేషత - స్వచ్ఛత అంటే శుభ్రత అందువలనే బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని పవిత్రహంసలు అంటారు. పవిత్రహంసనైన నాకు నాలుగు విషయాలలో అనగా తనువు, మనస్సు, హృదయం మరియు సంబంధంలో స్వచ్ఛత ఉందా? అని పరిశీలన చేసుకోండి. సంపూర్ణస్వచ్ఛత లేదా పవిత్రతయే సంగమయుగంలో అందరి లక్ష్యం. అందువలనే బ్రాహ్మణుల నుండి దేవతలైన మిమ్మల్ని సంపూర్ణపవిత్రులు అని మహిమ చేస్తారు.కేవలం నిర్వికారులు అని అనరు, సంపూర్ణనిర్వికారులు అంటారు, 16 కళా సంపన్నులు అని అంటారు. కేవలం 16 కళలు అని అనరు, 16 కళాసంపన్నులు అని అంటారు. ఈ మహిమ మీ దేవతారూపానిదే కానీ తయారయ్యేది ఎప్పుడు? బ్రాహ్మణజీవితంలోనా లేక దేవతా జీవితంలోనా? తయారయ్యే సమయం ఇప్పుడే సంగమయుగంలో, కనుక ఎంత వరకు అంటే ఎంత శాతంలో స్వచ్ఛత అంటే పవిత్రత ధారణ చేసాను? అని పరిశీలన చేసుకోండి.

తనువు యొక్క స్వచ్ఛత అంటే సదా ఈ తనువుని ఆత్మకి మందిరంగా భావించి ఆ స్మృతితో స్వచ్ఛంగా ఉంచుకోవాలి. మూర్తి ఎంతగా శ్రేష్టంగా ఉంటుందో మందిరం కూడా అంతగానే శ్రేష్టంగా ఉంటుంది. మరి మీరు శ్రేష్ఠ మూర్తులా లేక సాధారణమూర్తులా? బ్రాహ్మణాత్మలు కల్పమంతటిలో మొదటినెంబర్ శ్రేష్టాత్మలు! బ్రాహ్మణుల ముందు దేవతలు కూడా స్వర్ణ తుల్యం కానీ బ్రాహ్మణులు వజ్ర తుల్యం. మీరందరు వ్రజాలమూర్తులు కదా! ఎంత ఉన్నతంగా అయిపోయారో! ఇంతటి మీ స్వమానాన్ని తెలుసుకుని ఈ శరీరరూపి మందిరాన్ని స్వచ్ఛంగా ఉంచుకోండి. సాధారణంగా ఉండాలి కానీ స్వచ్ఛంగా ఉండాలి. ఈ విధి ద్వారా తనువు యొక్క పవిత్రత సదా ఆత్మిక సువాసనను అనుభవం చేయిస్తుంది. ఈవిధమైన పవిత్రత, స్వచ్ఛత ఎంత వరకు ధారణ అయ్యింది? దేహాభిమానంలో స్వచ్ఛత ఉండదు, ఆత్మకి మందిరంగా భావించడం ద్వారా స్వచ్ఛంగా ఉంచుతున్నారు మరియు ఈ మందిరాన్ని కూడా సంభాళించడానికి మరియు నడిపించడానికి బాబా మీకు ఇచ్చారు, ఈ మందిరానికి నిమిత్తుల్ని చేసారు. మీరయితే తనువు, మనస్సు, ధనం అన్నీ ఇచ్చేసారు కదా! ఇప్పుడిక మీవి కాదు. నావి అంటారా లేక నీవి అంటారా? నిమిత్తస్థితి స్వతహాగానే నష్టోమోహాగా అంటే స్వచ్ఛత మరియు పవిత్రతను మనలో తీసుకువస్తుంది. మోహంతో స్వచ్ఛంగా ఉంచడం కాదు, బాబా ఈ సేవనిచ్చారు అని భావించి తనువుని స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచు తున్నారు కదా! లేక ఎలా వస్తే అలా నడిపించేస్తున్నారా? స్వచ్ఛత కూడా ఆత్మీయతకు గుర్తు.

అదేవిధంగా మనస్సు యొక్క స్వచ్ఛత మరియు పవిత్రత; దీని శాతం కూడా చూసుకోండి. రోజంతటిలో మనస్సులో ఏ రకమైన అశుద్ధసంకల్పం నడిచినా కానీ దానిని సంపూర్ణస్వచ్ఛత అని అనరు. మనస్సు కొరకు బాప్‌దాదా యొక్క ఆజ్ఞ - మనస్సుని నాపై ఉంచండి లేక విశ్వసేవ పట్ల ఉంచండి. మన్మనాభవ అనే మంత్రం సదా స్మృతిలో ఉండాలి. దీనినే మనస్సు యొక్క స్వచ్ఛత లేదా పవిత్రత అంటారు. మరే ఇతరవైపు అయినా మనస్సు భ్రమిస్తుంది అంటే భ్రమించడం అంటే అస్వచ్ఛత. ఈ విధి ద్వారా ఎంత శాతంలో స్వచ్ఛత ధారణ అయ్యింది? అని పరిశీలన చేసుకోండి. విస్తారం అయితే తెలుసు కదా!

**మూడవ విషయం** - హృదయం యొక్క స్వచ్ఛత. దీని గురించి కూడా తెలుసు. సత్యతయే స్వచ్ఛత. మీ స్వ ఉన్నతి కొరకు ఏ పురుషార్థం చేసినా దానిని సత్యతతో బాబా ముందు పెట్టాలి.

Created by Universal Document Converter

1.స్వ పురుషార్థం యొక్క స్వచ్ఛత. 2. సేవ చేస్తూ సత్యమైన మనస్సుతో ఎంత సేవ చేస్తున్నారు అనే దాని యొక్క స్వచ్ఛత. ఒకవేళ ఏ సేవ అయినా స్వార్థంతో చేస్తే దానిని సత్యమైన సేవ అని అనరు. సేవలో కూడా స్వచ్ఛత మరియు సత్యత ఎంత ఉంది? సేవ అయితే చేయవలసిందే అని కొందరు అనుకుంటున్నారు. ఎలా అయితే లౌకిక ప్రభుత్వ విధిని సత్యమైన మనస్సుతో చేసినా, గత్యంతరం లేక చేసినా, సోమరితనంతో చేసినా తప్పక చేయవలసిందే కదా! ఎలాగైనా 8 గంటలు గడపాలి. అదేవిధంగా ఈ సర్వశక్తివంతుని ప్రభుత్వం ద్వారా ఈ విధి లభించింది అని భావించి సేవ చేయడాన్ని సత్యమైన సేవ అనరు. సేవ అనేది కేవలం మన డ్యూటీయే కాదు, బ్రాహ్మణజీవితం యొక్క నిజ సంస్కారమే సేవ. సంస్కారం స్వతహాగానే సత్యమైన సేవ లేకుండా ఉండనివ్వదు. సత్యమైన మనస్సుతో అంటే బ్రాహ్మణజీవితం యొక్క స్వతహా సంస్కారంతో ఎంత శాతం సేవ చేసాను? అని పరిశీలన చేసుకోండి. ఇన్ని మేళాలు పెట్టాం, ఇంతమందికి కోర్స్ చెప్పాం అని కాదు, కానీ స్వచ్ఛత మరియు పవిత్రత యొక్క శాతం ఎంత ఉంది? సేవ మనకి డ్యూటీ కాదు కానీ నిజసంస్కారం, స్వధర్మం, స్వకర్మ.

**నాల్గవ విషయం** – సంబంధంలో స్వచ్ఛత. దీనిలో సార రూపంలో సంతుష్టతా రూపి స్వచ్ఛత ఎంత శాతంలో ఉంది? అనేది విశేషంగా పరిశీలన చేసుకోండి. రోజంతటిలో రకరకాల ఆత్మలతో సంబంధం ఉంటుంది. మూడు రకాలైన వారు సంబంధంలోకి వస్తారు. 1.బ్రాహ్మణపరివారం 2. వచ్చేటటువంటి జిజ్ఞాసువులు 3. లౌకిక పరివారం. రోజంతటిలో మూడు సంబంధాలలో స్వయం యొక్క సంతుష్టత మరియు సంబంధంలోకి వచ్చే ఇతరాత్మల సంతుష్టత ఎంత శాతంలో ఉంది? సంతుష్టతకు గుర్తు – మనస్సుతో స్వయం కూడా తేలికగా మరియు సంతోషంగా ఉంటారు మరియు ఇతరులు కూడా సంతోష పడతారు. అసంతుష్టతకు గుర్తు – స్వయం కూడా మనస్సుతో బరువుగా ఉంటారు. సత్యమైన పురుషార్థికి ఇలా మాట్లాడకుండా ఉంటే మంచిది, ఇలా చేయకుండా ఉంటే మంచిది ఇలా మాటిమాటికి సంకల్పం వస్తూ ఉంటుంది కానీ సోమరితనం గల పురుషార్థులకు ఈ సంకల్పం కూడా రాదు. బరువు అనేది సంతోషంగా, తేలికగా ఉండనివ్వదు. సంబంధం యొక్క స్వచ్ఛత అంటే సంతుష్టత. సంబంధం యొక్క స్వచ్ఛత మరియు సత్యత ఇదే. దీనినే మీరు సత్యానికి తిరుగులేదు అని అంటారు. పవిత్రహంసల యొక్క పరిభాష విన్నారా? ఒకవేళ సత్యత యొక్క స్వచ్ఛత లేకపోతే హంసలే కానీ పవిత్ర హంసలు కాదు. కనుక సంపన్నత మరియు సంపూర్ణత యొక్క మహిమ ఏదైతే ఉందో ఆవిధంగా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. ఒకవేళ డ్రామానుసారం ఈరోజే ఈ శరీరం యొక్క ఖాతా సమాప్తి అయిపోతే ఎంత శాతంలో పాస్ అవుతారు?కొద్ది సమయం ఆగు అని డ్రామాకి చెప్తారా! చిన్నచిన్న వారు ఇంకా చనిపోము అని అనుకుని కూర్చోకండి. ఎవరెడీ అంటే అర్థం ఏమిటి? ఇప్పుడింకా 10-11 సంవత్సరాలు ఉంది అని సమయం కోసమైతే ఎదురు చూడటంలేదు కదా? చాలా మంది 2000 సంవత్సరాలు గురించి ఆలోచిస్తున్నారు. కానీ సృష్టి వినాశనం యొక్క సమయం వేరు, మిమ్మల్ని మీరు ఎవరెడీగా చేసుకునే విషయం వేరు. అందువలన దీనిని దానితో కలపకండి. రకరకాల ఆత్మలకు రకరకాల పాత్రలు ఉంటాయి. అందువలన నాకు ఎడ్వాన్స్‌పార్టీలో పాత్ర లేదు అని లేదా నాకు వినాశనం తర్వాత కూడా పాత్ర ఉంటుంది! అని ఇలా ఆలోచించకండి. ఆవిధంగా కొంతమంది ఆత్మలకు ఉంటుంది కానీ నేను ఎవరెడీగా ఉండాలి అనుకోవాలి. లేకపోతే సోమరితనం

Created by Universal Document Converter

యొక్క అంశం వచ్చేస్తుంది. ఎవరెడీగా ఉండండి అప్పుడు 20సంవత్సరాలు బ్రతికి ఉన్నా ఏమీ పర్వాలేదు. కానీ వీటి ఆధారంగా ఉండకూడదు. వీరినే పవిత్రహంసలు అంటారు. జ్ఞానసాగరుని ఒడ్డుకి వచ్చారు కదా! ఈరోజు పవిత్రహంసల యొక్క స్వచ్ఛత గురించి చెప్పాను విశేషతలు గురించి మరలా చెప్తాను.

టీచర్స్‌కు పరిశీలించుకోవటం వస్తుంది కదా! టీచర్స్‌కు విశేషంగా సమర్పణ అయ్యే భాగ్యం లభించింది. కుటుంబంలో ఉండేవారు కూడా మనస్సుతో సమర్పితం అయ్యారు కానీ టీచర్స్‌కు విశేషమైన భాగ్యం. స్మృతి మరియు సేవయే పని. భోజనం తయారుచేస్తున్నా లేక బట్టలు ఉతుకుతున్నా - అది కూడా యజ్ఞసేవయే. అది కూడా అలౌకిక జీవితం కోసం చేస్తున్నారు. కుటుంబంలో ఉండేవారు రెండు వైపులా నిలుపుకోవలసి ఉంటుంది. మీకైతే ఒకటే పని, రెండు పనులు లేవు కదా? ఎవరైతే స్వచ్ఛత మరియు సత్యతతో బాబా మరియు బాబా సేవలో నిమగ్నం అయి ఉంటారో వారు మరే ఇతర శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. చెప్పాను కదా - యోగ్య టీచర్ యొక్క భండారా (ఖజానా) ఎప్పుడూ నిండుగా ఉంటుంది. మరలా నెల ఎలా నడుస్తుందో, మేళా ఎలా జరుగుతుందో అని చింతించవలసిన అవసరం ఉండదు. సేవతో పాటు సాధనాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. ఆత్మిక ఆకర్షణ సేవను మరియు సేవాకేంద్రాన్ని స్వతహాగా పెంచుతూ ఉంటుంది. జిజ్ఞాసువులు ఎందుకు పెరగటంలేదు, ఎందుకు వెళ్ళిపోతున్నారు, ఎందుకు నిలవటంలేదు... ఇలా ఎక్కువ ఆలోచించకండి, ఇలా ఆలోచించటం వలన జిజ్ఞాసువులు నిలబడరు. యోగయుక్తంగా అయ్యి ఆత్మీయతతో ఆహ్వానిస్తే జిజ్ఞాసువులు స్వతహాగానే పెరుగుతారు. ఇలా జరుగుతుంది కదా? మనస్సుని సదా తేలికగా ఉంచుకోండి, ఏవిధమైన బరువు ఉండకూడదు. మీ యొక్క లేక సేవ యొక్క , సేవాసహయోగుల యొక్క బరువు ఏదైనా ఉంటే అది ఎగరనివ్వదు, సేవ కూడా ఉన్నతంగా జరుగదు. అందువలన మనస్సుని సదా స్వచ్ఛంగా మరియు విశాలంగా చేసుకోండి. ప్రాప్తులు మీ ముందుకు స్వతహాగానే వస్తాయి. ఏమి విన్నారు? సర్వ ఆత్మిక ప్రాప్తులు ఉన్నవే బ్రాహ్మణుల కొరకు, ఇక అవి మరెక్కడికి వెళ్తాయి! అధికారం మీదే. మీ అధికారాన్ని ఎవరూ దొంగిలించలేరు. మంచిది.

**పవిత్రహంసలకు, సత్యమైన యజమానిని రాజీ చేసేకునే సత్యమైన మనస్సు కలిగిన శ్రేష్టాత్మలకు, సదా స్వయాన్ని ఎవరెడీగా ఉంచుకునే మొదటినెంబర్ పిల్లలకు, సదా మిమ్మల్ని మీరు మహిమాయోగ్యంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా చేసుకునేవారికి, బాబా యొక్క సమీపపిల్లలకు, సదా తమని తాము అమూల్య వజ్రాలుగా అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# పవిత్రహంసల యొక్క విశేషతలు.... 10-1-90

## అవ్యక్త బాప్‌దాదా తన యొక్క పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు పిల్లలందరినీ విశేషాత్మలుగా తయారుచేసే బాప్‌దాదా ప్రతి ఒక్క పవిత్రహంస యొక్క విశేషతను చూస్తున్నారు. హంసకు విశేషంగా నిర్ణయశక్తి మరియు పరిశీలనాశక్తి ఉంటాయి. అందువలనే గ్రహించేశక్తి కూడా విశేషంగా ఉంటుంది. ముత్యాలు మరియు రాళ్ళు రెండింటినీ పరిశీలిస్తుంది మరియు తర్వాత నిర్ణయిస్తుంది ఆ తర్వాత ముత్యాలను గ్రహిస్తుంది, రాళ్ళను వదిలేస్తుంది. పరిశీలించడం, నిర్ణయించడం మరియు గ్రహించడం అంటే ధారణ చేయడం ఈ మూడు శక్తుల యొక్క విశేషత కారణంగానే సంగమయుగి సరస్వతి మాతకు వాహనంగా హంసను చూపించారు. ఇది కేవలం సరస్వతి మాత ఒక్కరి స్మృతిచిహ్నమే కాదు, కానీ ఆ మాత సమానంగా తయారయ్యే జ్ఞానవీణావాదినీలు అయిన మీ అందిరిదీ కూడా. ఈ జ్ఞానాన్ని ధారణ చేయడానికి కూడా ఈ మూడు విశేషతలు చాలా అవసరం. మీరందరు బ్రాహ్మణజీవితం ధారణ చేస్తూనే జ్ఞానం ద్వారా, వివేకం ద్వారా మొదట పరిశీలనాశక్తితో బాబాని గ్రహించారు, మిమ్మల్ని మీరు గ్రహించారు, సమయాన్ని గ్రహించారు, మీ బ్రాహ్మణపరివారాన్ని కూడా గ్రహించారు, మీ యొక్క శ్రేష్ట కర్తవ్యాన్ని కూడా గ్రహించారు. దాని తర్వాత నిర్ణయించుకున్నారు అప్పుడే బ్రాహ్మణజీవితాన్ని ధారణ చేసారు. ఈయనే కల్పపూర్వపు అనంతమైన తండ్రి, పరమాత్మ, నేను కూడా ఆ కల్పపూర్వపు శ్రేష్టాత్మను, అధికారి ఆత్మను – ఇలా పరిశీలించిన తర్వాత నిర్ణయం చేసుకున్నారు. బాబాని పరిశీలించకుండా నిర్ణయించలేదు. కొంతమంది ఆత్మలు ఇప్పటి వరకు కూడా సంబంధ, సంపర్కంలో చాలా మంచిది, చాలా మంచిది అంటూనే ఉంటారు కానీ పరమాత్ముని గ్రహింపు మరియు పరిశీలనాశక్తి లేని కారణంగా ఏవిధంగా తయారవ్వాలి మరియు ఏమి చేయాలి అనేది నిర్ణయించుకోలేకపోతున్నారు. అందువలన బ్రాహ్మణజీవితాన్ని ధారణ చేయలేకపోతున్నారు. సహయోగి అవుతున్నారు కానీ సహజయోగీ జీవితం తయారుచేసుకోలేకపోతున్నారు. ఎందుకంటే రెండు శక్తులు లేవు కనుక పవిత్రహంసగా కాలేకపోతున్నారు. పవిత్రత రూపి ముత్యాలు మరియు అపవిత్రతరూపి రాళ్ళు రెండింటినీ వేరుగా భావించడంలేదు కనుకనే పవిత్రతను గ్రహించేశక్తి రావటంలేదు. పవిత్రహంస యొక్క విశేషత, మొదటిశక్తి – పరిశీలించడం అంటే గ్రహించడం. పవిత్రహంసలైన మీలో ఈ రెండు శక్తులు ఉన్నాయి కదా? ఎందుకంటే బాబాని గ్రహించారు, మిమ్మల్ని మీరు కూడా గ్రహించారు, నిర్ణయం కూడా మంచిగా చేసుకున్నారు అప్పుడే బ్రాహ్మణులుగా అయ్యారు మరియు నడుస్తున్నారు. ఈ విషయంలో అందరు పక్కాగా పాస్ అయిపోయారు. కానీ రోజంతటిలో దినచర్యలో ఏ సేవ చేస్తున్నారో మరియు కర్మలోకి వస్తున్నారో, సంబంధ సంపర్కంలోకి వస్తున్నారో దానిలో ప్రతి కర్మ సఫలతాపూర్వకంగా ఉండాలి మరియు సంపర్కంలోకి వచ్చే ప్రతి ఆత్మతో సంబంధంలోకి రావటంలో సదా సఫలత ఉండాలి. ఈవిధంగా మనసా, వాచా, కర్మణా – మూడు రకాల సేవలలో సదా సఫలత అనుభవం అవ్వాలి. దీనికి కూడా ఆధారం – పరిశీలనాశక్తి మరియు నిర్ణయశక్తి. దీనిలో పూర్తి పాస్ అయ్యారా?

సేవా సఫలత మరియు సంపర్కంలో సఫలత సదా రాకపోవడానికి కారణం పరిశీలించుకోండి – కార్యాన్ని, వ్యక్తిని, ఆత్మను పరిశీలించడంలో తేడా వచ్చేస్తుంది. ఏ ఆత్మను,

Created by Universal Document Converter

ఏ సమయంలో, ఏ విధిపూర్వక సహయోగం కావాలో లేక శిక్షణ కావాలో, స్నేహం కావాలో దానిని పరిశీలించేశక్తి ఆ సమయంలో తీవ్రంగా ఉంటే సంబంధంలో తప్పక సఫలత లభిస్తుంది. కానీ ఏమౌతుంది? ఏ ఆత్మకి, ఏ సహయోగం లేదా విధి ఆ సమయంలో కావాలో దానిని ఇవ్వటం లేదు మరియు పరిశీలించడం లేదు, మీ పద్ధతి ప్రకారం వారికి సహయోగం ఇస్తున్నారు మరియు విధి చెప్తున్నారు అందువలన సంతుష్టత యొక్క సఫలత రావటంలేదు. వైద్యునికి శారీరక రోగాన్ని పరిశీలించే విధి రాకపోతే ఏమౌతుంది? బాగుఅవ్వడానికి బదులు ఒక రోగం ద్వారా అనేక రోగాలు వచ్చేస్తాయి. రోగి సంతుష్టత అనే సఫలత రాదు. దీనినే బాప్‌దాదా సాధారణ మాటలలో ప్రతి ఒక్కరి నాడిని పరిశీలించండి అని చెప్తారు. నడవటం మరియు నడిపించడం కూడా అవసరం, అయితే ఏమి చేయాల్సి ఉంటుంది? గ్రహించడం అనగా పరిశీలనాశక్తిని పెంచుకోవాలి. దీనిలో తేడా వచ్చేస్తుంది దీనినే మీరు సంభాళించటంలో (హ్యాండ్‌లింగ్) తేడా అని అంటారు. వీరిది పాత సంభాళన, వీరి సంభాళన పద్ధతి కొత్తది అని అంటూంటారు కదా, ఈ తేడా ఎందుకు వచ్చింది? ఎందుకంటే ప్రతి సమయంలో ప్రతి ఆత్మను మరియు ప్రతి కార్యాన్ని పరిశీలించేశక్తి కావాలి. మొత్తం మీద పరిశీలనాశక్తి వచ్చింది కానీ విస్తారమైన మరియు అనంతమైన పరిశీలనాశక్తి అవసరం - ఆ సమయంలో ఆ ఆత్మ యొక్క గ్రహణశక్తి ఎంత? వాయుమండలం ఏమిటి? మరియు ఆ ఆత్మకు వినే మరియు శిక్షణ తీసుకునే మూఢ్ ఎలా ఉంది....అని పరిశీలించాలి. శరీరం బలహీనంగా ఉన్న వారికి ఎక్కువ శక్తి కలిగిన ఇంజక్షన్ చేసేస్తే వారి పరిస్థితి ఏమౌతుంది? రోగి బాగా సహించవలసి వస్తుంది, గుండె ఆగిపోతుంది, శాంతిలోకి వెళ్ళిపోతారు. అలాగే సంబంధంలోకి వచ్చే ఆత్మ బలహీనంగా ఉంది, ధైర్యం లేదు కానీ వారికి మీరు వారి మూడ్, సమయం, వాయుమండలాన్ని పరిశీలించకుండా శిక్షణ యొక్క మోతాదు ఇస్తూ వెళ్ళిపోతే ఫలితం ఏమి వస్తుంది? ఒకటి మానసికంగా బలహీనం అయిపోతారు మరియు శక్తి లేని కారణంగా గ్రహించలేరు కూడా. మొండిగా అయిపోయి రుజువు చేయడానికి ప్రయత్నిస్తారు. మీరైతే మంచి భావనతోనే చేసారు కానీ పరిశీలనాశక్తి మరియు నిర్ణయశక్తి తక్కువగా ఉన్న కారణంగా సఫలత లభించడంలేదు, సఫలతామూర్తి అవ్వటంలో శాతం వచ్చేస్తుంది. మొత్తం రోజంతటి కర్మ మరియు సంబంధంలో పరిశీలనాశక్తి అవసరమైంది కదా! అందువలన భలే శిక్షణ ఇవ్వండి కానీ అన్ని విషయాలు పరిశీలించి అప్పుడు అడుగు వేయండి. అదేవిధంగా సేవాక్షేత్రంలో కూడా ఒకవేళ ఆత్మల యొక్క అవసరం మరియు కోరిక పరిశీలించకుండా ఎంత మంచి జ్ఞానం ఇచ్చినా, ఎంత శ్రమ చేసినా కానీ సఫలత రాదు. మంచిది, మంచిది అనటం ఒక పద్ధతి అయిపోయింది ఎందుకంటే మీరేమి చెడు విషయాలు చెప్పటంలేదు కదా! కానీ సఫలత యొక్క లక్ష్యానికి సమీపంగా అనుభవం చేసుకునేటందుకు పరిశీలనాశక్తి చాలా అవసరం. ఎవరైనా ముక్తి యొక్క కోరికతో వస్తే మీరు వారికి జీవన్ముక్తి మరియు ముక్తి రెండూ ఇస్తే వారికి రుచించదు. నీటి కోసం దాహంతో ఉన్నవారికి మీరు 36 రకాల పిండివంటలతో భోజనం పెట్టినా వారు సంతృప్తి అవ్వరు, నీటి బిందువుతోనే సంతుష్టం అవుతారు. అలాగే వారి ముక్తి కోరికను పరిశీలించి వారికి ముక్తి గురించే స్పష్టం చేస్తూ ఉంటే వారి కోరిక కూడా పెరుగుతుంది మరియు తర్వాత వారు జీవన్ముక్తిలోకి కూడా మారిపోతారు. ఎవరికైనా ధారణ విషయాలు వినటంలో కోరిక ఉంటే వారికి మీరు 5000సంవత్సరాల విషయం గురించి, గీతాభగవానుడు ఎవరు...ఇవన్నీ

Created by Universal Document Converter

చెప్పటం ప్రారంభిస్తే వారికి వినాలనే కోరిక సమాప్తి అయిపోతుంది. అందువలన సేవలో కూడా ఆత్మ యొక్క స్థితి మరియు వారి కోరిక పరిశీలించడం అవసరం. అయితే సేవలో సఫలత ఏ శక్తి ఆధారంగా వస్తుంది? పరిశీలనాశక్తి కావాలి. అజ్ఞానీ ఆత్మల సేవలో అయినా, సేవాసహయోగుల సేవలో అయినా రెండింటి సఫలతకు ఆధారం ఒక్కటే. కనుక పవిత్రహంసల యొక్క విశేషత – అన్నింకంటే ముందు పరిశీలనాశక్తిని పెంచుకోండి. పరిశీలనాశక్తి యధార్థంగా మరియు శ్రేష్టంగా ఉంటే నిర్ణయం కూడా యదార్థంగా ఉంటుంది మరియు ఎవరికి ఏది ఇవ్వాలనుకుంటారో దానిని గ్రహించేశక్తి స్వతహాగానే వారిలో వస్తుంది. అప్పుడు ఏవిధంగా అయిపోతారు? నెంబరువన్ సఫలతామూర్తి అయిపోతారు. సేవలో అయినా, సంబంధంలో అయినా లక్ష్యాన్ని పొందేటందుకు ఈ లక్షణాన్ని ధారణ చేయండి.

రోజంతటి దినచర్యలో పరిశీలనాశక్తి యదార్థంగా ఎంత వరకు వచ్చింది మరియు ఎక్కడైనా సరిదిద్దుకోవలసి ఉందా లేదా ఏదైనా కలపవలసి ఉందా అని పరిశీలన చేసుకోండి. చేసిన తర్వాత దిద్దుబాటు స్వతహాగానే తప్పక జరుగుతుంది ఎందుకంటే దివ్యబుద్ధి యొక్క వరదానం అందరికీ లభించింది. సమస్యకి వశమై, పరిస్థితికి వశమై లేదా ఆత్మల సాంగత్యానికి వశమై, మాయ ద్వారా మన్మతానికి వశమై ఆ సమయంలో పరవశం అయిపోతున్నారు కానీ మరలా సమయం, పరిస్థితి, సాంగత్యం యొక్క ప్రభావం, మన్మతం యొక్క ప్రభావం తొలగిపోయినప్పుడు దివ్యబుద్ధి పనిచేస్తుంది. అప్పుడు ఆవేశం నుండి తెలివిలోకి వచ్చాం అని అంటారు. తర్వాత మరలా ఇది సరిదిద్దుకోవాలి మరియు దీనిని కలపాలి అని అనుభవం అవుతుంది. కానీ రిజిష్టర్‌లో లేదా కర్మలఖాతా పుస్తకంలో మచ్చ పడలేదు కానీ చిన్న చుక్క పడింది, అంటే పూర్తి స్వచ్ఛంగా లేనట్లే కదా! అందువలనే కర్మలలీల చాలా గుహ్యం అని అంటారు. కర్మలీల గురించి టీచర్స్‌కి బాగా తెలుసు కదా! రోజంతా ఓహో నా శ్రేష్ట కర్మల లీల అని పాడుకుంటున్నారు కదా! కర్మల గుహ్యగతి యొక్క లీలను కాదు, శ్రేష్ట కర్మల లీలను పాడుకుంటున్నారు కదా! ప్రాపంచిక ప్రజలు ప్రతి కర్మలో, ప్రతి అడుగులో నా ఖర్మ, నా ఖర్మ అని అనుకుంటూ ఉంటారు. కానీ మీరు ఓహో నా శ్రేష్ట కర్మ అని అంటారు. కానీ ఇప్పుడు ఇంకా ముందుకి వెళ్ళి సదా ఓహో శ్రేష్ట కర్మ అనుకోండి. సాధారణ కర్మ కాదు. ఖర్మ అని నిందించటం సమాప్తి అయిపోతుంది కానీ శ్రేష్ట కర్మయే అనేదానిని అండర్‌లైన్ చేసుకోవాలి. సాధారణ కర్మ మరియు శ్రేష్ట కర్మ రెండూ కలిసిపోతే సఫలత కూడా ఆవిధంగానే వస్తుంది. సాధారణతను విశేషతలోకి పరివర్తన చేసుకోండి, ఇప్పుడు ఈ విశేష ధ్యాస పెట్టండి. ప్రతి ఒక్కరి రోజంతటి దినచర్యలో ఏమేమి చూశానో మరోసారి చెప్తాను. సాధారణత ఎంత ఉంది మరియు విశేషత ఎంత ఉంది అనే ఫలితాన్ని చూస్తారు.

బాప్‌దాదా దగ్గర ఒకే సమయంలో దేశవిదేశాలలోని పిల్లలందరిని చూడగల సాధనాలు ఉన్నాయి. వేర్వేరుగా చూడవలసిన అవసరం లేదు, అయిదు నిమిషాలలో అందరి సమాచారం తెలిసిపోతుంది. పిల్లల గురించి ఓహో! ఓహో!! అని పాడుతున్నారు మరియు సమానంగా అయ్యే లక్ష్యాన్ని కూడా పరిశీలిస్తున్నారు. బాబాని గ్రహించటంలో మరియు బాబా యొక్క స్నేహంలో అందరూ పాస్ అయిపోయారు అని చెప్పాను కదా! మరియు అప్పుడప్పుడు అద్భుతమైన పనులు కూడా చేస్తున్నారు. మంచి అద్భుతాలే కానీ గడబిడ అద్భుతాలు కాదు. కొంతమంది పిల్లలు గడబిడ అద్భుతాలు కూడా చేస్తారు కదా! చేసేది గడబిడ కానీ మా అద్భుతం అని చెప్తారు.

Created by Universal Document Converter

అందువలన బాబా చెప్తున్నారు – పరిశీలనాశక్తిని పెంచుకోండి. అప్పుడు మీ కర్మలను కూడా పరిశీలించుకోగలరు మరియు ఇతరుల కర్మలను కూడా యథార్థంగా పరిశీలించగలరు. తప్పుని ఒప్పుగా చెప్పరు. ఒకవేళ అలా చెప్తే అది పరిశీలనాశక్తి యొక్క లోపం. సదా ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోండి – అందరి కోసం చెప్తున్నాను, ఎప్పుడైనా ఏదైనా వ్యర్థ లేదా సాధారణ కర్మ చేసే సమయంలో అది తప్పా, ఒప్పా అని స్వయం గ్రహించుకోలేనప్పుడు, అలాంటి పరిస్థితిలో పరవశం అయిపోతారు, అటువంటి పరిస్థితిలో సిద్ధి పొందడానికి శ్రేష్ఠ విధి ఏమిటి? ఎందుకంటే ఆ సమయంలో మీ బుద్ధి వశమై ఉంటుంది కనుక సత్యాన్ని కూడా అసత్యంగా భావిస్తారు, అసత్యాన్ని అసత్యంగా భావించరు, సత్యం అని చెప్తారు, మొండిగా ఉంటారు లేదా సత్యం అని రుజువు చేస్తూ ఉంటారు. వశీభూత బుద్ధి గల వారి గుర్తులు ఇవి. అటువంటి సమయంలో బాప్‌దాదా యొక్క ఒకే శ్రేష్ఠమతాన్ని గుర్తు పెట్టుకోండి – బాబా ఎవరినైతే నిమిత్తం చేశారో ఆ నిమిత్తాత్మలు ఏ సలహా ఇస్తారో దానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఎవరో చెప్పింది వారు చెప్తున్నారు అని అనుకోకండి, అలా అనుకుంటే మోసపోతారు. నిమిత్తమైన శ్రేష్ఠాత్మల ద్వారా ఏదైతే శిక్షణ లేదా సలహా లభిస్తుందో ఆ సమయంలో దానికి ప్రాముఖ్యం ఇవ్వటం ద్వారా ఒకవేళ ఆ సమయంలో ఏదైనా చెడు విషయం జరిగినా దాని బాధ్యత మీకు ఉండదు. బ్రహ్మాబాబా గురించి బాబా చెప్తారు కదా – బ్రహ్మాబాబా ద్వారా ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగినా కానీ అది మీ కొరకు మంచి అయిపోతుంది అని అలాగే నిమిత్త ఆత్మల గురించి కూడా ఎప్పుడూ వ్యర్థసంకల్పాలు రాకూడదు. కొన్నిసార్లు వారు ఇచ్చిన సలహా మీకు నచ్చకపోవచ్చు కానీ దాని భాద్యత మీకు ఉండదు. మీకు పాపం తయారవ్వదు, మీ పని సరి అయిపోతుంది. ఎందుకంటే అక్కడ బాబా ఉన్నారు. బాబా పాపాన్ని కూడా మార్చేస్తారు. ఇది గుహ్యరహస్యం, గుప్త యంత్రం. అందువలనే నిమిత్త శ్రేష్ఠాత్మల యొక్క శ్రేష్ఠ సలహాకు ప్రాముఖ్యత ఇచ్చి కార్యంలో ఉపయోగించండి; దీనిలో మీకు లాభం ఉంటుంది, నష్టం కూడా లాభంలోకి మారిపోతుంది. ఇది బాబా యొక్క గ్యారంటీ. అర్థమైందా? అందువలనే కర్మలలీల చాలా విచిత్రమైనది అని చెప్పాను. బాబా భాద్యుడు, ఎవరిని నిమిత్తం చేసారో వారి బాధ్యత కూడా బాబాది, మీ పాపాన్ని మార్చే బాధ్యత కూడా బాబాది. మామూలుగా నిమిత్తం చేసేయలేదు, ఆలోచించి, అర్థం చేసుకుని, డ్రామా నియమానుసారం నిమిత్తం చేశారు, అర్థమైందా!

టీచర్స్‌కి మంచిగా అనిపిస్తుంది కదా! దీనిలో లాభం ఉంటుంది, బరువు తేలిక అయిపోయింది. ఏ విషయం వచ్చినా నిమిత్తంగా అయిన పెద్దవారికి తెలుసు, వారు చూసుకుంటారు అంటారు అంటే తేలిక అయిపోయారు కదా! కానీ ఇలా నోటితో అనటం వరకు కాదు, అర్థం చేసుకోవాలి, స్నేహంతో, స్వమానంతో చేయాలి. ఈ గుహ్య విషయాలు బాబాకి తెలుసు మరియు తెలివైన పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి తెలుసు. నిమిత్త ఆత్మలను ఏదైనా అనటం అంటే బాబాని అనటం, బాబాయే నిమిత్తంగా చేసారు కదా! మీకు బాబా కంటే ఎక్కువ పరిశీలనాశక్తి ఉందా? పిల్లలందరితో బాబాకి చాలా స్నేహం ఉంటుంది. నిమిత్తంగా అయిన వారిపైనే ఉంటుంది, ఇతరులపై ఉండదు అనుకోకండి. ప్రేమ కారణంగానే ఈ ఆజ్ఞ కూడా ఇస్తున్నారు. ప్రేమ లేకపోతే ఎలా కావాలంటే అలా నడవండి అని అంటారు. ఇంత ధైర్యం పెట్టుకుని బ్రాహ్మణజీవితంలో నడుస్తున్నారు, ఎగురుతున్నారు కనుక ఈ చిన్న బలహీనత కూడా ఎందుకు ఉండాలి అని బాబా చెప్తున్నారు, ఇదే ప్రేమ. మనకి ప్రేమ ఉన్నవారిలో లోపం ఎప్పుడు చూడలేరు, ఇది ప్రేమకు

Created by Universal Document Converter

గుర్తు. ఎవరితో మనస్సుతో సత్యమైన ప్రేమ ఉంటుందో వారి లోపాన్ని సదా తమ లోపంగా భావిస్తారు. మంచిది.ఏ కర్మ చేస్తున్నా కానీ ఎప్పుడు కూడా ఏ అలజడి వాతావరణం యొక్క ప్రభావంలోకి రాకండి. మీ ప్రభావం వేస్తే వారు మీ ప్రభావంలోకి వచ్చేస్తారు మరియు మనస్సు నుండి సఫలత మా యొక్క జన్మసిద్ధ అధికారం అనే మాట వస్తుంది. ధైర్యానికి చాలా గొప్పతనం ఉంది. ఎప్పుడూ ఏ విషయంలోను భయపడకండి. మీకు కూడా వేయి భుజాలు ఉన్నాయి, బాబా యొక్క వేల భుజాలు కూడా మీవే కదా! మంచిది. (బొంబాయి సాయమ్ సెంటర్ టీచర్స్ మరియు అన్నయ్యలను చూస్తూ బాప్‌దాదా అన్నారు) - అన్ని కార్యాలను సమాప్తి చేసి వచ్చారు, పాస్ అయ్యి వచ్చారా లేక పాస్‌విత్ ఆనర్ అయ్యి వచ్చారా? మంచి పాత్ర అభినయించారు. స్నేహానికి ఫలితం ఆత్మకి లభిస్తుంది. ఎవరికి స్నేహం లభించిందో వారు సమయానికి ఆ స్నేహానికి బదులు తప్పక ఇస్తారు. కొంతమంది ఆత్మలు ఈ సమయంలో పాత్ర కొరకు కూడా అవసరం మరియు కొత్త ప్రపంచం యొక్క ఆదిలో కూడా వారు అవసరం, అప్పుడు ఏమి చేస్తారు, డ్రామా అయితే జరగాల్సిందే కదా, అందువలన ఎవరైతే వెళ్ళిపోయారో వారు వెళ్తున్నారు - విశేషాత్మలు ఆదిలో కూడా అవసరం. ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తారు కదా! యోగబలం ద్వారా జన్మ తీసుకునే కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి ఎటువంటి ఆత్మలు కావాలి? యోగి ఆత్మలు కావాలి కదా! శరీరం వదలడానికి సాకు (కారణం) ఏదొకటి ఉంటుంది కానీ సమాప్తి కూడా అవ్వాలి మరియు సేవ కూడా అవ్వాలి. అంటే కృష్ణుడికి జన్మ ఎవరిస్తారు, రాధకి జన్మ ఎవరు ఇస్తారు? అని ఇప్పుడు ఆలోచించకండి. ఈ విస్తారంలోకి వెళ్ళకండి, ఇదేమి చర్చించుకునే విషయం (టాపిక్) కాదు. జన్మ ఎవరొకరు ఇస్తారు మీరు మాత్రం ఆ విషయాల్లోకి వెళ్ళకండి, మీరు వెళ్ళాలా లేక వాటి గురించి ఆలోచించాలా? మంచిది.

**సదా పరిశీలనాశక్తి గల నలువైపుల ఉన్న విశేషాత్మలకు, సదా ప్రతి కర్మ మరియు సంబంధంలో శ్రేష్ఠ సఫలతను పొందే సఫలతామూర్తి ఆత్మలకు, సదా ధైర్యం మరియు శుభభావన మరియు శుభకామన ద్వారా పరివర్తన చేసే శక్తిశాలి ఆత్మలకు, సదా ఓహో నా శ్రేష్ఠకర్మ అనే సంతోషం యొక్క పాట పాడే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పురుషార్థం యొక్క తీవ్ర వేగం తగ్గడానికి రెండు ముఖ్యకారణాలు ....14-1-90

అవ్యక్త బాప్‌దాదా తన యొక్క పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బ్రాహ్మణుల యొక్క అనాది, ఆది రచయిత బాప్‌దాదా విశేషంగా తన యొక్క డైరెక్ట్ సమీప రచన, శ్రేష్ఠ రచన అయిన బ్రాహ్మణ పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా యొక్క అతిప్రియ రచన బ్రాహ్మణాత్మలు, వారు సమీప మరియు సమానంగా అయ్యే లక్ష్యాన్ని సదా స్మృతిలో ఉంచుకుని ముందుకి వెళ్తున్నారు. ఈరోజు అటువంటి ఆది రచనను విశేషరూపంలో చూస్తున్నారు. తీవ్రపురుషార్థులు మరియు పురుషార్థులు ఇద్దరి వేగం మరియు వేగం యొక్క విధిని చూస్తున్నారు. బాప్‌దాదా ద్వారా లభించిన శ్రేష్ఠ సహజవిధి ద్వారా తీవ్రవేగంతో వెళ్ళాలని

Created by Universal Document Converter

మరియు అప్పుడప్పుడు తీవ్రంగా, అప్పుడప్పుడు నెమ్మదిగా వెళ్ళేవారిని ఇలా రెండు రకాలైన బ్రాహ్మణ పిల్లలను చూసారు. విధి అయితే ఇద్దరిదీ ఒకటే కానీ వేగంలో తేడా చూసారు, దానికి కారణం ఏమిటి? చదువు, పాలన మరియు ప్రాప్తి - అందరికీ ఒకే విధంగా ఒకని ద్వారానే లభిస్తున్నాయి అయినప్పటికీ వేగంలో ఎందుకు తేడా వస్తుంది? తీవ్రపురుషార్ధి అంటే మొదటి తరగతివారు మరియు పురుషార్ధి అంటే రెండవతరగతిలో పాస్ అయ్యేవారు. ఈరోజు విశేషంగా అందరి చార్ట్ పరిశీలించారు. కారణాలు అయితే చాలా ఉన్నాయి కానీ విశేషమైనవి రెండు. అందరికీ మొదటితరగతిలోకి రావాలనే కోరిక ఉంది, రెండవ తరగతిలోకి రావాలని ఎవరూ అనుకోవటంలేదు. కానీ లక్ష్యం మరియు లక్షణాలు రెండింటిలో తేడా వస్తుంది. విశేషంగా ఏ రెండు కారణాలను చూసారు?

మొదటి కారణం - సంకల్పశక్తి అన్నింటికంటే శ్రేష్ఠశక్తి, దీనిని స్వయం పట్ల లేదా సేవ పట్ల యదార్ధంగా సమయానుసారం కార్యంలో ఉపయోగించడం రావటంలేదు. రెండవ కారణం - వాచాశక్తిని యదార్ధం మరియు సమర్ధ రీతిలో ఉపయోగించడంలో లోపం ఉంది. ఈ రెండు లోపాలకు కారణం - ఉపయోగించడానికి (యూజ్) బదులు లూజ్‌గా చేసేస్తున్నారు. మాటలలో తేడా కొంచెమే కానీ ఫలితంలో చాలా తేడా వస్తుంది. బాప్‌దాదా కేవలం 3-4 రోజుల ఫలితాన్ని చూసారు, మొత్తం ఫలితాన్ని చూడలేదు. ప్రతి ఒక్కరి 3-4 రోజుల ఫలితంలో ఏమి చూసారు? 50% అంటే సగం, సగం ఫలితం చూసారు. సంకల్పం మరియు మాట రెండు శక్తుల యొక్క జమాఖాతా 50% ఆత్మలకు మంచిగానే ఉంది, కానీ పూర్తిగా మంచిగా లేదు, 50% ఆత్మలలో జమాఖాతా 40% మరియు మిగతా 60% వ్యర్ధ మరియు సాధారణ ఖాతా ఉంది. కనుక ఎంత జమ అయ్యిందో ఆలోచించుకోండి. ఎక్కువ బరువు దేనికి ఉంది? మాట కారణంగా మనస్సుపై కూడా ప్రభావం పడుతుంది. మనస్సు, మాటను కూడా తనవైపు ఆకర్షించుకుంటుంది. ఈరోజు బాప్‌దాదా వాచా అంటే మాటపై విశేషధ్యాస ఇప్పిస్తున్నారు. ఎందుకంటే మాటతో మీకు సంబంధం ఉంటుంది మరియు సర్వులకు కూడా సంబంధం ఉంటుంది. ఇంకా ఏమి చూసారు? మనస్సు ద్వారా స్మృతిలో ఉండేటందుకు మధ్యమధ్యలో ప్రోగ్రామ్స్ అయితే పెట్టుకుంటున్నారు కానీ మాట విషయంలో సోమరితనం ఎక్కువగా ఉంది. అందువలన బాప్‌దాదా దీనిపై విశేష అండర్‌లైన్ చేయిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం బాప్‌దాదా విశేషంగా పురుషార్ధంలో, సేవలో ముందుకు వెళ్ళే మహారథీ ఆత్మలకు మరియు మిగతా అందరికీ మాట కొరకు - తక్కువగా మాట్లాడండి, నెమ్మదిగా మాట్లాడండి మరియు మధురంగా మాట్లాడండి అని చెప్పారు. వ్యర్ధం మాట్లాడేవారి గుర్తు - వారు ఎక్కువ మాట్లాడతారు. సమయానుసారం, సంఘటన ప్రమాణంగా కష్టంగా తమని తాము అదుపు చేసుకుంటారు కానీ శాంతిగా ఉండడానికి ఎవరో బంధించినట్లుగా లోలోపల అనుభవం చేసుకుంటారు. వ్యర్ధమాటలు అన్నింటికంటే ఎక్కువ ఏ నష్టాన్ని తీసుకువస్తాయి? 1. శారీరకశక్తి సమాప్తి అయిపోతుంది ఎందుకంటే ఖర్చు అవుతుంది కదా 2. సమయం వ్యర్ధంగా పోతుంది. వ్యర్ధం మాట్లాడేవారికి ఏ అలవాటు ఉంటుంది? చిన్న విషయాన్ని చాలా పెద్దగా చేస్తారు మరియు మాట్లాడే విధానం కథలా ఉంటుంది. రామాయణం, మహాభారతం వంటి కథలను చాలా ఆసక్తిగా వింటారు కదా! స్వయం కూడా చాలా ఆసక్తిగా చెప్తారు, ఇతరులకు కూడా ఆసక్తిని కలిగిస్తారు. కానీ ఫలితం ఏమి వస్తుంది? రాముడు వనవాసం వెళ్ళాడు మరియు

Created by Universal Document Converter

కౌరవులకు, పాండవులకు యుద్ధం జరిగింది... ఇలా చూపిస్తారు కదా దానిలో సారం ఏమీ ఉండదు కానీ పాటలు చాలా రమణీయంగా ఉంటాయి, దానినే కథ అని అంటారు.

వ్యర్థం మాట్లాడేవారు మాయా ప్రభావం కారణంగా బలహీనాత్మలు వారు చెప్పింది వినడానికి, వినిపించడానికి సహయోగులను చాలా త్వరగా తయారుచేసుకుంటారు. అటువంటి ఆత్మ ఏకాంతప్రియంగా కాలేదు. అందువలనే వారు వారికి తోడు తయారుచేసుకోవటంలో చాలా తెలివైనవారిగా ఉంటారు. అప్పుడప్పుడు బాహ్యంగా వారి సంఘటన చాలా ఎక్కువగా మరియు శక్తిశాలిగా ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ ఒక విషయం సదా గుర్తు పెట్టుకోండి – మాయ వెళ్ళిపోవడానికి అంతిమ చరణం కనుక వీడ్కోలు తీసుకుంటూ, తీసుకుంటూ బాణం వేస్తూ ఉంటుంది. అందువలన అప్పుడప్పుడు, అక్కడక్కడ మాయా ప్రభావం తన పని చేసేస్తుంది, అది విశ్రాంతిగా వెళ్ళదు. అంతిమఘడియ వరకు ప్రత్యక్షంగా కాకపోతే పరోక్షంగా అయినా, కఠినరూపంతో కాకపోతే మధురరూపంతో అయినా మరియు క్రొత్త క్రొత్త రూపాలను ధరించి బ్రాహ్మణులను ఓడించడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు అమాయక బ్రాహ్మణాత్మలు ఏమంటున్నారు? ఈ రూపంలో కూడా మాయ వస్తుంది అని బాప్‌దాదా చెప్పలేదు అంటున్నారు. సోమరితనం కారణంగా తమని తాము పరిశీలించుకోరు కానీ మాయ వస్తుంది అని బాప్‌దాదా చెప్పారు కదా అంటారు. మాయ వస్తుంది అనే సగం మాట గుర్తు పెట్టుకుంటారు కానీ మాయాజీత్‌గా అవ్వాలి అనే మాటను మర్చిపోతారు. మరొక విషయం – వ్యర్థం మరియు సాధారణ మాటలు యొక్క రకరకాల రూపాలను చూసారు. 1.హద్దు దాటి వేళాకోళం చేయటం 2. దెప్పిపొడుస్తున్నట్లు మాట్లాడటం 3. అక్కడి సమాచారం, ఇక్కడి సమాచారం ప్రోగు చేసి వినటం మరియు వినిపించడం. 4. కొంచెం సేవా సమాచారం మరియు సేవా సమాచారంతో పాటు సేవాసహయోగుల బలహీనతల చింతన, ఇది మిక్స్‌ఛట్నీ మరియు 5. అయుక్తీయుక్త మాటలు అంటే బ్రాహ్మణుల డిక్షనరీలో లేని మాటలు. ఇలా అయిదు రూపాలను చూశారు. ఈ అయిందింటినే బాప్‌దాదా వ్యర్థమాటలుగా లెక్కిస్తారు. వేళాకోళం మంచిది అనుకోకండి, సరదాగా వేళాకోళంగా ఉండవచ్చు కానీ దానిలో ఆత్మీయత ఉండాలి. ఎవరితో హాస్యమాడుతున్నారో దాని వలన ఆ ఆత్మకి లాభం ఏమిటి, సమయం గడిచిపోయింది లేదా సమయం వ్యర్థం అయ్యిందా? రమణీయతాగుణం మంచిదే కానీ సమయం, వ్యక్తి, సంఘటన, స్థానం, వాయుమండలం ఆధారంగా రమణీయంగా ఉండాలి. ఒకవేళ ఈ అన్ని విషయాలలో ఒక విషయం మంచిగా లేకపోయినా కానీ అది వ్యర్థంగా లెక్కించబడుతుంది చివరికి ఏ సర్టిఫికెట్ లభిస్తుంది? చాలా బాగా నవ్విస్తున్నారు కానీ ఎక్కువ మాట్లాడుతున్నారు అని అంటారు. మిక్స్‌ఛట్నీ అయిపోయింది కదా! కనుక సమయం యొక్క హద్దు పెట్టుకోండి. అటువంటి వారినే మర్యాదాపురుషోత్తములు అంటారు. నా స్వభావమే ఇంత అంటారు. కానీ ఇది ఏ స్వభావం? బాప్‌దాదా స్వభావమా? అటువంటి వారిని మర్యాదాపురుషోత్తములు అనరు, సాధారణ పురుషులు అంటారు. మాటలు ఎలా ఉండాలంటే వీరు ఏమి ఏదైనా మాట్లాడితే బావుండును, మనం వినాలి అని మీ మాట కోసం ఛాత్రకులుగా ఉండాలి, అటువంటి వాటినే అమూల్య మహావాక్యాలు అంటారు. మహావాక్యాలు ఎక్కువగా ఉండవు. ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడే వాటిని మహావాక్యాలు అనరు. సద్గురువు యొక్క పిల్లలు – మాస్టర్ సద్గురువులు కనుక మాటలు మహావాక్యాలుగా ఉంటాయి, వాక్యాలుగా ఉండవు. వ్యర్థం మాట్లాడేవారు తమ బుద్ధిలో వ్యర్థ

Created by Universal Document Converter

విషయాలు, వ్యర్థ సమాచారం, నలువైపుల ఉన్న  చెత్తచెదారం, మురికిని తప్పకుండా ప్రోగు చేసుకుంటారు. ఎందుకంటే వారి కథకు రమణీయరూపం ఇవ్వాలి కదా! శాస్త్రవాదులకు బుద్ధి యొక్క తెలివి ఉంటుంది కదా కనుక ఏ సమయంలో, ఏ స్థానంలో ఏ మాట అవసరమో, ఆ మాట యుక్తీయుక్తంగా, స్వయానికి మరియు ఇతరాత్మలకు లాభం ఇచ్చే మాటలే మాట్లాడతారు. మాటపై ధ్యాస తక్కువగా ఉంది కనుక దీనిపై డబల్ ధ్యాస పెట్టండి.

ఈ సంవత్సరం విశేషంగా మాటపై ధ్యాస పెట్టుకోండి. మాట ద్వారా శక్తిని మరియు సమయాన్ని ఎంత జమ చేసుకున్నాను మరియు ఎంత వ్యర్థంగా పోగొట్టుకున్నాను? అని పరిశీలన చేసుకోండి. ఎప్పుడైతే దీనిని పరిశీలన చేసుకుంటారో అప్పుడు స్వతహాగానే అంతర్ముఖత యొక్క రసాన్ని అనుభవం చేసుకోగలరు. అంతర్ముఖత యొక్క రసం మరియు మాటల యొక్క రసం రెండింటికీ రాత్రి,పగలుకి ఉన్నంత తేడా ఉంది. అంతర్ముఖి సదా భృకిటి అనే కుటీరంలో తపస్వీమూర్తిగా అనుభవం చేసుకుంటారు. అర్థమైందా! అర్థం చేసుకోవటం అంటే తయారవ్వటం. ఏదైనా విషయం అర్థం అయినప్పుడు అది తప్పక చేస్తారు మరియు అర్థం చేసుకుంటారు. టీచర్స్ అయితే చాలా తెలివైనవారు. అందుకే భాగ్యం లభించింది కదా! నిమిత్తంగా అయ్యే భాగ్యం - దీని గొప్పతనం అప్పుడప్పుడు సాధారణంగా అనిపిస్తుంది ఇప్పుడు కానీ ఒకానొక సమయంలో ఈ భాగ్యాన్ని అతి శ్రేష్ఠంగా అనుభవం చేసుకుంటారు. ఎవరు నిమిత్తంగా చేసారు, ఎవరు నన్ను దీనికి యోగ్యం అని ఎన్నుకున్నారు అనే స్మృతి స్వతహాగా శ్రేష్ఠంగా తయారుచేస్తుంది. "తయారుచేసేవారు ఎవరు" అనేది స్మృతిలో ఉంటే చాలా సహజంగా నిరంతర యోగి అయిపోతారు. సదా మనస్సులో తయారుచేసే బాబా యొక్క గుణాలు పాడుతూ ఉంటే నిరంతరయోగి అయిపోతారు. ఇది చిన్న విషయం కాదు. మొత్తం విశ్వంలో కోటానుకోట్ల ఆత్మలలో ఎంతమంది నిమిత్త టీచర్స్‌గా అయ్యారు! బ్రాహ్మణపరివారంలో కూడా టీచర్స్ ఎంతమంది! అంటే మీరు కొద్దిమందిలో కొద్దిమంది కదా! టీచర్ అంటే సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క పాట పాడుతూ ఉండేవారు.  బాప్‌దాదాకి టీచర్స్‌ని చూస్తే గర్వంగా ఉంటుంది కానీ రాజయుక్త టీచర్స్ అంటేనే గర్వంగా ఉంటుంది. మంచిది.

ప్రవృత్తిలో ఉండేవారు కూడా మజాలో ఉంటున్నారు కదా! అయోమయం అయ్యేవారా లేక మజాలో ఉండేవారా? బ్రాహ్మణ జీవితంలో ప్రతి సెకను తనువు, మనస్సు, ధనం, జనం యొక్క మజాయే మజా. విశ్రాంతిగా నిద్రపోతున్నారు, విశ్రాంతిగా  తింటున్నారు.  విశ్రాంతిగా ఉండటం, తినటం మరియు నిద్రపోవటం, చదువుకోవటం. ఇంకేమైనా కావాలా? చదువుకోవటం కూడా సరిగ్గా చదువుకుంటున్నారా లేక అమృతవేళ కూడా నిద్రపోతున్నారా? కొంతమంది పిల్లలు ఇలా కూడా చేస్తున్నారు. రాత్రంతా మేల్కొని ఉన్నాము కనుక ఉదయమే నిద్ర వచ్చేసింది అంటున్నారు. ఒక సేవ చేస్తే అమృతవేళ లేవరు. అంటే ఏమి జమ అయినట్లు? ఎగ్స్ట్రా ఏమీ జమ అవ్వలేదు. ఒకవైపు సేవ చేసారు, రెండవవైపు అమృతవేళ మిస్ చేసారు, అప్పుడు ఏమయ్యింది? అలా అని నియమప్రకారం గుటకలు మ్రింగుతూ కూర్చోకూడదు. ఆ టి.వి చాలా బావుంటుంది. వారు యోగాసనాలు వేస్తారు ఫోజులు అనేక రకాలుగా మారుస్తూ ఉంటారు. ఇక్కడ కూడా అలా జరుగుతుంది. సహజయోగం కదా అందువలన హాయిగా కూర్చుంటారు. కొందరి గొంతు యొక్క ధ్వని (గురక) కూడా బాప్‌దాదాకి వినిపిస్తుంది. బాప్‌దాదా దగ్గర ఆ క్యాసెట్ కూడా ఉంది.

Created by Universal Document Converter

కనుక ఇప్పుడు డబల్ అండర్‌లైన్ చేసుకుంటారు కదా! ఆ తర్వాత ఫలితంలో ఎంత తేడా వచ్చిందో బాప్‌దాదా తర్వాత చెప్తారు. మంచిది.

శ్రేష్టలక్ష్యం మరియు లక్షణాలను ధారణ చేసే నలువైపుల ఉన్న తీవ్రపురుషార్థి ఆత్మలకు, సదా తమ మాటను సమయానుసారం నియమంలో ఉంచుకునే మర్యాదాపురుషోత్తమ ఆత్మలకు, సదా మహావీర్ అయ్యి మాయ యొక్క అన్ని రూపాలను తెలుసుకునే జ్ఞానస్వరూప ఆత్మలకు, సదా ప్రతి సెకను ఆనందంలో ఉండే నిశ్చింతాచక్రవర్తులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్మృతి దినోత్సవం సంధర్భంగా అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు .... 18-1-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు పిల్లలందరి స్నేహి అయిన తల్లి, తండ్రి తమ స్నేహి పిల్లల మనస్సు యొక్క ధ్వని మరియు స్నేహం యొక్క అమూల్య ముత్యాల మాలలను చూసి ఆ స్నేహానికి బదులుగా - సదా సమీపభవ! సమాన సమర్థభవ! సదా సంపన్న సంతుష్టభవ! అనే విశేష వరదానాలను ఇస్తున్నారు. అందరి మనస్సులలో స్నేహం మీ సంకల్పంలోకి రాగానే తీవ్రవేగంతో బాప్‌దాదా దగ్గరికి చేరిపోతుంది. నలువైపుల ఉన్న దేశవిదేశాల పిల్లలందరు ఈరోజు ప్రేమసాగరంలో లీనమై ఉన్నారు. దానిలో కూడా విశేషంగా బ్రహ్మా తల్లి, తన పిల్లలు స్నేహంలో లవలీనమవ్వటం చూసి తను కూడా పిల్లల ప్రేమలో, స్నేహంలో లీనమైపోయారు బ్రహ్మాతల్లికి పిల్లలపై విశేషస్నేహం ఉండేది అని పిల్లలకు తెలుసు, ఇప్పుడు కూడా ఉంది. పాలన చేసే తల్లికి స్వతహాగానే విశేషస్నేహం ఉంటుంది. ఈరోజు బ్రహ్మా తల్లి ప్రతి ఒక్క బిడ్డను చూసి సంతోషిస్తున్నారు - పిల్లల మనస్సులో, బుద్ధిలో, నయనాలలో తల్లి, తండ్రి తప్ప మరెవ్వరు లేరు. పిల్లలందరు ఒకే బలం, ఒకే నమ్మకంతో ముందుకు వెళ్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా ఆగినా కానీ తల్లి తండ్రి యొక్క స్నేహమనే చేయి మరలా వారిని సమర్థంగా చేసి ముందుకు తీసుకువెళ్తుంది.

ఈరోజు తల్లి, తండ్రి పిల్లల శ్రేష్టభాగ్యం యొక్క పాటలు పాడుతున్నారు. ఈరోజు విశేషంగా సూర్యచంద్రులు వెన్నెముక అయ్యి సితారలను విశ్వమనే ఆకాశంలో ప్రత్యక్షం చేసే రోజు. యజ్ఞ స్థాపన యొక్క ఆదిలో బ్రహ్మాబాబా పిల్లల ముందు తన సర్వస్వాన్ని అర్పణ చేసారు అంటే సర్వాధికారాలను ఇచ్చారు. అలాగే ఈరోజు బ్రహ్మాబాబా పిల్లలకు సర్వశక్తులను అర్పణ చేసారు అంటే సర్వాధికారాలను ఇచ్చారు. ఈరోజు బాబా, తన పిల్లలకు నయనాల ద్వారా మరియు సంకల్పం ద్వారా 'తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు' అనే విశేష బహుమతినిచ్చారు. ఈరోజు బాబా ప్రత్యక్ష సాకారరూపంలో చేయించేపాత్ర యొక్క ప్రత్యక్ష రూపాన్ని చూపించారు. బ్రహ్మాబాబా కూడా ఈరోజు ప్రత్యక్షరూపంలో చేయించేతండ్రికి తోడు అయ్యారు మరియు చేసేవారిగా పిల్లలను నిమిత్తం చేసారు. చేసిచేయించే తల్లితండ్రులు తోడు అయ్యారు. ఈరోజు బ్రహ్మాబాబా తన సేవ యొక్క విధానాన్ని మరియు వేగాన్ని పరివర్తన చేసుకున్నారు. ఈరోజు విశేషంగా

Created by Universal Document Converter

బ్రహ్మాబాబా దేహం నుండి సూక్ష్మఫరిస్తా రూపాన్ని ధారణ చేసి ఉన్నతవతనం, సూక్ష్మవతనం యొక్క నివాసీగా అయ్యారు, ఎందువలన? పిల్లలను తీవ్రవేగంతో ఉన్నతంగా చేయడానికి మరియు పిల్లలను ఫరిస్తా రూపంలో ఎగిరింపచేయడానికి. ఇంత శ్రేష్ఠ, ప్రాముఖ్యమైన రోజు ఈరోజు. ఈరోజు కేవలం స్నేహపూర్వక రోజే కాదు, విశ్వాత్మలు, బ్రాహ్మణాత్మలు మరియు సేవావేగం యొక్క పరివర్తన అనేది డ్రామాలో నిర్ణయించబడిపోయింది, దానినే పిల్లలు కూడా చూస్తున్నారు. విశ్వంలోని ఆత్మల బుద్ధి, బుద్ధివంతంగా అయ్యి , బుద్ధి పరివర్తన అయ్యి సంపర్కంలోకి వచ్చారు, సహయోగి అయ్యారు. బ్రాహ్మణాత్మలలో శ్రేష్ఠ సంకల్పం ద్వారా తీవ్రవేగంతో వృద్ధి జరిగింది. సేవలో తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనే బహుమతితో విహంగమార్గం యొక్క సేవను ప్రారంభించారు. ఈ బహుమతి సేవకు సహాయపడింది. పరివర్తన జరిగింది కదా! ఇక ముందు సేవలో మరింత పరివర్తనను చూస్తారు.

ఇప్పటి వరకు బ్రాహ్మణాత్మలైన మీరు మీ తనువు, మనస్సుల యొక్క శ్రమతో కార్యక్రమాలు తయారుచేస్తున్నారు, వేదికను తయారుచేస్తున్నారు, ఆహ్వానపత్రాలను ముద్రిస్తున్నారు, విశేష వ్యక్తులను ఆహ్వానిస్తున్నారు, రేడియో వారిని, టి.వి వారిని సహయోగుల్ని చేస్తున్నారు, ధనాన్ని కూడా ఉపయోగిస్తున్నారు కానీ ఇక ముందు మీరు విశేషవ్యక్తులైపోతారు. మీ కంటే గొప్ప వ్యక్తులు ఎవరూ కనిపించరు. తయారైపోయిన వేదికపైకి ఇతరులు మిమ్మల్ని ఆహ్వానిస్తారు. తమ తనువు, మనస్సు, ధనాల ద్వారా సేవ కొరకు వారే అవకాశాన్ని కోరతారు. మీరు శ్రమించరు, మా దగ్గరికి రండి! అని వారే మిమ్మల్ని ప్రార్థిస్తారు. అప్పుడే ప్రత్యక్షత యొక్క ధ్వని ప్రసిద్ధం అవుతుంది మరియు అందరి ధ్యాస పిల్లలైన మీ ద్వారా బాబా వైపుకి వెళ్తుంది; ఇది ఎక్కువ సమయం నడవదు. అందరి దృష్టి బాబా వైపుకి వెళ్ళటం అంటే బాబా ప్రత్యక్షం అవ్వటం మరియు నలువైపుల నుండి జైజై కారాల గంటలు మ్రోగుతాయి. డ్రామాలో ఈ సూక్ష్మ రహస్యం తయారైఉంది. ప్రత్యక్షత తర్వాత అనేకాత్మలు పశ్చాత్తాపపడతాయి, పిల్లల పశ్చాత్తాపాన్ని తండ్రి చూడలేరు అందువలన పరివర్తన అయిపోతుంది. ఇప్పుడు బ్రాహ్మణాత్మలైన మీ ఉన్నతస్థితి సదాకాలికంగా తయారవుతూ ఉంది; మీ ఉన్నతస్థితియే సేవావేదికను ఆహ్వానిస్తుంది. మరియు విశ్వమనే బేహద్ స్టేజ్‌పై జై జై కారాల పాత్ర అభినయిస్తారు. సేవాపరివర్తన గురించి విన్నారు కదా!

బాబా అవ్యక్తమవ్వటంలో డ్రామాలో గుప్త రహస్యం నిండి ఉంది. బ్రహ్మాబాబా కనీసం పిల్లల నుండి శెలవు తీసుకుని వెళ్తే బావుండును అని కొంతమంది పిల్లలు ఆలోచిస్తున్నారు. అలా అయితే మీరసలు శెలవు ఇస్తారా? ఇవ్వరు కదా! అయితే అప్పుడు బలవంతులు ఎవరయ్యారు? అలా శెలవు తీసుకుంటే కర్మాతీతులు కాలేరు. ఎందుకంటే రక్తసంబంధం కంటే ఆత్మిక సంబంధం కోటానుకోట్ల రెట్లు గొప్పది. బ్రహ్మాబాబా కర్మాతీతంగా అవ్వాల్సి ఉంది. లేక స్నేహబంధనలోకి వెళ్ళాలా? బ్రహ్మాబాబా కూడా అంటున్నారు – డ్రామా కర్మాతీతంగా తయారుచేసే బంధనలో బంధించింది అని మరియు బంధించబడింది కూడా ఎంత సమయంలో! సమయం తీసుకుంటే ఇంకా పాత్ర ఉండి ఉండేది. అందువలన సెకనులో ఆట జరిగిపోయింది. పిల్లలకు కూడా తెలియనివ్వలేదు, బ్రహ్మాబాబాకు కూడా తెలియనివ్వలేదు. దీనినే ఓహో డ్రామా ఓహో అని అంటారు. అవును కదా – ఓహో డ్రామా! ఓహో!! అనుకుంటే ఏ సంకల్పం ఉత్పన్నం అవ్వదు. ఓడువు

Created by Universal Document Converter

పెట్టేసారు కదా! లేకపోతే ఏం జరుగుతుందో అని పిల్లలు అడుగుతారు. కానీ బాబా కూడా నిశ్శబ్దంగా ఉన్నారు, పిల్లలు కూడా నిశ్శబ్దంగా ఉన్నారు దీనినే అంటారు డ్రామా యొక్క బిందువు అని. ఆ ఘడియలో అయితే బిందువు పెట్టారు కదా! ఆ తర్వాత ఎన్ని ప్రశ్నలు వచ్చినా కానీ ఆ ఘడియలో రాలేదు అంటే ఓహో డ్రామా ఓహో అంటారు కదా! బాబా... బాబా... అని పిలిచింది కూడా తర్వాత, మొదట అనలేదు. డ్రామా యొక్క ఈ విచిత్ర నిర్ణయం నిర్ణయించబడింది మరియు నిర్ణయించ బడుతుంది. పరివర్తనాశాలి అయిన డ్రామా, పాత్రను కూడా పరివర్తన చేసేస్తుంది.

ఈ టీచర్స్ అందరిలో ఎక్కువమంది అవ్యక్తరచన. సాకార పాలన తీసుకున్న టీచర్స్ చాలా తక్కువమంది. తీవ్రవేగంతో జన్మించారు, ఎందుకంటే సంకల్పవేగం అన్నింటికంటే తీవ్రమైనది. ఆదిరత్నాలు ముఖవంశావళి మరియు మీరు సంకల్పవంశావళి అందువలనే బ్రహ్మ యొక్క రెండు రచనల గురించి మహిమ చేస్తారు ఒకటి - ముఖవంశావళి, రెండు - సంకల్పం ద్వారా సృష్టి రచన. అందరూ బ్రహ్మ యొక్క రచనే. అందువలనే బి.కె (బ్రహ్మాకుమారి) అంటున్నారు కదా! శివకుమారి అని పిలుచుకోవటం లేదు కదా! డబల్ విదేశీయులందరు కూడా సంకల్ప రచనే. టీచర్స్ అందరు తీవ్రవేగంతో ముందుకు వెళ్తున్నారా? మీ రచనే తీవ్రవేగంతో జరిగినప్పుడు పురుషార్ధం కూడా తీవ్రవేగంతో ఉండాలి కదా! సదా తీవ్రపురుషార్ధినేనా లేక అప్పుడప్పుడా? అని సదా పరిశీలించుకోండి. అర్ధమైందా! ఎందుకు, ఏమిటి అనే పాటను ఇప్పుడు సమాప్తి చేయండి. ఓహో! ఓహో!! అనే పాటలు పాడండి.

**నలువైపుల ఉన్న స్నేహము మరియు శక్తి సంపన్న శ్రేష్టాత్మలందరికీ, సదా బాబాతో పాటు తీవ్రవేగంతో పరివర్తనకు తోడు అయ్యే సమీపాత్మలకు, సదా తమ ఎగిరేకళ ద్వారా ఇతరాత్మలను కూడా ఎగిరింపచేసే నిర్బంధన ఎగిరే పక్షులైన ఆత్మలకు తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనే బహుమతి ద్వారా స్వయం మరియు సేవలో తీవ్ర వేగంతో పరివర్తన తీసుకువచ్చేవారికి, లవలీన పిల్లలందరికీ ఈ మహత్వపూర్వక మహత్యంతో పాటు తల్లి, తండ్రి యొక్క విశేష ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రహ్మాబాబా యొక్క విశేష అయిదు అడుగులు .... 22-1-90

అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు విశ్వస్నేహి అయిన బాబా తన విశేష అతిస్నేహి మరియు సమీప పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరు స్నేహీలే కానీ ప్రతి అడుగులో తండ్రిని అనుసరించేవారు అతి స్నేహి మరియు సమీప పిల్లలు. నిరాకారి తండ్రి తన సాకారిపిల్లలకు సాకారరూపంలో అనుసరించడానికి సాకార బ్రహ్మాబాబాను పిల్లల ముందు నిమిత్తంగా పెట్టారు, ఈ ఆది ఆత్మ డ్రామాలో 84 జన్మలు, ఆది నుండి అంతిమం వరకు అనుభవం చేసుకుంది, ఇప్పుడు సాకారరూపంలో మాధ్యమమై పిల్లలకు సహజం చేసేటందుకు ఉదాహరణ అయ్యారు. ఎందుకంటే శక్తిశాలి ఉదాహరణను చూసి అనుసరించడం సహజం. కనుక స్నేహి పిల్లలపై స్నేహానికి గుర్తుగా శివతండ్రి బ్రహ్మాబాబాను మీ ముందు పెట్టారు మరియు పిల్లలందరికీ ఇదే శ్రేష్ట శ్రీమతం ఇచ్చారు - ప్రతి అడుగులో

Created by Universal Document Converter

తండ్రిని అనుసరించండి అని. అందరు మిమ్మల్ని మీరు తండ్రిని అనుసరించే సమీప ఆత్మలుగా భావిస్తున్నారా? అనుసరించడం సహజంగా అనిపిస్తుందా లేక కష్టంగా అనిపిస్తుందా? బ్రహ్మాబాబా యొక్క విశేష అడుగులు ఏవి చూసారు?

**అన్నింటికంటే తొలి అడుగు** – సర్వస్వత్యాగి. కేవలం తనువుతో మరియు లౌకికసంబంధాలతోనే కాదు కానీ అన్నింటికంటే ఉన్నతమైన త్యాగం, మొదటి త్యాగం – మనస్సు మరియు బుద్ధితో సమర్పణ అవ్వటం. అంటే మనస్సు, బుద్ధిలో ప్రతి సమయం బాబా మరియు బాబా శ్రీమతం ప్రతి కర్మలో సదా స్మృతి ఉండేవి. సదా స్వయాన్ని నిమిత్తంగా భావించి ప్రతి కర్మలో అతీతంగా మరియు ప్రియంగా ఉండేవారు. దేహసంబంధాలలో నా వారు అనే భావాన్ని త్యాగం చేసారు. మనస్సు,బుద్ధి ఎప్పుడైతే బాబా ముందు సమర్పణ అయిపోతాయో అప్పుడు దేహ సంబంధాలు స్వతహాగానే త్యాగం అయిపోతాయి. కనుక మొదటి అడుగు – సర్వస్వత్యాగి.

**రెండవ అడుగు** – సదా ఆజ్ఞాకారి. ప్రతి సమయం, ప్రతి విషయంలో అనగా స్వపురుషార్ధంలోనైనా, యజ్ఞపాలనలోనైనా నిమిత్తంగా అయ్యారు. ఎందుకంటే బ్రహ్మ ఒక్కరే విశేషాత్మ, ఆయనకే డ్రామాలో విచిత్ర పాత్ర నిర్ణయించబడి ఉంది. ఒకే ఆత్మ తల్లి కూడా మరియు తండ్రి కూడా. యజ్ఞ పాలనకు నిమిత్తమై ఉన్నప్పటికీ కూడా సదా ఆజ్ఞాకారిగా ఉండేవారు. స్థాపన అనే కార్యం విశాలమైనది అయినా కానీ ఏ ఆజ్ఞను ఉల్లంఘించలేదు. ప్రతి సమయం అలాగే ప్రభూ! అనే దాని యొక్క ప్రత్యక్షస్వరూపాన్ని సహజరూపంలో చూసారు.

**మూడవ అడుగు** – ప్రతి సంకల్పంలోను నమ్మకధారి. ఎలా అయితే పతివ్రత అయిన స్త్రీ తన పతిని తప్ప మరెవ్వరినీ స్వప్నంలో కూడా జ్ఞాపకం చేయదో అలాగే ప్రతి సమయం ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అని నమ్మకధారి యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని చూశారు. విశాల క్రొత్త స్థాపనాకార్యం యొక్క బాధ్యత ఉన్నప్పటికీ నమ్మకధారి యొక్క బలంతో, ప్రత్యక్ష కర్మలో ఒకే బలం, ఒకే నమ్మకంతో ప్రతి పరిస్థితిని సహజంగా దాటారు మరియు దాటించారు.

**నాల్గవ అడుగు** – విశ్వసేవాధారి. సేవలో విశేషత ఏమిటంటే ఒకవైపు అతి నిర్మాణ విశ్వసేవాధారి మరియు రెండవవైపు క్రొత్త జ్ఞానం యొక్క అధికారం. ఎంత నిర్మాణమో అంత నిశ్చింతాచక్రవర్తి. సత్యత యొక్క నిర్భయత – ఇదే సేవ యొక్క విశేషత. క్రొత్త జ్ఞానం కారణంగా సంబంధీకులు, రాజకీయ నాయకులు, ధర్మ నాయకులు ఎంత వ్యతిరేకం చేసినా కానీ సత్యత మరియు నిర్భయతా స్థితి నుండి కొంచెం కూడా కదపలేకపోయారు. దీనినే నిర్మాణము మరియు అధికారము యొక్క సమానత అని అంటారు. దీని ఫలితం మీరందరు చూస్తున్నారు. నిందించిన వారు కూడా మనస్సుతో తల వంచుతున్నారు. కనుక సేవా సఫలతకు విశేష ఆధారం – నిర్మాణ భావం, నిమిత్త భావం, బేహద్ భావం. ఈ విధి ద్వారానే సిద్ధి స్వరూపం అయ్యారు.

**ఐదవ అడుగు** – కర్మబంధన ముక్తులు, కర్మసంబంధ ముక్తులు. అంటే శరీర బంధన నుండి ముక్త ఫరిస్తా అంటే కర్మాతీతులు. సెకనులో నష్టోమోహా స్మృతిస్వరూపులు, సమీపం మరియు సమానం.

ఈరోజు సంక్షిప్తంగా విశేష అయిదు అడుగులు చెప్పాను. విస్తారం అయితే చాలా ఉంది. కానీ సారరూపంలో ఈ అయిదు అడుగులపై అడుగు వేసేవారినే తండ్రిని అనుసరించేవారు అని అంటారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి – ఎన్ని అడుగులలో అనుసరించాను? అని.

Created by Universal Document Converter

సమర్పణ అయ్యారా లేక సర్వ వంశ సహితంగా సమర్పణ అయ్యారా? సర్వ - వంశం అంటే సంకల్పం, స్వభావం మరియు సంస్కారంలో బాబా సమానం. ఒకవేళ ఇప్పటి వరకు కూడా నడుస్తూ నడుస్తూ నా స్వభావం అలాంటిది, నా సంస్కారం అలాంటిది, వద్దనుకున్నా కానీ సంకల్పాలు వస్తున్నాయి, మాటలు వస్తున్నాయి అని అంటున్నారంటే అటువంటి వారిని సర్వస్వత్యాగి అనరు. సమర్పిత ఆత్మలం మేము అని అంటున్నారు కానీ సర్వస్వ సమర్పణలో నాది అనేది నీది అయిపోతుంది. బాబా స్వభావమే మీ స్వభావం. స్వ - భావం అంటే ఆత్మిక భావం. అదేవిధంగా సంస్కారం సదా బాబా సమానంగా స్నేహిగా, దయగా, విశాల హృదయులుగా ఉండాలి. దీనినే పెద్ద హృదయం అంటారు. చిన్న హృదయం అంటే స్వయం గురించి లేదా సేవా స్థానాల గురించి లేదా సేవా సహయోగుల గురించి హద్దులో నాది అనే భావం కలిగి ఉండటం. విశాలహృదయం అంటే అన్నీ తమవిగా అనుభవం అవుతాయి. విశాలహృదయం ఉన్న వారికి ప్రతి కార్యంలో తనువు,మనస్సు, ధనం, సంబంధంలో సఫలత అన్నింటిలో వృద్ధి ఉంటుంది. వృద్ధి అంటే ఎక్కువ లాభం పొందుతారు. చిన్న హృదయం ఉన్నవారికి శ్రమ ఎక్కువ, సఫలత తక్కువ ఉంటుంది. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా- చిన్న హృదయం ఉన్నవారి ఖజానా కూడా సదా వృద్ధి అవ్వదు. సేవాసహయోగులు కూడా మీరు ఇది చేయండి, మేము ఇది చేస్తాము అని నమ్మకంగా చెప్తారు కానీ సమయానికి ఏవో పరిస్థితులు అని చెప్పటం ప్రారంభిస్తారు. విశాలహృదయం ఉన్నవారికి యజమాని రాజీ అవుతారు. రాజయుక్తులకు యజమాని సదా రాజీ అయ్యి ఉంటారు. టీచర్స్ అందరు విశాలహృదయులు కదా! బేహద్‌గా ఉన్నతోన్నత కార్యార్థం నిమిత్తులు. మేము ఫలానా స్థానం యొక్క కళ్యాణకారులం లేదా ఫలానా దేశం యొక్క కళ్యాణకారులం అనటం లేదు కదా? విశ్వకళ్యాణకారులు కదా? ఇంత విశాల కార్యానికి హృదయం కూడా విశాలంగా ఉండాలి కదా! పెద్ద హృదయం అంటే బేహద్ హృదయం. మాకు హద్దులు తయారుచేసి ఇచ్చారు అని టీచర్స్ అంటారా? హద్దులు కూడా ఎందుకు తయారుచేసుకుంటారు, కారణం ఏమిటి? చిన్నహృదయం. ఎంత స్థానాన్ని మీకు ఇచ్చినా కానీ మీరు సదా బేహద్‌భావం ఉంచుకోండి, హృదయంలో హద్దు పెట్టుకోకండి. స్థానం యొక్క హద్దు ప్రభావం మనస్సుపై ఉండకూడదు. ఒకవేళ మనస్సులో హద్దు యొక్క ప్రభావం ఉంటే హద్దు మనస్సులో బేహద్ బాబా ఉండలేరు. బేహద్ తండ్రి కనుక హృదయం కూడా పెద్దగా ఉండాలి కదా! బ్రహ్మాబాబా మధువనంలో ఉంటూ, నాది కేవలం మధువనమే మిగిలిన పంజాబ్, యు.పి, కర్ణాటక ఇవన్నీ పిల్లలవి అని ఎప్పుడైనా అన్నారా? బ్రహ్మాబాబా అంటే అందరికీ ప్రేమ కదా! ప్రేమకు అర్థం - అనుసరించటం.

టీచర్స్ అందరు తండ్రిని అనుసరించేవారేనా లేక నా సెంటర్, నా జిజ్ఞాసువులు, నా సహాయకారులు అంటున్నారా? మరియు విద్యార్థులు కూడా వీరు మా టీచర్ అంటున్నారా? తండ్రిని అనుసరిచడం అంటే నాది అనేదానిని నీది అనే దానిలోకి, హద్దుని బేహద్‌లో కలిపేయాలి. ఇప్పుడు ఈ అడుగుపై అడుగు వేయవలసి ఉంది. అందరి సంకల్పం, మాట, సేవ యొక్క విధి బేహద్‌గా అనుభవం అవ్వాలి. ఈ సంవత్సరం ఏమి చేయాలి అని అడుగుతున్నారు కదా! 3. స్వపరివర్తన కొరకు హద్దుని సర్వ వంశ సహితంగా సమాప్తి చేయండి. ఎవరిని చూసినా లేక ఎవరు మిమ్మల్ని చూసినా బేహద్ చక్రవర్తి యొక్క నషా అనుభవం అవ్వాలి. హద్దు హృదయం ఉన్నవారు బేహద్ చక్రవర్తిగా అవ్వలేరు. ఎన్ని సెంటర్స్ తెరిస్తే లేక ఎంత ఎక్కువ సేవ చేస్తే అంత

Created by Universal Document Converter

పెద్ద రాజుగా అవుతాము అని అనుకోకండి. దీనితో స్వర్గం యొక్క బహుమతి లభించదు. సేవ కూడా చేయాలి, సెంటర్స్ తెరవాలి కానీ హద్దు యొక్క గుర్తులు ఉండకూడదు. వారికి నెంబర్‌వార్‌గా విశ్వం యొక్క రాజ్యసింహాసనం లభిస్తుంది. అందువలన ఇప్పుడు కొద్ది సమయం కొరకు మనస్సుని సంతోషం చేసుకుని కూర్చోవటం కాదు. ఇప్పుడు కూడా బేహద్ సువాసన కలిగిన వారిగా, బాబా సమానంగా మరియు సమీపంగా అవ్వాలి మరియు 21 జన్మలు బ్రహ్మాబాబాకి సమీపంగా ఉంటారు. ఈవిధమైన బహుమతి కావాలా లేక ఇప్పటిదే కావాలా? చాలా సెంటర్స్ ఉన్నాయి, చాలా మంది జిజ్ఞాసువులు ఉన్నారు.... ఇలా చాలా, చాలాలోకి వెళ్ళకండి. విశాలహృదయం పెట్టుకోండి. ఈ సంవత్సరం ఏమి చేయాలో విన్నారా! ఈ సంవత్సరం స్వప్నంలో కూడా ఎవరికీ హద్దు యొక్క సంస్కారం ఉత్పన్నం కాకూడదు. ధైర్యం ఉంది కదా? ఒకరినొకరు అనుసరించకూడదు, తండ్రిని అనుసరించాలి.

రెండవ విషయం - బాప్‌దాదా వాచాపై విశేషధ్యాస ఇప్పించారు. ఈ సంవత్సరం మీ మాటపై విశేష డబల్ ధ్యాస పెట్టండి. మాట కొరకు ఆజ్ఞ అందరికీ పంపించారు, దీనికి బహుమతి పొందాలి. సత్యత మరియు స్వచ్ఛతతో మీ చార్ట్ మీరే పెట్టుకోవాలి; సత్యమైన తండ్రికి పిల్లలు కదా! బాప్‌దాదా అందరికీ ఆజ్ఞ ఇస్తున్నారు - సేవ స్థితిని అలజడి చేస్తే ఆ సేవలో ఏ సఫలత లభించదు. అవసరమైతే సేవ తక్కువ చేయండి కానీ స్థితిని తక్కువ చేసుకోకండి. స్థితిని క్రిందికి తీసుకువచ్చే సేవని సేవ అని ఎలా అంటారు! అందువలన బాప్‌దాదా మరలా అందరికీ చెప్తున్నారు సదా స్వస్థితి మరియు సేవ అంటే స్వసేవ మరియు సర్వులసేవ రెండు వెనువెంట మరియు సదా చేయండి. స్వసేవను వదిలి ఇతరుల సేవ చేస్తే సఫలత ప్రాప్తించదు. కనుక స్వసేవ మరియు ఇతరుల సేవ చేసే ధైర్యం పెట్టుకోండి. సర్వశక్తివంతుడైన తండ్రి మీకు సహాయకారి అందువలన ధైర్యంతో రెండింటి సమానత ఉంచుకుంటూ ముందుకు వెళ్ళండి, బలహీనం అవ్వకండి. అనేకసార్లు నిమిత్తమైన విజయీ ఆత్మలు అటువంటి విజయీ ఆత్మలకి ఏ కష్టము, ఏ శ్రమ ఉండదు. ధ్యాస మరియు అభ్యాసము వీటిని కూడా సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకుంటారు. ధ్యాస పెట్టుకునే విషయం యొక్క ఒత్తిడి కూడా ఉండకూడదు. కొందరు ధ్యాసను ఒత్తిడిలోకి మార్చేసు కుంటున్నారు (అటెంక్షన్- టెంక్షన్). కానీ బ్రాహ్మణాత్మల యొక్క నిజ సంస్కారం ధ్యాస మరియు అభ్యాసం. మంచిది.

ఇక మిగిలింది విశ్వకళ్యాణం యొక్క, సేవ యొక్క విషయం. మూడు నాలుగు సంవత్సరాల నుండి నలువైపుల దేశవిదేశాలలో పెద్ద -పెద్ద కార్యక్రమాలు చేసారు, శాంతి గురించి, విశ్వం గురించి కూడా చేసారు, పెద్ద కార్యక్రమం చేయటం ద్వారా ఈనాటి ప్రపంచంలోని పెద్ద వ్యక్తుల వరకు ధ్వని వెళ్ళింది మరియు వెళ్తుంది కూడా! దేశ, విదేశాల సేవా ఫలితం బావుంది. అనేకాత్మలతో సంబంధ, సంపర్కాలు, సహయోగం లభించాయి. ఒక పెద్ద కార్యక్రమం తర్వాత రెండవది, ఆ తర్వాత మూడవది ఇలా చేయటం వలన క్రొత్త కార్యక్రమం మొదలు పెట్టేటప్పుడు దాని పైనే విశేషధ్యాస మరియు సమయము, శక్తిని ఇవ్వవలసి వస్తుంది మరియు ఇవ్వాలి కూడా కానీ మీ కార్యక్రమాలలో బిజీగా ఉండటం కారణంగా ఏ ఆత్మలైతే సంపర్కంలోకి వచ్చాయో, లేదా సందేశం విన్నాయో లేదా సహయోగి అయ్యారో అటువంటి ఆత్మలను ఇంకా సమీపంగా తీసుకు రాలేకపోతున్నారు. అందువలన ఈ సంవత్సరం ప్రతి సేవాకేంద్రంలో సందేశం తీసుకున్నవారు

Created by Universal Document Converter

లేదా సంపర్కంలోకి వచ్చినవారు ఎవరైతే ఉన్నరో వారిని ఆహ్వానించి మీ శక్తిననుసరించి స్నేహ మిలనం చేయండి. వర్గాలవారీగా చేసినా లేదా కలిపి చేసినా కానీ ఆ ఆత్మలపై విశేషధ్యాస పెట్టండి. వ్యక్తిగతంగా కలవండి, కేవలం పోస్ట్‌లో పంపిస్తే దాని వలన కూడా ఫలితం తక్కువ వస్తుంది. రోజూ తమంతట తామే వచ్చే విద్యార్థులను గ్రూపులుగా తయారుచేసి కొద్దిమందిని అప్పగించి వారిని సమీపంగా తీసుకురావడానికి వారిని నిమిత్తం చేయండి. అప్పుడు విద్యార్థులందరు కూడా బిజీగా ఉంటారు, సేవా ఎన్నిక కూడా జరుగుతుంది. ప్రోత్సాహం లభించడంలేదు. ఇటువంటి ఆత్మలకు ఏదో క్రొత్త విషయాన్ని చెప్పాలి.క్రొత్త ప్రపంచం గురించి దృశ్యాలను సేకరించారు, ఇప్పుడు వారి ధ్యాసను మరలా మీ వైపు మరలించండి.“ స్వ ఉన్నతి మరియు స్వ ఉన్నతికి ఆధారం ” అనే క్రొత్త విషయం, విశేష విషయం పెట్టండి. స్వ ఉన్నతి కొరకు ఆత్మిక బడ్జెట్‌ను తయారుచేయండి. బడ్జెట్‌లో సదా పొదుపు యొక్క స్కీమ్ తయారు చేసుకుంటారు. అయితే ఆత్మిక పొదుపు ఖాతా ఏమిటి? సమయము, మాట, సంకల్పము మరియు శక్తిని వ్యర్థం నుండి సమర్థంలోకి పరివర్తన చేయాలి. ఇప్పుడు అందరికీ స్వయం వైపు ధ్యాసను ఇప్పించండి. “స్వపరివర్తన కొరకు” అని పిల్లలు టాపిక్ పెట్టారు. ఈ సంవత్సరం ప్రతి ఒక సేవాకేంద్రానికి స్వతంత్రం ఉంది – ఎవరు ఎంత చేయగలిగితే అంత మీ స్వ ఉన్నతితో పాటు అనగా ముందు స్వయం కొరకు పొదుపు ఖాతా తయారుచేసుకుని వెనువెంట సేవలో ఇతరులకు ఈ విషయాన్ని అనుభవం చేయించండి. పెద్ద కార్యక్రమాలు పెట్టుకోగలిగినవారు పెట్టుకోండి. ఒకవేళ చేయలేకపోతే చిన్న కార్యక్రమాలు చేయండి కానీ స్వసేవ మరియు ఇతరుల సేవ లేదా విశ్వసేవ రెండింటి సమానతపై విశేషధ్యాస పెట్టండి. స్వ ఉన్నతికి సమయం దొరకనంతగా సేవలో బిజీ అవ్వకండి కనుక ఈ సంవత్సరం సేవ కొరకు స్వతంత్ర సంవత్సరం. ఎంత కావాలంటే అంత చేయండి. రెండింటి ప్లాన్స్ స్మృతిలో ఉంచుకుని ఇంకా ఏమైనా కావాలంటే కలుపుకోవచ్చు. ఈ ప్లాన్‌లో మరిన్ని రత్నాలు పొదగవచ్చు. బాప్‌దాదా సదా పిల్లలను ముందు పెడతారు. మంచిది.

ఇది సీజన్ యొక్క సమాప్తి కాదు ముందుకు వెళ్ళే రోజు. లాస్ట్‌తో పాటు ఫాస్ట్ కలిపి ఉంటుంది. ఫాస్ట్ నుండి ఫస్ట్. మహారథీ సేవాధారి పిల్లలు కూడా ఈ రోజు చాలా మంది వచ్చారు. నిమిత్తమైన పెద్ద పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాప్‌దాదాకి తెలుసు – కాన్ఫరెన్స్ ధ్వనిని ప్రసిద్ధి చేసేవారిగా ఈ ఇద్దరు ఉన్నారు. (జగదీశ్ భాయ్, ఏథెన్స్ మరియు మాస్కోలో కాన్ఫరెన్స్ చేసి తిరిగి వచ్చారు) ధైర్యవంతులైన పిల్లలకి తండ్రి సహాయం చేస్తారు అనే విషయానికి ప్రత్యక్ష స్వరూపం పిల్లలు చూపించారు. అందువలన సేవ కొరకు ఎవరైతే నిమిత్తం అయ్యారో వారికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

**నలువైపుల ఉన్న తండ్రిని అనుసరించే శ్రేష్ఠాత్మలందరికీ, సదా రెండు సేవల యొక్క సమానతను ఉంచుకుని బాబా యొక్క ఆశీర్వాదాలకు అధికారులైన ఆత్మలకు, సదా బేహద్ చక్రవర్తులకు, రాజయోగి, సహజయోగి, స్వతహాయోగి సదా అనేకసార్లు విజయం యొక్క నిశ్చయం మరియు నషాలో ఉండే అతి స్నేహి మరియు సహయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# శివజయంతి సందర్భంగా అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు .... 22-2-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు త్రిమూర్తి శివతండ్రి ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో మూడు తిలకాలను చూస్తున్నారు. పిల్లలందరు మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో త్రిమూర్తి శివజయంతి జరుపుకునేటందుకు వచ్చారు. త్రిమూర్తి శివతండ్రి అంటే జ్యోతిబిందు తండ్రి పిల్లల మస్తకంలో మూడు బిందువుల తిలకాన్ని చూసి హర్షిస్తున్నారు. ఈ తిలకం మొత్తం జ్ఞానం యొక్క సారం. ఈ మూడు బిందువులలో జ్ఞానసాగరం యొక్క సారం అంతా నిండి ఉంది. మొత్తం జ్ఞానం యొక్క సారం మూడు విషయాలలో ఉంది - పరమాత్మ, ఆత్మ మరియు డ్రామా అంటే రచన. ఈ స్మృతిచిహ్న రోజు కూడా శివునిది అనగా బిందువుది. బాబా కూడా బిందువు, మీరు కూడా బిందువు మరియు రచన అంటే డ్రామా కూడా బిందువు. బిందువులైన మీరంతా బిందువు యొక్క పుట్టినరోజు జరుపుకుంటున్నారు. బిందువై జరుపుకుంటున్నారు కదా! ప్రకృతి యొక్క ఆట అంతా కూడా రెండు విషయాలలో ఉంది - 1. బిందువు, 2. లైట్ అంటే జ్యోతి. బాబాని కేవలం బిందువు అనరు, జ్యోతిర్బిందువు అంటారు. రచయిత కూడా జ్యోతిర్బిందువు మరియు హీరో పాత్రధారులైన మీరు కూడా జ్యోతిర్బిందువులే కేవలం బిందువు కాదు. మరియు ఆట అంతా కూడా చూడండి - ఏ కార్యం చేస్తున్నా దానికి ఆధారం - లైట్ (కరెంట్). ఈరోజుల్లో ఒకవేళ కరెంటు లేకపోతే ఒక్క సెకనులో ప్రపంచం, ప్రపంచంగా అనిపించదు. సుఖసాధనాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటికీ ఆధారం ఏమిటి? లైట్ (కరెంట్). స్వయం రచయిత కూడా లైట్. ఆత్మ మరియు పరమాత్మల లైట్ (ప్రకాశం) అవినాశి. ప్రకృతికి కూడా ఆధారం లైట్ కానీ ఆ లైట్ అవినాశి కాదు. కనుక ఆట అంతా బిందువు మరియు లైట్ ఆధారంగా ఉంది. ఈ స్మృతిచిహ్న రోజుని విశేషంగా నిరాకారరూపానికి జరుపుతారు. కానీ మీరెలా జరుపుకుంటారు? విశేషాత్మలైన మీరు జరుపుకునేది కూడా విశేషంగా. డైరెక్ట్ త్రిమూర్తి శివతండ్రితో సాకారరూపంలో పుట్టినరోజు జరుపుకునే పదమాపద భాగ్యవాన్ ఆత్మలం అని ఎప్పుడైనా ఆలోచించారా? ఎప్పుడూ కలలో కూడా సంకల్పం చేయలేదు. ప్రపంచంవారు స్మృతిచిహ్న చిత్రంతో జయంతి జరుపుకుంటారు కానీ మీరు బాబాని చైతన్యంగా అవతరింపచేసి జరుపుకుంటున్నారు. మరయితే శక్తిశాలి ఎవరు అయ్యారు? బాబాయా లేక మీరా? బాబా అంటారు - మొదట మీరు. ఒకవేళ పిల్లలు లేకపోతే బాబా వచ్చి ఏం చేస్తారు! అందువలనే మొదట పిల్లలకు బాబా శుభాకాంక్షలు ఇస్తున్నారు, మనస్పూర్వక ప్రేమతో కూడిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాబాని హృదయంలో ప్రత్యక్షం చేసారు కనుక హృదయంతో బాబాని ప్రత్యక్షం చేసిన దానికి శుభాకాంక్షలు. వెనువెంట విశ్వంలో సర్వాత్మల పట్ల దయాహృదయంతో, విశ్వకళ్యాణకారి శుభభావన, శుభకామనతో విశ్వం ముందు బాబాని ప్రత్యక్షం చేసే సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలకు శుభాకాంక్షలు.

బాప్‌దాదా పిల్లలందరి ఉత్సాహం యొక్క ఉత్సవాన్ని చూస్తున్నారు. సేవ చేయటం అంటే ఉత్సాహంతో ఉత్సవం జరుపుకోవటం. ఎంత పెద్ద బేహద్‌సేవ చేస్తారో అంత బేహద్ ఉత్సవం జరుపుకుంటున్నట్లు. సేవ యొక్క అర్థం ఏమిటి? సేవ ఎందుకు చేస్తున్నారు? బాబా యొక్క

Created by Universal Document Converter

పరిచయం ద్వారా ఆత్మలలో ఉత్సాహం పెంచడానికి సేవ చేస్తున్నారు. సేవా ప్లాన్స్ తయారుచేస్తున్నప్పుడు ఉత్సాహం ఉంటుంది కదా - వంచిత ఆత్మలకు త్వరత్వరగా బాబా నుండి వారసత్వం ఇప్పించాలి, ఆత్మలకు సంతోషం యొక్క మెరుపు అనుభవం చేయించాలి అని. ఇప్పుడు ఏ ఆత్మను చూస్తున్నా, వారు ఈ ప్రపంచంలో ఎంత పెద్దవారైనా కానీ ప్రతి ఆత్మను చూస్తూనే మొదట ఏమి సంకల్పం వస్తుంది? వీరు ప్రధానమంత్రి, వీరు రాజు అని చూస్తారా లేక ఆత్మను కలుసుకుంటున్నారా, ఆత్మను చూస్తున్నారా? ఈ ఆత్మ కూడా బాబా నుండి ప్రాప్తి యొక్క దోసిలి తీసుకోవాలి అనే శుభభావన వస్తుంది కదా! అదే సంకల్పంతో కలుస్తారు కదా! ఎప్పుడైతే ఈ శుభభావన ఉత్పన్నం అవుతుందో అప్పుడే మీ శుభభావనకు ఫలంగా ఆ ఆత్మకు అనుభవం చేసుకునే బలం లభిస్తుంది. శుభభావన మీది కానీ మీ యొక్క భావనకు ఫలంగా వారికి బలం లభిస్తుంది. ఎందుకంటే శ్రేష్టాత్మలైన మీ శుభభావన యొక్క సంకల్పంలో చాలా శక్తి ఉంది. ఒక్కొక్క శ్రేష్టాత్మ యొక్క ఒక్కొక్క శుభసంకల్పం ద్వారా వాయుమండలం యొక్క సృష్టి రచింపబడుతుంది.

సంకల్పం ద్వారా సృష్టి అంటారు కదా! కనుక శుభభావన యొక్క శుభసంకల్పం నలువైపుల ఉన్న వాతావరణాన్ని అంటే సృష్టిని మార్చేస్తుంది. అందువలన వచ్చే ఆత్మలకు చాలా మంచిమంచి అనుభవాలు అవుతాయి, అతీత ప్రపంచంగా అనుభవం అవుతుంది. మీ శుభ సంకల్పం యొక్క భావనకు ఫలంగా వారు కొద్దిసమయం కొరకు ఇది అతీతమైన మరియు ప్రియమైన స్థానం అని భావిస్తారు. అతీతమైన, ప్రియమైన ఫరిస్తా ఆత్మలు అని భావిస్తారు. ఎటువంటి ఆత్మ అయినా కానీ కొద్ది సమయానికి ఉత్సాహంలోకి వస్తారు. 1. సేవ యొక్క అర్థం ఏమయ్యింది? ఉత్సవం జరుపుకోవటం అంటే ఉత్సాహంలోకి తీసుకురావటం. ఏ స్థూలకార్యం చేస్తున్నా, వాణీ ద్వారా చేస్తున్నా, సంకల్పం ద్వారా చేస్తున్నా కానీ బ్రాహ్మణాత్మల యొక్క ప్రతి సెకను, ప్రతి కర్మ, ప్రతి మాట ఉత్సవం ఎందుకంటే ఉత్సాహంతో చేస్తున్నారు మరియు ఉత్సాహం ఇప్పిస్తున్నారు. ఈ స్మృతితో చేస్తే ఎప్పుడు కూడా అలసట ఉండదు, బరువుగా అనిపించదు, తల బరువు అవ్వదు, బలహీనంగా అవ్వరు. ఎవరికైనా అలసటగా లేక మనస్సు బలహీనంగా ఉంటే ఏం చేస్తారు? ఏదోక మనోరంజన స్థానానికి వెళ్ళిపోతారు. ఈరోజు తల బరువుగా ఉంది కనుక ఏదోక మనోరంజనం కావాలి అంటారు కదా! ఉత్సవం అంటే ఆనందంగా జరుపుకోవటం. తినండి, త్రాగండి, ఆనందంగా ఉండండి ఇదే ఉత్సవం. బ్రాహ్మణులకు ప్రతి ఘడియ ఉత్సవం, ప్రతి కర్మ ఉత్సవం. ఉత్సవం జరుపుకోవటంలో అలసట ఉంటుందా? మధువనంలో మనోరంజన ప్రోగ్రామ్స్ పెట్టినప్పుడు రాత్రి 11 గంటలైనా భలేగా కూర్చుని ఉంటారు. అదే 11 గంటల వరకు క్లాస్ ఉంటే సగం మంది నిద్రపోతారు. మనోరంజనం బావుంది అనిపిస్తుంది కదా? సేవ కూడా ఉత్సవం, ఈ విధితో సేవ చేయండి. స్వయం కూడా ఉత్సాహంలో ఉండండి, సేవ కూడా ఉత్సాహంగా చేయండి మరియు ఆత్మలలో కూడా ఉత్సాహాన్ని తీసుకురండి అప్పుడు ఏమౌతుంది? ఏ సేవ చేస్తున్నారో దాని ద్వారా ఇతరాత్మలకు కూడా ఉత్సాహం పెరుగుతూ ఉంటుంది. ఈవిధమైన ఉత్సాహం ఉందా? లేక కేవలం మధువనం వరకే ఉంటుందా? మరలా అక్కడికి వెళ్ళిన తర్వాత పరిస్థితులు కనిపిస్తాయా? ఉత్సాహం ఎలాంటిదంటే దాని ముందు పరిస్థితులు కనిపించవు. ఉత్సాహం తక్కువ అయినప్పుడే పరిస్థితులు యుద్ధం చేస్తాయి. ఉత్సాహం ఉంటే పరిస్థితులు

Created by Universal Document Converter

యుద్ధం చేయవు, మీపై బలిహారం అయిపోతాయి. ఈరోజు ఉత్సవం జరుపుకునేటందుకు వచ్చారు కదా! శివజయంతిని ఉత్సవం అంటారు. ఉత్సవం జరుపుకునేటందుకు రాలేదు, 'ప్రతి ఘడియ ఉత్సవం' ఇది అండర్‌లైన్ చేసుకునేటందుకు వచ్చారు. 2. శరీరంలో శక్తి లేకపోయినా లేదా ధనశక్తి తక్కువగా ఉన్నా మనస్సులో ఫీల్ అవుతూ ఉంటారు ఇది అవ్వదు అని కానీ ఉత్సాహం అనేది ఎటువంటిది అంటే మీలో ఉత్సాహం ఉంటే ఇతరులు కూడా ఉత్సాహంతో ముందుకు వచ్చి మీకు సహయోగి అయిపోతారు. ధనం లోటుగా ఉన్నా కానీ అక్కడక్కడ ఉత్సాహమే ధనాన్ని తీసుకువస్తుంది. ఉత్సాహమనేది అయస్కాంతం వలె ధనాన్ని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది, సహయోగులను, సఫలతను కూడా ఆకర్షించి తీసుకువస్తుంది. ధైర్యం, ఉత్సాహము ధూళిని కూడా ధనం చేసేస్తాయి అని భక్తిలో అంటారు కదా! అంటే అంత పరివర్తన జరుగుతుంది. ఉత్సాహం ఉంటే ఏ ఆత్మ యొక్క బలహీన సంస్కారం యొక్క ప్రభావం కూడా పడదు, మీ ప్రభావం వారిపై పడుతుంది.వారి ప్రభావం మీ పైకి రాదు. సంకల్పంలో కూడా జరగనిది సహజంగా సాకారం అయిపోతుంది. సేవాధారులందరికీ బాప్‌దాదా ఇచ్చే గ్యారంటీ వరదానం. అర్థమైందా!

మంచి సంలగ్నతతో సేవా ప్లాన్స్ తయారుచేస్తున్నారు, బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. సంస్కారాలను కలుపుకోవటం అంటే సంపూర్ణతను సమీపంగా తీసుకురావటం మరియు సమయాన్ని సమీపంగా తీసుకురావటం. బాప్‌దాదా కూడా చూస్తున్నారు - సంస్కారాల మిలన నృత్యం బాగా చేస్తున్నారు. మంచి సువాసన వస్తుంది.కనుక సదా ఏవిధంగా ఉండాలి? ఉత్సవం జరుపుకోవాలి, ఉత్సాహంలో ఉండాలి. స్వయం చేయలేకపోయినా కానీ ఇతరులకు ఉత్సాహాన్ని ఇవ్వండి అప్పుడు ఇతరుల ఉత్సాహం మీలో కూడా ఉత్సాహాన్ని తీసుకువస్తుంది. నిమిత్తమైన పెద్దవాళ్ళు ఇదే పని చేస్తారు కదా! ఇతరులకు ఉత్సాహాన్ని ఇవ్వటం అంటే స్వయాన్ని ఉత్సాహంలోకి తీ కలుగచేయండి అప్పుడు మీలో కూడా మిగిలిన రెండు అణాల ఉత్సాహం పెరుగుతుంది. బ్రహ్మాబాబాలో ఏ విశేషత ఉండేది? బొగ్గులు మోయవలసి వచ్చినా కానీ ఉత్సాహంతో, మనోరంజనంగా మోసేవారు. పాండవులందరు ఏం చేస్తారు? సదా ఉత్సాహంలో ఉంటారు కదా! ఉత్సాహాన్ని ఎప్పుడు వదలకూడదు. ఇప్పటి మీ ఉత్సాహమే మీ జడచిత్రాలలో సదా నవ్వుతూ ఉండే ముఖాన్ని చూపించారు. సదా శక్తిశాలి ముఖాన్ని చూపించారు. భక్తులు ఏ కార్యం ప్రారంభిస్తున్నా కానీ మొదట మీ జడచిత్రాల ముందుకు వెళ్ళి ఉత్సాహాన్ని, ధైర్యాన్ని తీసుకుని తర్వాత కార్యాన్ని ప్రారంభిస్తారు. జడచిత్రాల ద్వారా కూడా ఇతరులకు ఉత్సాహాన్ని, ధైర్యాన్ని ఇచ్చే ఉత్సాహవంత ఆత్మలు మీరు. పాండవుల మహావీరుని చిత్రం ఎంత ప్రసిద్ధమైనది! బలహీనులు శక్తిని పొందేటందుకు మహావీరుని వద్దకు వస్తారు.

**నలువైపుల ఉన్న అతి శ్రేష్టభాగ్యవాన్ పిల్లలందరికీ, సదా జ్యోతిర్బిందు బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉత్సాహ, ఉల్లాసాలో ఉండేవారికి, సదా హృదయంలో బాబా యొక్క ప్రత్యక్షతా జెండా ఎగురవేసేవారికి, సదా విశ్వంలో బాబా యొక్క ప్రత్యక్షతా జెండా ఎగురవేసేవారికి, వజ్రతుల్య బాబా యొక్క జయంతి మరియు పిల్లల జయంతి యొక్క శుభాకాంక్షలు.సదా శుభాకాంక్షలతో ఎగిరేవారు సదా ఎగురుతూ ఉంటారు. అటువంటి ఉత్సాహంలో ఉండేవారికి, ప్రతి సమయం ఉత్సవం జరుపుకునేవారికి సర్వులకు ఉత్సాహాన్ని ఇచ్చేవారికి, మహాన్ శక్తిశాలి ఆత్మలకు, త్రిమూర్తి శివతండ్రి యొక్క ప్రియస్మృతులు, శుభాకాంక్షలు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బ్రాహ్మణజీవితం యొక్క పునాది - దివ్యబుద్ధి మరియు ఆత్మికదృష్టి ....౧-౩-౨౦

**అవ్యక్తబాప్‌దాదా తన పిల్లలతో అన్నారు –**

ఈరోజు దివ్యబుద్ధి విధాత మరియు ఆత్మికదృష్టి దాత అయిన బాప్‌దాదా, దివ్యబుద్ధి పొందిన నలువైపుల ఉన్న పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బ్రాహ్మణ బిడ్డకి బ్రాహ్మణ జన్మతోనే ఈ రెండు వరదానాలు లభించాయి. దివ్యబుద్ధి మరియు ఆత్మికదృష్టి అనేవి జన్మసిద్ధఅధికార రూపంలో అందరికీ లభించాయి. ఈ వరదానం బ్రాహ్మణజీవితానికి పునాది. ఈ రెండు ప్రాప్తులనే జీవితపరివర్తన లేక మరజీవజన్మ, బ్రాహ్మణజన్మ అని అంటారు. గడిచిపోయిన జీవితం మరియు వర్తమాన బ్రాహ్మణజన్మ ఈ రెండింటికి తేడా విశేషంగా ఈ రెండు విషయాలే. సంగమయుగీ పురుషార్ధీల నెంబర్ ఈ రెండింటి ఆధారంగా తయారవుతుంది. ప్రతి సంకల్పంలో, మాటలో, కర్మలో ఎవరు ఎంత ఈ రెండు విషయాలను ఉపయోగిస్తారో అంత ముందు నెంబరు తీసుకుంటారు. ఆత్మిక దృష్టి, దృష్టి ద్వారా వృత్తి, కృతి స్వతహాగానే మారిపోతాయి. దివ్యబుద్ధి ద్వారా స్వయం పట్ల, సేవ పట్ల, బ్రాహ్మణ పరివారం యొక్క సంబంధసంపర్కాల పట్ల సదా మరియు స్వతహాగా ప్రతి విషయంలో నిర్ణయం యదార్ధంగా ఉంటుంది మరియు ఎక్కడ దివ్యబుద్ధి ద్వారా యదార్ధ నిర్ణయం జరుగుతుందో ఆ నిర్ణయం ఆధారంగానే స్వయం, సేవ, సంబంధసంపర్కాలు యదార్ధ శక్తిశాలిగా అవుతాయి. ముఖ్య విషయం – దృష్టి మరియు బుద్ధి.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి దివ్యబుద్ధిని పరిశీలిస్తున్నారు. 1. దివ్యబుద్ధి యొక్క మొదటి పరిశీలన – వారు సదా బాబాని, స్వయాన్ని, మరియు ప్రతి బ్రాహ్మణాత్మను ఎవరు ఎలా ఉన్నారో అలా తెలుసుకుని ఆ రూపంలో బాబా నుండి ఎంత కావాలంటే అంత అధికారం సదా పొందుతూ ఉంటారు. బాబా ఎలా తయారుచేసారో, సేవకి నిమిత్తం చేశారో, బ్రాహ్మణజీవితంలో బాబా ఏవైతే విశేషతలు లేక దివ్యగుణాలు ఇచ్చారో, ఏవిధంగా నిమిత్తంగా చేశారో అలా తమని తాము గ్రహించి దాని అనుసారంగా స్వయాన్ని ముందుకి నడిపించుకుంటూ ఉంటారు. వెనువెంట ప్రతి బ్రాహ్మణాత్మతో, ఏ ఆత్మలో ఏ విశేషత ఉందో, ఏ గుణం ఉందో, ఏ సేవకు యోగ్యమో, పురుషార్ధంలో ఏ వేగంతో నడుస్తుందో, ఎవరు ఎలా ఉన్నారో తెలుసుకుని ఆ ఆత్మ యొక్క సంపర్కంలోకి రావాలి మరియు ముందుకి తీసుకువెళ్ళాలి. దీనినే బాబాని, స్వయాన్ని మరియు బ్రాహ్మణాత్మలను ఎవరు, ఎలా ఉన్నారో అలా తెలుసుకుని ముందుకు తీసుకువెళ్ళడం అని అంటారు. ఇది దివ్యబుద్ధి యొక్క మొదటి గుర్తు.

2. దివ్యబుద్ధి అంటే పవిత్రహంస యొక్క బుద్ధి. హంస అంటే స్వచ్ఛత, పాలు మరియు నీరుని, రాళ్ళు మరియు రత్నాలను గుర్తించి రత్నాలను గ్రహిస్తుంది. ఇవి రాళ్ళు, ఇవి రత్నాలు అని తెలుసు కానీ రాళ్ళను ధారణ చేయదు. అందువలనే పవిత్రహంస, సంగమయుగీ జ్ఞానస్వరూప విద్యాదేవీ అయిన సరస్వతికి వాహనం. మీరందరు జ్ఞాన స్వరూపులు అందువలన విద్యాపతి లేదా విద్యాదేవీలు. హంస వాహనం దివ్యబుద్ధికి గుర్తు. బ్రాహ్మణులైన మీరందరు దివ్యబుద్ధి ద్వారా మూడు లోకాలను విహరిస్తున్నారు; బుద్ధిని కూడా వాహనం అంటారు. దివ్యబుద్ధి అనే ఈ వాహనం అన్ని వాహనాలకంటే వేగవంతమైనది. ఎందుకంటే బుద్ధిబలం ద్వారానే బాబా నుండి

Created by Universal Document Converter

సర్వశక్తులను గ్రహించగలరు. అందువలనే బుద్ధిబలం అని అంటారు. ఎలా అయితే విజ్ఞానబలం అని అంటారు, విజ్ఞానబలం ఎన్నో హద్దులోని అద్భుతాలు చూపిస్తుంది. మానవులు అసంభవం అనుకున్న ఎన్నో విషయాలను సంభవం చేసి చూపిస్తుంది కానీ ఇది వినాశిబలం. విజ్ఞానమనేది బుద్ధిబలమే కానీ దివ్యబుద్ధిబలం కాదు, ప్రాపంచిక బుద్ధి బలం. అందువలనే ఈ ప్రపంచం గురించి మరియు ప్రకృతి గురించి ఆలోచించగలరు మరియు చేయగలరు. దివ్యబుద్ధిబలం మాష్టర్ సర్వశక్తివంతులుగా చేస్తుంది. పరమాత్మ యొక్క గుర్తింపు, పరమాత్మ కలయిక, పరమాత్మ ప్రాప్తి యొక్క అనుభూతి చేయిస్తుంది. దివ్యబుద్ధి ఏది కావాలంటే అది, ఎలా కావాలంటే అలా అసంభవాన్ని సంభవం చేస్తుంది. దివ్యబుద్ధి ద్వారా ప్రతి కర్మలో పరమాత్మ యొక్క పవిత్ర ప్రేరణ అనుభవమై ప్రతి కర్మలో సఫలతను అనుభవం చేయిస్తుంది. దివ్యబుద్ధి మాయ యుద్ధాన్ని ఓడిస్తుంది. ఎక్కడైతే పరమాత్మ ప్రేరణ, పవిత్ర ప్రేరణ ఉంటాయో, కల్తీ ఉండదో, అక్కడ మాయ యొక్క ప్రేరణ లేదా మాయా యుద్ధం అనేది అసంభవం. మాయ రావటం అనేది వదిలేయండి కనీసం తాకనైనా తాకలేదు. దివ్యబుద్ధి ముందు మాయ ఉండలేదు, సఫలతా వరమాల అయిపోతుంది. ఎలా అయితే ద్వాపరయుగీ రజోగుణి ఋషి-ముని ఆత్మలు సింహాన్ని కూడా తమ శక్తితో శాంతి చేసేసేవారు కదా! ఆ సింహం వారికి తోడు అయిపోయేది, వాహనం అయిపోయేది, ఆటబొమ్మగా పరివర్తన అయిపోయేది కానీ మీరు సతోప్రధానులు, మాష్టర్ సర్వశక్తివంతులు, దివ్యబుద్ధి వరదానీలు అటువంటి వారి ముందు మాయా శత్రువు పరివర్తన అవ్వలేదా! దివ్యబుద్ధి బలం అతి శ్రేష్టబలం. కేవలం దానిని ఉపయోగించండి. ఎటువంటి సమయమో అటువంటి విధితో ఉపయోగిస్తే సర్వసిద్ధులు మీ అరిచేతిలో ఉంటాయి. సిద్ధి అనేది గొప్పవిషయమేమీ కాదు, కేవలం దివ్యబుద్ధి యొక్క స్వచ్ఛత ఉండాలి. ఈనాటి గారడీ వారు చేతి యొక్క స్వచ్ఛతను చూపిస్తారు ఈ దివ్యబుద్ధి యొక్క స్వచ్ఛత దీని ద్వారా సర్వసిద్ధులు అరచేతిలోకి వచ్చేస్తాయి. బ్రాహ్మణాత్మలైన మీరందరు సర్వసిద్ధులు పొందారు కానీ అవి దివ్యసిద్ధులు, సాధారణమైనవి కాదు. మీరు సిద్ధిస్వరూపంగా అయ్యారు కనుకనే భక్తులు మీ నుండి సిద్ధిని అడిగేటందుకు వస్తారు. దివ్యబుద్ధి యొక్క అద్భుతం ఏమిటో అర్థమైందా! దివ్యబుద్ధి యొక్క అద్భుతం గురించి స్పష్టం అయ్యింది కదా! కానీ ఈరోజు ఏమి చూసారు? ఏమి చూసి ఉంటారు? టీచర్స్ చెప్పండి?

టీచర్స్ బాబా సమానంగా మాస్టర్ శిక్షకులు అయిపోయారు కదా! టీచర్ అంటే ప్రతి సంకల్పం, మాట మరియు ప్రతి సెకను సేవలో ఉపస్థితులై ఉండేవారు, అటువంటి సేవాధారినే బాప్‌దాదా, టీచర్ అని అంటారు. ప్రతి సమయం వాణీ ద్వారా అయితే సేవ చేయలేరు, అలసిపోతారు కదా! కానీ మీ ముఖకవళికల ద్వారా ప్రతి సమయం సేవ చేయగలరు, దీనిలో అలసిపోయే విషయమే లేదు. ఇది అయితే చేయగలరు కదా టీచర్స్! మాట్లాడే సేవ అయితే శక్తిననుసరించి మరియు సమయప్రమాణంగానే చేస్తారు కానీ ఫరిస్తాస్థితి యొక్క ముఖకవళికలు ఉండాలి. 3. సంగమయుగం యొక్క భవిష్య రూపం -ఫరిస్తా. ఆ రూపం ముఖకవళికలలో కనిపించాలి అప్పుడు సేవ ఎంత బాగా జరుగుతుంది! జడచిత్రాలు ముఖకవళికల ద్వారా అంతిమజన్మ వరకు సేవ చేస్తున్నాయి; మరి చైతన్య శ్రేష్టాత్మలైన మీరు మీ ముఖకవళికల ద్వారా సేవ సహజంగా చేయగలరు. మీ ముఖకవళికలలో సదా సుఖం, శాంతి, సంతోషాల మెరుపు ఉంటే... మీ ముఖకవళికల ద్వారా

Created by Universal Document Converter

ఎటువంటి దు:ఖీ, అలజడిలో ఉన్న ఆత్మ అయినా కానీ భవిష్యత్తుని శ్రేష్టంగా తయారుచేసుకోగలదు. ఇటువంటి అనుభవం ఉంది కదా! అమృతవేళ మీ ముఖకవళికలను పరిశీలించుకోండి. ఎలా అయితే శరీర ముఖకవళికలను పరిశీలన చేసుకుంటారు కదా అదేవిధంగా ఫరిస్తా ముఖకవళికలలో సంతోషం, శాంతి, సుఖం యొక్క అలంకరణ సరిగ్గా ఉందా? అని పరిశీలన చేసుకుంటే స్వతహాగా మరియు సహజంగా సేవ జరుగుతుంది. టీచర్స్‌కు సహజమనిపిస్తుంది కదా? ఈ సేవ అయితే 12 గంటలు చేయవచ్చు. వాణీ ద్వారా అయితే 2-4 గంటలే చేయగలరు. ప్లానింగ్ చేసే పని, ఉపన్యాసం చెప్పే పని చేస్తే అలసిపోతారు దీనిలో అలసిపోయే విషయమే లేదు. స్వత:సిద్ధమైనది కదా! అందరు అనుభవీలే కానీ...

బాప్‌దాదా చూసారు - విదేశాలలో కుక్కలను, పిల్లులను ఎక్కువగా పెంచుతారు. అటువంటి బొమ్మలే ఇక్కడికి కూడా తీసుకువస్తారు. అనుభవం మంచిగా చేసుకుంటున్నారు కానీ అప్పుడప్పుడు కుక్క వచ్చేస్తుంది, అప్పుడప్పుడు ఏదో పిల్లి వచ్చేస్తుంది. వాటిని పంపేయడానికి సమయాన్ని ఉపయోగిస్తున్నారు కానీ ఈరోజు చెప్పాను కదా - మాయ మీకు సఫలతామాల అయిపోతుంది అని. నిమిత్త సేవాధారులందరి మెడలో మాల ఉన్నాయి, సఫలతామాల. లేక అప్పుడప్పుడు మెడలో మాల ఉన్నప్పటికీ కనిపించడంలేదా? సఫలత లభించాలి అని బయట వెతుకుతూ ఉంటారు. రాణీ కథ చెప్తారు కదా - మెడలో హారం పెట్టుకుని ఊరంతా వెతికినట్లు. అలా చేయటంలేదు కదా! సఫలత అనేది ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క అధికారం. టీచర్స్ అందరు సఫలతామూర్తులు కదా? పురుషార్థిమూర్తులు, శ్రమమూర్తులు కాదు కదా? పురుషార్ధం కూడా సహజంగా ఉండాలి, శ్రమగా కాదు. యదార్ధ పురుషార్ధం యొక్క పరిభాష - సహజ ధ్యాస కలిగి ఉండటం. ధ్యాస పెట్టుకోవాలి కదా అని కొందరు అంటారు కానీ ధ్యాస అనేది ఒత్తిడిలోకి మారిపోతుంది, దీనిని గుర్తించలేరు. స్వతహాధ్యాస కలిగి ఉండేవారే యదార్ధపురుషార్థి. టీచర్స్ అంటే బాప్‌దాదాకి ఇష్టం కనుక శ్రమ చేయనివ్వడంలేదు. మనస్సు యొక్క ప్రేమ ఇలాగే ఉంటుంది కదా! ఇంకా ఏమేమి చూశానో మరలా మరోసారి చెప్తాను, కొంచెం కొంచెం చెప్తాను. అందరికీ లోపల తమ చిత్రం అయితే కనిపిస్తుంది. దేశవిదేశాలలో సేవ ఆర్భాటంగా చేస్తున్నారు. భారతదేశం యొక్క కాన్ఫరెన్స్ కూడా చాలా మంచిగా సఫలం అయ్యింది. సఫలతకు గుర్తు - సఫలత అనే సువాసన ద్వారా వచ్చినటువంటి ఆత్మలు తమ ఉత్సాహఉల్లాసాలతో సంఖ్యలో ముందుకు వెళ్తున్నారు. అందరిలో చూడాలి, వినాలి, పొందాలి అనే కోరిక పెరుగుతుంది ఇది మంచి గుర్తు. సంఖ్య తక్కువగా ఉంటారేమో అని అనుకోకండి. మంచిగా చేస్తే వారికి కూడా ఆసక్తి పెరుగుతుంది, సంఖ్య కూడా పెరుగుతుంది. విదేశాల రిట్రీట్‌లో లేదా కాన్ఫరెన్స్ రెండింటి ఫలితం రోజురోజుకి చాలా మంచిగా కనిపిస్తుంది. అన్నింటికంటే మంచి ఫలితం ఏమిటంటే - మొదట్లో బ్రహ్మాకుమారీల పేరు చెప్తే ఎవరు వచ్చేవారు కాదు కానీ ఇప్పుడు డైరెక్ట్ బ్రహ్మాకుమారీల ఆశ్రమంలోనే రిట్రీట్ చేయడానికి వెళ్తున్నాము, రాజయోగానికి వెళ్తున్నాము అని భావిస్తున్నారు అంటే పరదా నుండి బయటికి వచ్చేసారు, ముసుగు తొలగిపోయింది. మధువననివాసిలు లేదా సేవాధారులందరు భారతదేశం యొక్క అనేకస్థానాల నుండి వచ్చిసేవ చేసారు, మధువననివాసీయులు మరియు నలువైపుల నుండి వచ్చిన సేవాధారులందరు స్నేహంతో, విషయాలను చూడకుండా, విశ్రాంతిని చూడకుండా చాలా మంచి అలసిపోని సేవ చేసారు. అందువలన బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి

Created by Universal Document Converter

అలసిపోని సేవ యొక్క సఫలతను ప్రాప్తింప చేసుకునేటువంటి విశేష పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు, మనస్పూర్వక శుభాకాంక్షలను ఇస్తున్నారు. ధ్వని నలువైపులకి ప్రతిధ్వనిస్తుంది. మంచిది.

దివ్యబుద్ధి, ఆత్మికదృష్టి వరదాని ఆత్మలందరికీ, సదా బుద్ధిబలాన్ని సమయప్రమాణంగా, కర్తవ్యానుసారంగా ఉపయోగించే జ్ఞానస్వరూప ఆత్మలకు, సదా తమ ఫరిస్తా ముఖకవళికల ద్వారా అఖండసేవ చేసేటువంటి స్వతహా, సహజ పురుషార్థి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరిపాలన (రూలింగ్) మరియు నియంత్రణా (కంట్రోలింగ్) శక్తి ద్వారా స్వరాజ్యం యొక్క ప్రాప్తి .... 7-3-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు పిల్లల స్నేహి అయిన బాప్‌దాదా ప్రతి బిడ్డలో విశేషంగా రెండు విషయాలను పరిశీలిస్తున్నారు. పిల్లలను సంపన్నంగా మరియు సంపూర్ణంగా తయారుచేయటమే స్నేహం యొక్క ప్రత్యక్షస్వరూపం. ప్రతి ఒక్కరిలో పరిపాలనాశక్తి మరియు నియంత్రణా శక్తి ఎంత వరకు వచ్చాయి అని ఈరోజు చూస్తున్నారు. ఎలా అయితే ఆత్మ యొక్క స్థూల కర్మేంద్రియాలు ఆత్మ యొక్క నియంత్రణ అనుసారంగా నడుస్తున్నాయి; ఎప్పుడు, ఎలా, ఎక్కడ కావాలంటే అక్కడ ఆవిధంగా నడిపించగలరు మరియు నడిపిస్తూ ఉన్నారు. స్థూలకర్మేంద్రియాలపై రాజ్యం అంటే వాటిని నడిపించగల పరిపాలనాశక్తి ఉంది,నియంత్రణాశక్తి కూడా ఉంది. కాళ్ళుచేతులు ఎలా అయితే స్థూలశక్తులో అలాగే మనస్సు - బుద్ధి - సంస్కారాలు ఆత్మ యొక్క సూక్ష్మశక్తులు. సూక్ష్మశక్తులను కంట్రోల్ చేసే శక్తి అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలను ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే, ఎక్కడ కావాలంటే అక్కడ, ఎంత సమయం కావాలంటే అంత సమయం ఉపయోగించగలగాలి; అటువంటి పరిపాలనాశక్తి మరియు నియంత్రణా శక్తి వచ్చాయా? ఎందుకంటే ఈ బ్రాహ్మణజీవితంలో మాస్టర్ సర్వశక్తివంతులుగా అవుతున్నారు. ఈ సమయం యొక్క ప్రాప్తి కల్పమంతా రాజ్యరూపంలో మరియు పూజారి రూపంలో నడుస్తూ ఉంటుంది. అర్ధకల్పం విశ్వరాజ్యాన్ని ఎంతగా పొందుతారో; ఎంత శక్తిశాలి రాజ్యపదవి లేదా పూజ్యపదవి లభిస్తుందో అంతగానే భక్తిమార్గంలో కూడా శ్రేష్టపూజారిగా అవుతారు. భక్తిలో కూడా శ్రేష్టాత్మలకు మనస్సు, బుద్ధి, సంస్కారాలపై అదుపు ఉంటుంది. భక్తులలో కూడా నెంబరువారీగా శక్తిశాలి భక్తులుగా అవుతారు. అనగా ఏ ఇష్టదేవతను పూజించాలని అనుకుంటున్నారో, ఎంత సమయం చేయాలనుకుంటున్నారో, ఏ విధితో చేయాలనుకుంటున్నారో ఆవిధంగా భక్తికి ఫలం లభిస్తుంది. భక్తికి ఫలం, భక్తి యొక్క విధిని అనుసరించి సంతుష్టత, ఏకాగ్రత, శక్తి మరియు సంతోషం రూపంలో లభిస్తుంది. కానీ రాజ్యపదవి మరియు భక్తి యొక్క ప్రాప్తికి ఆధారం - ఈ బ్రాహ్మణజన్మ. ఈ సంగమయుగం యొక్క చిన్న జన్మయే కల్పమంతటిలో అన్ని జన్మలకు ఆధారం. రాజ్యం

Created by Universal Document Converter

చేయటంలో ఎలా విశేషంగా అవుతారో ఆవిధంగానే విశేషమైన భక్తులుగా కూడా అవుతారు, సాధారణ భక్తులుగా కాదు. భక్తిమాలలో భక్తులు వేరు కానీ మీరు, మీకు మీరే పూజ్యులు, మీరే పూజారి ఆత్మలు కనుక మీరు విశేష భక్తులు. ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క మూలాధార జన్మను చూస్తున్నారు. ఆది నుండి ఇప్పటివరకు బ్రాహ్మణజీవితంలో పరిపాలనాశక్తి మరియు నియంత్రణాశక్తి సదా ఎంత వరకు ఉన్నాయి మరియు ఎంత శాతంలో ఉన్నాయి! దీనిలో కూడా మొదట మీ సూక్ష్మశక్తుల యొక్క ఫలితం పరిశీలన చేసుకోండి. ఫలితంలో ఏమి కనిపిస్తుంది?

1. మనస్సు, బుద్ధి, సంస్కారం ఈ మూడు శక్తులపై అదుపు ఉంచుకునేవారినే స్వరాజ్యాధికారి అంటారు. ఈ సూక్ష్మశక్తులే, స్థూల కర్మేంద్రియాలను నిగ్రహం మరియు నియమంలో నడిపిస్తాయి. ఫలితం ఏమి చూసారు? ఎప్పుడు, ఎక్కడ మరియు ఎలా – ఈ మూడు విషయాలలో ఇప్పుడు శక్తిననుసరించి ఉన్నారు. సర్వశక్తివంతంగా లేరు, శక్తిననుసరించి ఉన్నారు. దీనినే డబల్‌విదేశీయులు తమ భాషలో సమ్‌తింగ్ మాటను ఎక్కువగా ఉపయోగిస్తారు. మరి అటువంటి వారిని సర్వశక్తివంతులు అని అంటారా? శక్తివంతులే కానీ సర్వశక్తివంతులు కాదు. వాస్తవానికి దీనినే బ్రాహ్మణ జీవితానికి పునాది అంటారు. ఎవరికి ఎంత స్వయంపై రాజ్యం ఉంటుందో అంటే స్వయాన్ని నడిపించుకునే మరియు సర్వులను నడిపించే విధి వస్తుందో వారే ముందు నెంబర్ తీసుకుంటారు. ఒకవేళ ఈ పునాదిలో శక్తిననుసరించి ఉంటే నెంబర్ స్వతహాగానే వెనక్కి వెళ్ళిపోతుంది. ఎవరికి స్వయాన్ని నడిపించుకోవటం మరియు నడవడం వస్తుందో వారు ఇతరులను కూడా స్వతహాగానే నడిపించగలరు అంటే సంభాళనాశక్తి (హ్యాండ్‌లింగ్ పవర్) వస్తుంది. కేవలం ఇతరులను సంభాళించేటందుకే సంభాళనాశక్తి అవసరం కాదు, ఎవరైతే తమ సూక్ష్మశక్తులను సంభాళించుకోగలరో వారే ఇతరులను సంభాళించగలరు. స్వయంపై నియంత్రణాశక్తి మరియు పరిపాలనాశక్తి, సర్వుల కొరకు యథార్థ సంభాళనాశక్తి అవుతుంది. అజ్ఞానీ ఆత్మలను సేవ ద్వారా సంభాళించండి లేదా బ్రాహ్మణపరివారంలో స్నేహసంపన్న, సంతుష్టతా సంపన్న వ్యవహారం చేయండి, రెండింటిలో సఫలులు అయిపోతారు. ఎందుకంటే కొంతమంది పిల్లలు బాబాని తెలుసుకోవటం, బాబా వారిగా అవ్వటం మరియు బాబా యొక్క ప్రేమను నిలుపుకోవటాన్ని చాలా సహజంగా అనుభవం చేసుకుంటున్నారు కానీ బ్రాహ్మణాత్మలందరితో నడవటంలో ఏదో విషయం (సమ్‌థింగ్) చెప్తారు. దీనికి కారణం ఏమిటి? బాబాతో నిలుపుకోవటం ఎందుకు సహజం అనిపిస్తుంది? ఎందుకంటే తెగిపోని హృదయపూర్వక ప్రేమ ఉంది. ప్రేమలో నిలుపుకోవటం సహజం అనిపిస్తుంది. ఎవరిపై ప్రేమ ఉంటుందో వారి శిక్షణ యొక్క సైగ కూడా ప్రియంగా అనిపిస్తుంది. వీరు చెప్పింది నా కళ్యాణం కోసమే చెప్పారు అని మనస్సుకి అనుభవం అవుతుంది. ఎందుకంటే వారి పట్ల హృదయంలో శ్రేష్టభావన ఉంటుంది మీకు ఎలాగైతే వారి పట్ల శ్రేష్టభావన ఉంటుందో అదేవిధంగా మీ శుభభావన యొక్క ఫలితం ఇతరుల ద్వారా కూడా ప్రాప్తిస్తుంది. నూతిలో అరిస్తే ఆ ధ్వని తిరిగి మనకే ప్రతిధ్వనిస్తుంది. బాబా పట్ల తెగిపోని అఖండితమైన, స్థిరమైన ప్రేమ ఏవిధంగా ఉంటుందో అదేవిధంగా బ్రాహ్మణాత్మలు నెంబర్‌వారీ అయినా కానీ అందరి పట్ల ఆత్మికప్రేమ తెగిపోకుండా, అఖండితంగా ఉందా? రకరకాల నడవడిక, రకరకాల సంస్కారాలు చూసి ప్రేమను పెట్టుకుంటే అది తెగిపోనిది మరియు అఖండితం అవ్వదు. ఎవరో ఒక ఆత్మ యొక్క నడవడిక లేక సంస్కారం, చరిత్ర మీ పట్ల లేక ఇతరుల పట్ల మీ మనస్సుకి

Created by Universal Document Converter

ఇష్టం లేనట్లుగా ఉంటే ప్రేమ యొక్క శాతం తక్కువ అయిపోతుంది. కానీ శ్రేష్ఠఆత్మ యొక్క భావంతో కూడిన ఆత్మిక ప్రేమలో శాతం ఉండదు. 2. ఎటువంటి సంస్కారం ఉన్నా, నడవడిక ఉన్నా కానీ కల్పమంతటిలో బ్రాహ్మణాత్మలతో తెగిపోని సంబంధం ఉంటుంది ఎందుకంటే ఈశ్వరీయ పరివారం. బాబా ప్రతి ఆత్మని విశేషంగా ఎన్నుకొని ఈశ్వరీయ పరివారంలోకి తీసుకువచ్చారు. మీకు మీరుగా రాలేదు, బాబా తీసుకువచ్చారు. ఇలా బాబాని ఎదురుగా ఉంచుకోవటం ద్వారా ప్రతి ఆత్మతో ఆత్మిక, తెగిపోని ప్రేమ ఉంటుంది. ఏ ఆత్మ యొక్క ఏ విషయమైనా మీకు నచ్చకపోతేనే ప్రేమలో శాతం వస్తుంది; అటువంటి సమయంలో బుద్ధిలో ఏమి ఉంచుకోవాలంటే ఈ ఆత్మని బాబా ఇష్టపడ్డారు అంటే తప్పకుండా ఏదోక విశేషత ఉంటుంది. ఆది నుండి బాప్‌దాదా పిల్లలకు చెప్తూ ఉన్నారు - ఎవరిలో అయినా 36 గుణాలలో, 35 గుణాలు లేవు, కానీ ఒకటి అయినా విశేషగుణం ఉంటుంది అందుకే బాబా ఇష్టపడ్డారు అని. బాబా వారిలో ఉన్న 36 అవగుణాలు చూసారా లేక ఒక గుణమే చూసారా? ఏమి చూసారు? అన్నింటికంటే ఉన్నతోన్నత గుణం లేదా విశేషత ఏమిటంటే బాబాని గ్రహించేబుద్ధి, బాబా వారిగా అయ్యే ధైర్యం, బాబాతో ప్రేమ పెట్టుకునే విధి, కల్పమంతటిలో ధర్మపితలలో కూడా లేదు, రాజకీయనాయకులలో కూడా లేదు, ధనవంతులలో కూడా లేదు కానీ ఆ ఆత్మలో ఉంది. బాబా మిమ్మలందరినీ అడుగుతున్నారు - మీరు బాబా దగ్గరికి వచ్చేటప్పుడు గుణ సంపన్నంగా అయ్యే వచ్చారా? బాబా మీ బలహీనతలను చూసారా ఏమిటి? మీరు నావారు కనుక నావారిగా అయ్యారు మరియు సదా అవుతారు అని ధైర్యాన్ని పెంచారు కదా! మరయితే తండ్రిని అనుసరించాలి కదా! ఎవరినైనా విశేషాత్మగా భావించి చూస్తే, సంబంధ, సంపర్కంలోకి వస్తే, బాబాని ఎదురుగా ఉంచుకోవటం ద్వారా ఆ ఆత్మపై స్వతహాగానే ఆత్మికప్రేమ వస్తుంది. అప్పుడు బాబాకి స్నేహితో పాటు సర్వుల స్నేహి కూడా అయిపోతారు మరియు ఆత్మికస్నేహం ద్వారా సదా అందరి ద్వారా సద్భావన, సహయోగ భావన స్వతహాగానే మీకు ఆశీర్వాదాల రూపంలో లభిస్తాయి. దీనినే ఆత్మిక యదార్ధ శ్రేష్ఠ సంభాళన అని అంటారు.

బాప్‌దాదా ఈరోజు నవ్వుకుంటున్నారు. మూడు మాటల కారణంగా పిల్లల పరిపాలనాశక్తి మరియు నియంత్రణాశక్తి తక్కువ అయిపోతున్నాయి. ఆ మూడు మాటలు - 1.ఎందుకు (వై), 2.ఏమిటి (వాట్), 3.కావాలి (వాంట్); ఈ మూడు మాటలను సమాప్తి చేసి ఒక మాట మాట్లాడండి. ఎందుకు అనే మాట వస్తే ఓహో అనండి, ఏమిటి అనే మాట వచ్చినా ఓహో అనండి. ఓహో అనటం వస్తుంది కదా! ఓహో బాబా! ఓహో నేను! ఓహో డ్రామా!! కేవలం ఓహో అనే మాట అంటే ఈ మూడు మాటలు సమాప్తి అయిపోతాయి. బాప్‌దాదా ఏమి ఆట చూసారో ఆరోజు కూడా చెప్పాను కదా! మీరు ఆదిలోనే ఒక చిత్రం తయారుచేసారు; దానిలో చూపించారు - యోగి యోగం జోడిస్తూ ఉంటాడు, బుద్ధిని ఏకాగ్రం చేస్తూ ఉంటాడు, సమానత పెట్టుకుంటూ ఉంటాడు, సమానతకు గుర్తుగా త్రాసుని చూపించారు కానీ ఎంతగా బుద్ధిని సమానతలో ఉంచుతూ ఉంటాడో అంతగా ఏదోక కోతి వచ్చి కూర్చుంటుంది. ఈ మూడు విషయాలనే కోతులు వస్తుంటే సమానత ఏమౌతుంది? అలజడి అయిపోతుంది, సమానత ఉండదు. ఈ మూడు మాటలు సమానతను సమాప్తి చేసేస్తాయి, బుద్ధిని నాట్యం చేయిస్తాయి. కోతి విశ్రాంతిగా కూర్చోగలదా? ఏ పని లేకపోతే తోకనైనా ఊపుతూనే ఉంటుంది. అదేవిధంగా మనసులో కూడా సమానత లేని

Created by Universal Document Converter

కారణంగా ప్రతి అడుగులో బాబా ద్వారా ఏవైతే ఆశీర్వాదాలు లభిస్తాయో లేక ఆత్మిక స్నేహం కారణంగా ఆత్మికపరివారం ద్వారా ఏవైతే ఆశీర్వాదాలు లభిస్తాయో వాటి నుండి వంచితం అయిపోతారు. ఎలా అయితే బాబాతో సంబంధం పెట్టుకోవటం అవసరమో అదేవిధంగా ఈశ్వరీయ పరివారంతో సంబంధం పెట్టుకోవటం కూడా చాలా అవసరం. కల్పమంతా మొదటినెంబర్ ఆత్మ అయిన బ్రహ్మాబాబాతో మరియు ఈశ్వరీయ పరివారంతో సంబంధ, సంపర్కంలోకి రావాలి. బాబా అయితే నావాడు, నేను బాబావాడిని అని అనుకోకండి, ఇది కూడా పాస్‌విత్‌ఆనర్ అయ్యేవారి గుర్తు కాదు.ఎందుకంటే మీరు సన్యాసీ ఆత్మలు కాదు, ఋషి - ముని ఆత్మలు కాదు, వదిలేసేవారు కాదు కానీ విశ్వాత్మలకు తోడు అయ్యే ఆత్మలు. విశ్వానికి దూరంగా ఉండేవారు కాదు, విశ్వకళ్యాణకారులు. బ్రాహ్మణాత్మల విషయం వదిలేయండి, ప్రకృతిని కూడా పరివర్తన చేసే సహాయకారులు మీరు. పరివారం యొక్క అవినాశి ప్రేమ అనే దారం నుండి తొలగలేరు విజయీరత్నాలు ప్రేమ యొక్క దారం నుండి తొలగలేరు. అందువలనే ఎప్పుడు కూడా ఏ విషయంలోనైనా, ఏ స్థానంతోనైనా, ఏ సేవతోనైనా, ఏ సహయోగితోనైనా దూరంగా ఉండి నా స్థితిని మంచిగా చేసుకుని చూపిస్తాను అనే సంకల్పం చేయకండి. మేము వీరితో ఉండలేకపో తున్నాము, వారితో ఉంటాము, ఈ స్థానంలో ఉన్నతి జరగదు, వేరే స్థానంలో అవుతుంది, ఈ సేవలో విఘ్నాలు ఉన్నాయి, వేరే సేవ అయితే మంచిగా ఉంటుంది ఇవన్నీ దూరం చేసే విషయాలు. ఒకసారి మీరు దీనిని అలవాటు చేసుకుంటే ఆ అలవాటు మిమ్మల్ని ఎక్కడా స్థిరంగా ఉండనివ్వదు, బుద్ధిని ఏకాగ్రంగా ఉండనివ్వదు, ఎందుకంటే బుద్ధికి మారిపోవటం అలవాటు అయిపోయింది. ఇది కూడా బలహీనతగా లెక్కించబడుతుంది కానీ ఉన్నతిగా లెక్కించబడదు. కనుక సదా మీలో శుభాశలు పెట్టుకోండి, నిరాశావాదులుగా అవ్వకండి.

ఎలా అయితే బాబా ప్రతి బిడ్డపై శుభ ఆశలు పెట్టుకున్నారు, ఎలా ఉన్నా కానీ, చివరి నెంబర్ వారితో కూడా బాబా ఎప్పుడూ నిరాశ అవ్వలేదు, సదా ఆశే పెట్టుకున్నారు. కనుక మీరు కూడా మీతో మీరు, ఇతరులతో, సేవతో నిరాశ అవ్వకండి, మనస్సుని బలహీనం చేసుకోకండి, విశాల హృదయులు అవ్వండి, సదా పెద్ద హృదయం పెట్టుకోండి. ఏ బలహీన సంస్కారాన్ని ధారణ చేయకండి. మాయ రకరకాల రూపాలతో బలహీనంగా చేయడానికి ప్రయత్నిస్తుంది. కానీ మీరు మాయ యొక్క జ్ఞానసాగరులు కూడా కదా లేక సగం జ్ఞానమే ఉందా? ఇది కూడా గుర్తు పెట్టుకోండి - మాయ క్రొత్త క్రొత్త రూపాలలో వస్తుంది, పాత రూపంలో రాదు, వీరు నన్ను గ్రహించేస్తారు అని దానికి కూడా తెలుసు. విషయం అదే ఉంటుంది కానీ క్రొత్త రూపాన్ని ధరించి వస్తుంది. టీచర్స్ మాయ యొక్క జ్ఞానసాగరులేనా? కేవలం జ్ఞానమే కాదు కానీ జ్ఞానసాగరులేనా? బాబాని గ్రహించేశాం కదా అనుకోకండి, మాయను కూడా గ్రహించాలి. ఇప్పుడు బంధనలో బంధించబడ్డారా లేక కఠినంగా అనిపిస్తుందా? మధుర బంధనగా అనిపిస్తుందా లేక కొద్దిగా కష్టం అనిపిస్తుందా? ఇక్కడ చాలా చనిపోయి ఉండవలసి వస్తుంది, బాబా వారిగా అయ్యాము కనుక ఇది చేయాలి, అదిచేయాలి, ఎంత వరకు చేస్తాము... ఇలా ఆలోచిస్తున్నారా? ఇలా అని తెలిసుంటే అసలు రాకపోదుము... ఇటువంటి ఆలోచనలు నడుస్తున్నాయా? ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ ఏ కష్టం ఉండదు. మిడుత కూడా దీపానికి బలి అయిపోతుంది. శ్రేష్ఠాత్మలైన మీరు పరమాత్మ ప్రేమలో కష్టం అనుకోగలరా? దీపపుపురుగు బలి అయిపోతున్నప్పుడు మీరు అవ్వలేరా?

Created by Universal Document Converter

ప్రేమలో ఎప్పుడైతే శాతం వస్తుందో ఆ ఘడియలోనే కష్టం అనిపిస్తుంది. అందువలనే కొంచెం సమయం కష్టమనిపిస్తుంది. అసలు ఇది కష్టమే అయితే సదా కష్టం అనిపించాలి కానీ అప్పుడప్పుడే ఎందుకు కష్టం అనిపిస్తుంది? పరమాత్మ మరియు మీరు మధ్యలో ఏదోక విషయం వస్తుంది అందువలనే కష్టంగా అయిపోతుంది మరియు శాతంలో తేడా వస్తుంది. మధ్య నుండి ఆ విషయాన్ని తొలగించేస్తే మరలా సహజం అయిపోతుంది.

బాప్‌దాదా సదా అంటారు - టీచర్స్ అంటే సదా స్వయం ధైర్యంగా ఉండేవారు మరియు ఇతరులకు ధైర్యం ఇచ్చే నిమిత్తులు. లేకపోతే టీచర్ అయ్యింది ఎందుకు? టీచర్ అంటే విద్యార్ధులకు నిమిత్తులు. బలహీనులకు ధైర్యం ఇచ్చి ముందుకు తీసుకువెళ్ళే సేవకు నిమిత్తులు. సఫల టీచర్ యొక్క మొదటి గుర్తు - వారు ఎప్పుడు ధైర్యహీనం అవ్వరు. ఎవరైతే స్వయం ధైర్యంగా ఉంటారో వారు ఇతరులకు తప్పక ధైర్యాన్నిస్తారు. స్వయంలోనే ధైర్యం తక్కువైతే ఇతరులకు కూడా ఇవ్వలేరు.

**ధైర్యవంతులైన పిల్లలుగా అయ్యి బాబా యొక్క సహాయం యొక్క అధికారాన్ని అనుభవం చేసుకునే నలువైపుల ఉన్న ఆత్మలకు, సదా స్వరాజ్యం యొక్క శక్తులను సమయానుసారం ప్రయోగంలోకి తీసుకువచ్చేవారికి, సదా బాబా మరియు సర్వాత్మలతో తెగిపోని స్నేహం ఉంచుకునే వారికి, సదా ప్రతి కార్యంలో, సంబంధసంపర్కంలో ఓహో, ఓహో అనే పాట పాడేవారికి - ఈవిధమైన సర్వశక్తివంతులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంగమయుగంలో ఆత్మలతో పరమాత్మ యొక్క విచిత్ర కలయిక....13-3-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు అనేకసార్లు కలుసుకున్న గారాభ పిల్లలు మరలా వచ్చి కలుసుకున్నారు. బాబా కూడా ఆ గుర్తింపుతోనే పిల్లలను చూస్తున్నారు మరియు పిల్లలు కూడా అనేకసార్లు కలుసుకున్న స్మృతితోనే కలుసుకుంటున్నారు. ఆత్మ మరియు పరమాత్మ తండ్రి యొక్క విచిత్ర కలయిక ఇది. కల్పమంతటిలో ఏ ఆత్మ కూడా అనేకసార్లు కలుసుకున్న తర్వాత మరలా కలుసుకుంటున్నాం అనే స్మృతితో కలుసుకోదు. సమయానుసారం ధర్మపితలు వచ్చారు, తమ అనుచరులను పై నుండి క్రిందికి తీసుకువచ్చారు కానీ ధర్మపితలు కూడా అనేక కల్పాలు కలుసుకున్నాము మరలా కలుసుకుంటున్నాము అనే స్మృతితో కలుసుకోరు. ఈ స్పష్ట స్మృతితో పరమపితతో తప్ప ఇక ఏ ఆత్మలతో కలుసుకోలేరు. ఈ కల్పంలో మొదటిసారి కలుసుకుంటున్నా కానీ కలుసుకుంటూనే పాత స్మృతి, పాత గుర్తింపు ఆత్మలో సంస్కారరూపంలో రికార్డ్ అయ్యి ఉంది, అదే ప్రత్యక్షం అవుతుంది మరియు మనస్సు నుండి ఇదే స్మృతి యొక్క మాట వస్తుంది - ఈయనే మా ఆ తండ్రి అని. పిల్లలు అంటారు - నీవు నావాడివి అని, బాబా అంటారు - మీరు నా వారు అని. ఎప్పుడైతే నా వారు అనే సంకల్పం వచ్చిందో ఆ శక్తిశాలి స్మృతి ద్వారా, సంకల్పం ద్వారా క్రొత్త జీవితం

Created by Universal Document Converter

మరియు క్రొత్త ప్రపంచం లభించాయి. మరియు సదాకాలికంగా నా బాబా అనే స్మృతిస్వరూపంలో స్థిరం అయిపోయారు. స్మృతిస్వరూపంగా అయ్యారు ఆ స్మృతికి ఫలితంగా సమర్థస్వరూపంగా అయ్యారు. సమర్థస్వరూపులు అయిపోయారు కదా, బలహీనస్వరూపులు కాదు కదా? మరియు 1. ఎవరు ఎంత స్మృతిలో ఉంటారో అంతగా సమర్థతల అధికారం స్వతహాగానే లభిస్తుంది. ఎక్కడ స్మృతి ఉంటుందో అక్కడ సమర్థత ఉండనే ఉంటుంది. కొద్దిగా అయినా విస్మృతి ఉంటే అది వ్యర్థం. వ్యర్థ సంకల్పం, మాట, కర్మ ఏదైనా కావచ్చు. కనుక బాప్‌దాదా పిల్లలందరినీ ఏ దృష్టితో చూస్తున్నారంటే - ప్రతి బిడ్డ స్మృతిస్వరూపం నుండి సమర్థస్వరూపం అని. ఈనాటి వరకు కూడా భక్తుల ద్వారా మీ స్మరణ వింటున్నారు. మీరు "నా బాబా" అని స్మృతి చేస్తున్నారు, భక్తి ఆత్మలు కూడా మా ఇష్ట దేవీ, దేవతలు అని స్మృతి చేస్తున్నారు.ఎలా అయితే మీరు చాలా ప్రేమతో, హృదయంతో బాబాని జ్ఞాపకం చేశారో అదేవిధంగా భక్తాత్మలు కూడా ఇష్టఆత్మలైన మిమ్మల్ని హృదయంతో, చాలా ప్రేమతో జ్ఞాపకం చేస్తారు.బ్రాహ్మణాత్మలైన మీలో కూడా కొందరు హృదయపూర్వక స్నేహంతో, సంబంధంతో జ్ఞాపకం చేస్తారు మరియు రెండవవారు బుద్ధి ద్వారా, జ్ఞానం ఆధారంగా సంబంధాన్ని అనుభవం చేసుకోవడానికి మాటిమాటికి ప్రయత్నిస్తారు. ఎక్కడ హృదయపూర్వక స్నేహం మరియు అతిప్రియ సంబంధం, అతి సమీప సంబంధం ఉంటుందో అక్కడ స్మృతిని మర్చిపోవటం కష్టం. ఎక్కడైతే కేవలం జ్ఞానం ఆధారంగా సంబంధం ఉంటుంది కానీ మనస్సు యొక్క తెగిపోని స్నేహం ఉండదో అక్కడ స్మృతి అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు కష్టంగా ఉంటుంది. 2. ఎలా అయితే శరీరం యొక్క నరనరంలో రక్తం ఎలా అయితే ఉంటుందో అదేవిధంగా ఆత్మలో అడుగడుగు స్మృతి ఇమిడి ఉంటుంది. దీనినే మనస్ఫూర్వకమైన స్నేహసంపన్న నిరంతర స్మృతి అని అంటారు. భక్తాత్మలు బాబా గురించి చెప్తారు - ఎక్కడ చూసినా నీవే నీవు అని అదేవిధంగా బాబా సమాన స్నేహీ ఆత్మలను ఎవరు చూసినా కానీ వారి దృష్టిలో, మాటలో, కర్మలో పరమాత్మ తండ్రియే అనుభవం అవుతారు. వీరినే స్నేహి నుండి బాబా సమాన ఆత్మలు అని అంటారు. అందరు స్మృతిస్వరూపులే, అందరికీ సంబంధం కూడా ఉంది, అధికారం కూడా అందరికీ ఉంది. ఎందుకంటే తండ్రి మరియు పిల్లల సంబంధం అంటే పూర్తి అధికారం ఉన్న సంబంధం. అందరు 'నా బాబా' అని అంటున్నారు. నా చినాన్న, నా పెదనాన్న అని ఎవరు అనరు. అధికారంతో కూడిన సంబంధం కనుక సర్వప్రాప్తుల వారసత్వానికి అధికారులు. 53 సంవత్సరాలవారైనా, 6 నెలల వారైనా కానీ నా బాబా అనటం ద్వారా అధికారిగా అయిపోయారు. కానీ తేడా ఏమిటి? బాబా అధికారం అందరికీ ఒకే విధంగా ఇస్తున్నారు - ఎందుకంటే తరగని వారసత్వాన్నిచ్చే దాత. లక్షన్నర మందికి ఏమిటి, సర్వాత్మలు అధికారిగా అయినా అంతకంటే ఎక్కువ తరగని ఖజానా బాబా దగ్గర ఉంది. కనుక తక్కువ ఎందుకు ఇస్తారు? దాత అయిన బాబా ఇచ్చేది అందరికీ ఒకేవిధంగా కానీ తీసుకునేవారిలో తేడా ఉంది. కొంతమంది ప్రాప్తుల యొక్క వారసత్వాన్ని లేదా ఖజానాను సమయానుసారం స్వయం పట్ల లేక సేవ పట్ల కార్యంలో ఉపయోగించి దాని లాభాన్ని అనుభవం చేసుకుంటున్నారు. అందువలనే బాబా ఖజానాను తమ ఖజానాగా చేసుకుంటున్నారు అంటే తమలో ఇముడ్చుకుంటున్నారు అందువలన ప్రతి సమయం ఖజానాను ఉపయోగించే అనుభవంతో సంతోషం మరియు నషాలో ఉంటున్నారు. ఇది శుద్ధ నషా, వ్యతిరేకమైనది కాదు. మరియు

Created by Universal Document Converter

రెండవవారు - ఖజానా లభించింది అనే సంతోషంలో ఉంటారు, నాది అనుకుంటారు. కేవలం నాది అనుకుంటారే కానీ దానిని కార్యంలో ఉపయోగించరు. ఏదైనా విలువైన వస్తువుని మీ దగ్గర పెట్టుకుని ఉంచుకున్నారు, కానీ కేవలం అలా పెట్టుకుని ఉంచుకోవటంలో మరియు ఉపయోగించటంలో ఉండే అనుభూతిలో తేడా ఉంటుంది. ఎంతగా కార్యంలో ఉపయోగిస్తారో అంతగా శక్తి మరింత పెరుగుతుంది, ఇలా సదా చేయటంలేదు, అప్పుడప్పుడు చేస్తున్నారు.

అందువలనే సదా చేసేవారిలో మరియు అప్పుడప్పుడు చేసేవారిలో తేడా వస్తుంది. కార్యంలో ఉపయోగించే విధిని ఉపయోగించడంలేదు. ఇచ్చేటువంటి దాత తేడా చేయటంలేదు కానీ తీసుకోవటంలో తేడా వస్తుంది. మీరందరు ఎవరు? కార్యంలో ఉపయోగించేవారా లేక కేవలం జమను చూసి సంతోషపడేవారా? మొదటి నెంబర్‌వారా లేక రెండవనెంబర్‌వారా? బాప్‌దాదాకి అయితే సంతోషంగా ఉంది అందరు నెంబర్‌వన్ అని. ఈ సమయంలో అందరు మొదటినెంబరేనా? బాప్‌దాదా సదా అంటారు పిల్లల నోట్లో సదా గులాబ్‌జామ్ అని. ఏది చెప్తారో అది చేసారంటే సదా నోటిలో గులాబ్‌జామ్. ప్రపంచంవారైతే నోటిలో గులాబి అంటారు కానీ గులాబి ద్వారా నోరు మధురంగా అవ్వదు అందువలన గులాబ్‌జామ్ అనటం వలన అందరి ముఖంలో నవ్వు వచ్చింది. సదా గులాబ్‌జామ్ నోటిలో ఉంటూ సదా అలా నవ్వుతూనే ఉండాలి. మంచిది. కొంతమంది క్రొత్త - క్రొత్త వారు మరలా కలుసుకునేటందుకు వచ్చారు. 3. ఎవరైతే ఈ కల్పంలో మరలా కలుసుకుంటున్నారో ఆ పిల్లలకు విశేషంగా బాప్‌దాదా స్నేహం యొక్క వరదానం ఇస్తున్నారు - సదా మీ మస్తకంపై బాబా చేయి ఉన్నట్లు అనుభవం చేసుకుంటూ నడవండి. ఎవరి శిరస్సుపై బాబా చేయి ఉంటుందో వారు సదా ఈ వరదానం యొక్క అనుభవం ద్వారా అన్ని విషయాలలో రక్షణగా ఉంటారు. ఈ వరదానిహస్తం ప్రతి విషయంలో మీకు రక్షణాసాధనం. అన్నింటికంటే పెద్ద రక్షణ ఇదే.

బాప్‌దాదా నిమిత్తంగా అయ్యే టీచర్స్ అందరి ధైర్యం చూసి సంతోషిస్తున్నారు. ధైర్యం పెట్టుకుని నిమిత్తంగా అయితే అయిపోతున్నారు కదా! టీచర్‌గా నిమిత్తం అవ్వటం అంటే బేహద్‌స్టేజ్‌పై హీరో పాత్ర అభినయించడం. ఎలా అయితే హద్దు స్టేజ్‌పై హీరో పాత్రధారి ఆత్మపై అందరి ధ్యాస విశేషంగా ఉంటుందో అదేవిధంగా ఏ ఆత్మలకు నిమిత్తం అవుతారో విశేషంగా వారు మరియు సర్వాత్మలు సాధారణంగా నిమిత్తం అయిన టీచర్స్‌ను ఆ దృష్టితోనే చూస్తారు. అందరికీ విశేషధ్యాస ఉంటుంది కదా! కనుక టీచర్స్ తమపై తాము విశేషధ్యాస పెట్టుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే సేవలో హీరో పాత్రధారి అవ్వటం అంటే హీరోగా అవ్వటం. ఆశీర్వాదాలు కూడా ఎక్కువగా టీచర్స్‌కే లభిస్తాయి. ఎంతగా ఆశీర్వాదాలు లభిస్తాయో అంతగా మీ పై ధ్యాస పెట్టుకోవటం చాలా అవసరం. ఇది కూడా డ్రామానుసారం విశేషభాగ్యం. లభించిన ఈ భాగ్యాన్ని సదా పెంచుకుంటూ ఉండండి. వంద నుండి వేయి, వేయి నుండి లక్ష, లక్ష నుండి కోటి, కోటి నుండి కోటానుకోట్లు ఇలా సదా ఈ భాగ్యాన్ని పెంచుకుంటూ వెళ్ళాలి. అటువంటి వారినే యోగ్య ఆదర్శటీచర్ అని అంటారు. బాప్‌దాదా నిమిత్తమైన పిల్లలను తప్పక స్మరణ చేస్తారు మరియు సదా అమృతవేళ 'ఓహో పిల్లలు ఓహో అనే ఆశీర్వాదాలు ఇస్తారు. సేవాధారులు విన్నారా! టీచర్స్ అంటే నెంబర్‌వన్ సేవాధారులు.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న అనేక కల్పాలు అతీతమైన మరియు ప్రియమైన మిలనం జరుపుకునేవారికి, సదా లభించిన వారసత్వం యొక్క ఖజానాలను ప్రతి సమయం సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించేవారికి, సదా మనస్సుతో అతి స్నేహి మరియు బాబా సమానంగా అయ్యి స్వయం ద్వారా బాబా యొక్క అనుభవం చేయించేవారికి, సదా స్మృతిస్వరూపం నుండి భక్తుల ద్వారా సమర్థస్వరూపంగా అయ్యేవారికి, సదా తమకు లభించిన ప్రాప్తుల యొక్క భాగ్యాన్ని పంచిపెట్టేవారికి అంటే పెంచుకునేవారికి - ఈవిధమైన మాస్టర్‌దాత, సదా సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఎగిరేకళకు ఆధారం - ఉత్సాహ ఉల్లాసాల యొక్క రెక్కలు .... 19-3-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు పిల్లలందరి స్నేహ, సంపన్న మిలన భావన మరియు సంపూర్ణంగా అవ్వాలనే శ్రేష్ఠకామన యొక్క శుభ, ఉత్సాహ, ఉల్లాసాల యొక్క తరంగాలను బాప్‌దాదా చూస్తున్నారు. ప్రతి ఒక్కరిలో వారిలో కూడా విశేషంగా ఈ కల్పంలో మొదటిసారి కలుసుకున్న పిల్లల యొక్క ఉత్సాహము మరియు ఈ కల్పంలో అనేకసార్లు కలుసుకున్న పిల్లల యొక్క ఉత్సాహము ఎవరిది వారిదే. దీనినే మీరు మీ భాషలో క్రొత్తపిల్లలు మరియు పాత పిల్లలు అని అంటారు. కానీ అందరు అతి పురాతనమైనవారు. ఆ పాత గుర్తింపే బాబా వైపుకి బ్రాహ్మణపరివారం వైపుకి ఆకర్షించి ఇక్కడికి తీసుకువచ్చింది, క్రొత్తవారు, పాతవారు అని కేవలం గుర్తు కోసమే అంటారు. క్రొత్త పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఏమిటంటే - కొద్ది సమయంలోనే చాలా ముందుకు వెళ్ళి బాబా సమానంగా తయారై చూపించాలి అని. పాత పిల్లల యొక్క శ్రేష్ఠసంకల్పం ఏమిటంటే - బాప్‌దాదా నుండి ఏదైతే పాలన లభించిందో, ఖజానాలు లభించాయో దానికి బదులు బాప్‌దాదా ముందు సదా ఉంచాలి అని. ఇద్దరి ఉత్సాహ, ఉల్లాసాలు శ్రేష్ఠమైనవే మరియు ఈ ఉత్సాహ, ఉల్లాసాల రెక్కలే ఎగిరేకళ వైపుకు తీసుకువెళ్తున్నాయి. ఎగిరేకళకు రెక్కలు జ్ఞానయోగాలే కానీ ప్రత్యక్షస్వరూపంలో, రోజంతటి దినచర్యలో ప్రతి సమయం, ప్రతి కర్మలో ప్రతి రోజు క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలు స్వతహాగానే ఉత్పన్నం అవుతాయి. ఈ ఉత్సాహ,ఉల్లాసాలే ఎగిరేకళకు ఆధారం. ఎటువంటి కార్యమైనా అంటే పరిసరాలు శుభ్రం చేస్తున్నా, సామానులు శుభ్రం చేస్తున్నా సాధారణ కర్మ అయినా కానీ దానిలో కూడా ఉత్సాహ, ఉల్లాసాలు స్వతహాగా మరియు నిరంతరం ఉంటాయి. కేవలం జ్ఞానం చదువుకుంటున్నప్పుడు లేదా చదువుకుంటున్నప్పుడు, స్మృతిలో కూర్చున్నప్పుడు లేదా ఇతరులను కూర్చోపెడుతున్నప్పుడు లేదా కేవలం ఆధ్యాత్మిక సేవలో బిజీగా ఉన్నప్పుడు మాత్రమేఉత్సాహ, ఉల్లాసాలు ఉండి సాధారణ కర్మ చేసే సమయంలో స్థితి కూడా సాధారణం అయిపోతే, అంటే ఉత్సాహ ఉల్లాసాలు సాధారణం అయిపోతే అది ఎగిరేకళకు గుర్తు కాదు. ఎగిరేకళలో ఉండే శ్రేష్ఠాత్మ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలు సదా ఎగురుతూనే

Created by Universal Document Converter

ఉంటారు కనుక బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ,ఉల్లాసాలను చూస్తున్నారు. రెక్కలైతే అందరికీ ఉన్నాయి కానీ ఇలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఎగురుతూ, ఎగురుతూ అప్పుడప్పుడు అలసిపోతున్నారు. చిన్న,పెద్ద కారణం వస్తుంది అంటే విఘ్నం వస్తుంది. ఆ విఘ్నాన్ని ఒక్కొక్కసారి ప్రేమతో దాటేస్తున్నారు, అప్పుడప్పుడు భయపడిపోతున్నారు. దీనినే మీరు అయోమయం అయిపోవటం అంటారు. అందువలన సహజంగా దాటలేక అలసిపోతున్నారు. కొద్దికొద్దిగా అలసిపోయినా కానీ లక్ష్యం శ్రేష్టంగా ఉంది మరియు గమ్యం అతిప్రియంగా అనిపించి మరలా ఎగరడం మొదలు పెడుతున్నారు.శ్రేష్టలక్ష్యము మరియు ప్రియమైన గమ్యము మరియు బాబా ప్రేమ యొక్క అనుభూతి అలసట వలన వచ్చిన క్రింది స్థితిలో ఉండనివ్వటంలేదు. అందువలన మరలా ఎగరటం మొదలుపెడుతున్నారు. బాప్‌దాదా పిల్లల ఆటను చూస్తూ ఉంటారు. బాబా యొక్క ప్రేమ ఆగనివ్వటంలేదు. ప్రేమలో చాలా మంది పాస్ అయిపోయారు. అందువలన విఘ్నం ఎంతగా ఆపుదామని ప్రయత్నించినా, ప్రయత్నిస్తున్నా కానీ అప్పుడప్పుడు కష్టంగా భావిస్తున్నారు ఎలా ఉండేవారము అలా అయిపోతే మంచిది అనుకుంటున్నారు కానీ అనుకున్నప్పటికీ గతజీవితంలోకి వెళ్ళే మజా రావటంలేదు. ఎందుకంటే పరమాత్మ ప్రేమలో ఉండే జీవితం యొక్క అనుభవం లేదు అందువలనే ఆ జీవితం ఇష్టమనిపిస్తుంది. పరమాత్మ ప్రేమ మరియు దేహధారుల ప్రేమ రెండింటి తేడా ఇప్పుడు మీ ఎదురుగా ఉంది. ఎగురుతూ, ఎగురుతూ ఆగిపోయినప్పుడు రెండు మార్గాలకు మధ్యన ఉంటున్నారు. ఇటు వెళ్ళాలా, అటు వెళ్ళాలా ఎక్కడికి వెళ్ళాలి అని ఆలోచిస్తున్నారు. కానీ పరమాత్మ ప్రేమ యొక్క అనుభవం అయోమయం అయిన వారిని మరలా స్మృతిలోకి తీసుకువస్తుంది మరియు ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలు లభిస్తున్నాయి. అందువలన అనుకున్నా కానీ ఆగిపోకుండా ఎగిరేకళలో ఎగిరిపోతున్నారు. విషయాలు చాలా చిన్నచిన్నవే కానీ ఆ సమయంలో బలహీనంగా ఉన్న కారణంగా చాలా పెద్దవిగా అనిపిస్తాయి. శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ఒక గ్లాస్ నీటిని మోయటం కూడా కష్టంగా ఉంటుంది. బలంగా ఉన్నవారు రెండు బకెట్లు అయినా సహజంగా మోసేస్తారు అదేవిధంగా చిన్న విషయాన్ని పెద్దదిగా అనుభవం చేసుకుంటున్నారు. ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలతో సదా ఎగురుతూ ఉన్నారా? రోజంతా ఏ స్మృతిలో ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండాలి అని ఉత్సాహ, ఉల్లాసాల యొక్క వెరైటీ పాయింట్స్‌ను అమృతవేళ బయటికి తీయండి. నేను జ్యోతిర్బిందువుని, బాబా కూడా జ్యోతిర్బిందువు, ఇంటికి వెళ్ళాలి తిరిగి మరలా రాజ్యంలోకి రావాలి ఇలా ఒకే విషయమైతే పిల్లలను అప్పుడప్పుడు బోర్ చేసేస్తుంది ఏదో క్రొత్తదనం కావాలనుకుంటారు కానీ ప్రతి రోజు మురళీలో ఉత్సాహ, ఉల్లాసాల యొక్క రకరకాల పాయింట్స్ ఉంటాయి ఆ ఉత్సాహ, ఉల్లాసాల యొక్క రకరకాల పాయింట్స్‌ని మీరు వ్రాసుకోండి చాలా పెద్ద జాబితా తయారుచేయగలరు. డైరీలో కూడా వ్రాసుకోండి మరియు బుద్ధిలో కూడా వ్రాసుకోండి. బుద్ధిలోకి రానప్పుడు డైరీలో చూసుకోండి. ఇటువంటి వెరైటీ పాయింట్స్ ప్రతి రోజు క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలను పెంచుతాయి. మనుష్యాత్మ యొక్క స్వభావమేమిటంటే – క్రొత్తదనం ఇష్టమనిపిస్తుంది. అందువలన జ్ఞానవిషయాలు మననం చేయండి లేదా ఆత్మిక సంభాషణ చేయండి, రోజంతా బిందువునే జ్ఞాపకం చేస్తే బోర్ అయిపోతారు. బాబా కూడా బిందువు, మీరు కూడా బిందువు అంతే కాదు సంగమయుగంలో హీరో పాత్రధారులు కూడా! జీరోతో పాటు హీరో కూడా, కేవలం జీరోయే కాదు. సంగమయుగంలో హీరోలు కనుకనే

Created by Universal Document Converter

రోజంతటిలో వెరైటీ పాత్రను అభినయిస్తున్నారు. జీరోనైన నాకు కల్పమంతటిలో ఏమేమి పాత్ర ఉంది, ఈ సమయంలో నా హీరో పాత్ర ఏమిటి, ఎవరితో నా పాత్ర ఉంది, ఎంత సమయం మరియు ఏ పాత్ర అభినయించాలి ఇలా వెరైటీగా జీరో అయ్యి మీ హీరో పాత్ర యొక్క స్మృతిలో ఉండండి, స్మృతి కూడా వెరైటీగా చేయండి – ఒక్కొక్కసారి బీజరూపి స్థితిలో ఉండండి, ఒక్కొక్కసారి ఫరిస్తారూపంలో, ఒక్కొక్కసారి ఆత్మికసంభాషణలో, ఒక్కొక్కసారి బాబా ద్వారా లభించిన ఖజానాల రత్నాలను ఎదురుగా తెచ్చుకోండి. ఏ సమయంలో ఏది ఇష్టమో ఆ రీతిగా జ్ఞాపకం చేయండి. ఏ సమయంలో, ఏ సంబంధంతో బాబా యొక్క కలయిక, బాబా యొక్క స్నేహము కావాలో ఆ సంబంధంతో కలుసుకోండి. కనుకనే సర్వసంబంధాలతో బాబా మిమ్మల్ని తనవారిగా చేసుకున్నారు మరియు మీరు బాబాని సర్వసంబంధాలతో మీ వారిగా చేసుకున్నారు. కేవలం ఒక సంబంధంతోనే కాదు. వెరైటీ కావాలి కదా! కానీ ఒక్క విషయం ధ్యాసలో పెట్టుకోవాలి – కేవలం బాబా, బాబా యొక్క ప్రాప్తులు, బాబా యొక్క ఖజానాలు తప్ప మరేమీ జ్ఞాపకం రాకూడదు. వెరైటీ ప్రాప్తులు, వెరైటీ ఖజానాలు, వెరైటీ సంబంధాలు, వెరైటీ సంతోషకరవిషయాలు మరియు ఉత్సాహ, ఉల్లాసాల యొక్క విషయాలు ఇదే విధితో ఉపయోగించండి. బాబా మరియు మీరు ఇదే రక్షణరేఖ. ఈ స్మృతిరేఖ నుండి బయటికి వెళ్ళకండి. ఈ రేఖయే పరమాత్మ ఛత్రచ్ఛాయ. ఎప్పటి వరకు ఈ ఛత్రఛాయ అనే రేఖలోపల ఉంటారో అప్పటి వరకు మాయ రావడానికి సాహసించదు. అప్పుడు శ్రమ, అవాంతరాలు, విఘ్నాలు అనే మాటలు తెలియనివారిగా అయిపోతారు. స్థాపన యొక్క ఆది సమయంలో సత్యయుగీ ఆత్మలు ప్రవేశించినప్పుడు ఆ ఆత్మలకు వికారాలు, దు:ఖము, మాయ అంటే ఏమిటో తెలియదు. పిల్లలకు ఈ అనుభవం ఉంది కదా! ఈ విషయాలు పాతవారికి తెలుసు. అదేవిధంగా బాబా మరియు మీరు అనే స్మృతి అనే ఛత్రఛాయలో ఉండేవారికి ఈ విషయాలేమీ తెలియదు. మీకు హృదయం అంటే బాగా ఇష్టం కదా! హృదయాకారాన్నే బహుమతిగా కూడా ఇస్తారు, కేక్ కూడా హృదయాకారంగానే చేస్తారు, బాక్స్ కూడా హృదయాకారంగానే చేస్తారు కనుక ఉండేది కూడా హృదయంలోనే కదా! బాబా హృదయంలోకి మాయ రాలేదు. అడవిలో అగ్నిని వెలిగిస్తే ఆ అడవికి రాజైనా సింహం కూడా రాలేదు అదేవిధంగా బాబా హృదయం కూడా ఎంతో ప్రకాశవంతమైనది మరియు శక్తివంతమైనది. ఆ హృదయం ముందుకు ఏ మాయ యొక్క రూపం కూడా రాలేదు అంటే శ్రమ నుండి రక్షించబడ్డారు కదా! జన్మ కూడా సహజంగా లభించింది. జన్మ తీసుకోవటంలో కష్టపడ్డారా? బాబా పరిచయం లభించింది, గుర్తించారు, నేను బాబా వాడిని, బాబా నా వాడు అని సెకనులో అనుభవం చేసుకున్నారు.భ్రమించాల్సిన అవసరం లేకుండా జన్మ సహజంగా లభించింది. మీ దేశమనే ఇంటికి బాబా పిల్లలను నిమిత్తం చేసి పంపించారు. బాబాను వెతకవలసి రాలేదు కదా! ఇంట్లో కూర్చుని ఉండగానే బాబా లభించారు కదా! ఇప్పుడు బాబాను కలుసుకునేటందుకు ప్రేమతో భారతదేశానికి వస్తున్నారు కానీ పరిచయం అక్కడే లభించింది, జన్మ అక్కడే లభించింది కదా? జన్మ అతి సహజం కనుక పాలన కూడా అతి సహజం కేవలం అనుభవం చేసుకుంటే చాలు వెళ్ళేది కూడా సహజంగానే వెళ్తారు. బాబాతో పాటు వెళ్ళాలి కదా లేక మధ్యలో ధర్మరాజుపురిలో ఆగాలా? అందరు వెంట వచ్చేవారే కదా? వెంట ఉన్నాము మరియు వెంటే వెళ్తాము అందరి ధృఢసంకల్పం ఇదే కదా మరియు ఆ తర్వాత బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి వస్తాము,ఉంటాము అనే సంకల్పం పక్కాగా ఉంటే కదా!

Created by Universal Document Converter

నడుస్తూ, నడుస్తూ అలసిపోతే ఆగిపోతారు అప్పుడేం చేస్తారు? ఇప్పుడైతే ఆగుతున్నారు ఎందుకంటే సమయం ఉంది కనుక కానీ ఆ సమయంలో ఆగరు, ఆ సమయంలో సెకనులో ఎగిరిపోతారు. ఇప్పుడు క్రొత్తక్రొత్త పిల్లల కోసం ఆలశ్యం అయ్యింది కానీ బాగా ఆలశ్యం అయ్యింది అనే బోర్డ్ పెట్టలేదు. ఇప్పుడింకా క్రొత్తప్రపంచం వచ్చేటందుకు, క్రొత్తక్రొత్త పిల్లలు చివరిలో వచ్చినా కానీ తీవ్రంగా వెళ్ళి మొదటి నెంబర్ వరకు చేరుకోవాలి అని సమయం ఆగి ఉంది. బాబా వెంట వెళ్ళడానికి అందరు తయారే కదా?

ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. చిన్న పిల్లలపై పెద్ద వారికి ప్రేమ ఉంటుంది కదా అదేవిధంగా బాబాకి మరియు పెద్ద అన్నయ్యలు, అక్కయ్యలకు మీరంటే విశేషప్రేమ. గారాభం అయిపోయారు కదా! క్రొత్త పిల్లలు గారాభమైనవారు. క్రొత్తవారైనా, పాతవారైనా అందరు తీవ్రవేగంతో ముందుకు వెళ్ళాలంటే - సదా బాబా యొక్క ఛత్రఛాయలో, బాబా యొక్క హృదయంలో ఉండాలి. ఇదే అన్నింటికంటే సహజ, తీవ్రవేగం. మిమ్మల్ని మీరు ఎప్పుడు బోర్ చేసుకోకండి. మీ కోసం మీరు వెరైటీగా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండండి. డబల్ విదేశీయులు అప్పుడప్పుడు కొంతమంది అనుకుంటున్నారు - మా సంస్కృతి మరియు భారతీయ సంస్కృతికి చాలా తేడా ఉంది అని. భారతీయ సంస్కృతి ఒకోసారి ఇష్టమనిపిస్తుంది, ఒకోసారి ఇష్టమనిపించడంలేదు కానీ ఇది భారతీయ సంస్కృతి కాదు, విదేశీ సంస్కృతి కాదు. బ్రాహ్మణ సంస్కృతి. బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీ ఈ పేరు అందరికీ ఇష్టమే కదా! బ్రహ్మాబాబాతో కూడా చాలా ప్రేమ ఉంది మరియు బి.కె జీవితం కూడా అతిప్రియం. అప్పుడప్పుడు తెల్లబట్టలకు బదులు రంగు బట్టలు జ్ఞాపకం వస్తున్నాయా! ఎందుకంటే తెల్లబట్టలు తొందరగా మురికి అయిపోతాయి. ఆఫీస్‌కి వెళ్తున్నప్పుడు మరే ఇతర స్థానాలకు వెళ్తున్నప్పుడు మీరు ఏవైతే దుస్తులు వేసుకుంటున్నారో వాటిని బాప్‌దాదా నిషేధించడంలేదు కానీ ఇది మీ విదేశీ సంస్కృతి, ఇది నా వ్యక్తిత్వం అనేవిధంగా, ఆ వృత్తితో వేసుకోకండి. సేవాభావంతో వేసుకోండి కానీ వ్యక్తిత్వ లక్ష్యం ఉండకూడదు, బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యం ఉండాలి. సేవార్థం, అవసరార్థం వేసుకుంటే ఏమీ పర్వాలేదు కానీ అది కూడా నిమిత్తమైన ఆత్మలతో పరిశీలన చేయించుకోండి. బాప్‌దాదా అయితే అవకాశం ఇచ్చారు, మీరెందుకు వద్దంటున్నారు అనకండి. ఒక్కొక్కసారి చాలా నవ్వు వచ్చే విషయాలు చేస్తున్నారు అటువంటి అర్థాలనిచ్చే వాక్యాలను గుర్తు పెట్టుకుంటున్నారు కానీ దాని వెనుక ఉన్న నియమాన్ని మర్చిపోతున్నారు. తెలివైతే బాప్‌దాదాకి మంచిగానే అనిపిస్తుంది కానీ అది కూడా హద్దులో ఉండాలి, హద్దు దాటకూడదు. తినండి, త్రాగండి, ధరించండి, ఆడుకోండి కానీ హద్దులో. మరైతే ఏ సంస్కృతి ఇష్టమనిపిస్తుంది! బ్రహ్మాబాబా సంస్కృతి ఏదైతే ఉందో అదే బ్రహ్మాకుమార్, కుమారీల సంస్కృతి ఇష్టమే కదా? వీరిలో ఒక విషయం మంచిగా ఉంటుంది అదేమిటంటే -ప్లెయిన్ (స్పష్టంగా) మాట్లాడేస్తారు. అందరు ఒకేవిధంగా ఉండరు. కొంతమంది తమ బలహీనత గురించి వర్ణిస్తారు. నేను బలహీనుడను అని మాటిమాటికి అదే స్మృతిలోకి తెచ్చుకుంటూ ఉంటారు, అలాంటి నాజూకుగా కాకూడదు. విశేషతలను మర్చిపోతారు, బలహీనతల గురించే ఆలోచిస్తారు కనుక ఆవిధంగా చేయకండి. బలహీనత తప్పకుండా బాబాకి చెప్పండి కానీ బాబాకి ఇచ్చేసిన తర్వాత అది ఎవరి దగ్గర ఉంటుంది! బాబాకి ఇచ్చేసారు కదా మరలా నేను ఇలా ఉన్నాను అని ఎందుకు ఆలోచిస్తున్నారు ఉత్తరం వ్రాసి

Created by Universal Document Converter

బలహీనతలు బాబాకి ఇచ్చేస్తారు, ఉత్తరం వ్రాసి బాప్‌దాదా గదిలో పెడతారు, జవాబు లభించలేదు అనుకుంటారు. బాప్‌దాదా అటువంటి జవాబు ఇవ్వరు. ఏ బలహీనత అయితే మీరు ఇచ్చేసారో ఆ స్థానంలో బాప్‌దాదా మీకు శక్తిని, సంతోషాన్ని, ఉత్సాహ ఉల్లాసాలను నింపుతారు. ఈవిధంగా బాప్‌దాదా ఇచ్చింది తీసుకోరు, జవాబు లభించలేదు అనుకుంటారు. బాబా ఇచ్చేది తీసుకోవడానికి ప్రయత్నించండి. జవాబు కోసం వేచి చూడకండి. శక్తిని, సంతోషాన్ని తీసుకుంటూ వెళ్ళండి. అప్పుడు ఉత్సాహ, ఉల్లాసాలు ఎంత బాగా ఉంటాయో చూడండి! ఏ ఘడియలో మీ బలహీనత వ్రాసారో లేదా నిమిత్తమైన ఆత్మలకు చెప్పారో ఇక ఇచ్చేసారు అంటే సమాప్తం. ఇప్పుడు లభించేదేమిటో ఆలోచించండి. బాప్‌దాదా దగ్గరికి ఒక్కొక్కరి నుండి చాలా ఉత్తరాలు వస్తాయి. బాప్‌దాదా జవాబు ఇవ్వరు. ఏది అవసరమో, ఏది లోటుయో దానిని నింపే జవాబు ఇస్తారు. ప్రియస్మృతులైతే రోజూ ఇస్తూనే ఉన్నారు, ప్రియస్మృతులు లభించని రోజు ఏదైనా ఉందా? బాప్‌దాదా పిల్లలందరికీ రోజూ రెండు, మూడు పేజీల ఉత్తరం వ్రాస్తున్నారు.(మురళి) ఇంత పెద్ద ఉత్తరాన్ని ఎవరూ ఎవరికీ వ్రాయరు. మీకెంత ప్రియమైన వారైనా కానీ ఎవరైనా ఇంత పెద్ద ఉత్తరం వ్రాసారా! మురళి అంటే ఉత్తరమే కదా! మురళిలో మీ విషయాలకు జవాబు ఉంటుంది కదా? ఇంత పెద్ద ఉత్తరాన్ని వ్రాస్తూ, చెప్తూ కూడా మీరేదైనా విశేష ఉత్తరం వ్రాస్తే దానికి విశేష జవాబు ఇస్తారు.

ఎందుకంటే ప్రియమైనవారు, గారాభమైనవారు. మరింత శక్తిని, సంతోషాన్ని జవాబుగా బాప్‌దాదా ఇస్తారు. కేవలం మీ బుద్ధిని జాగ్రత్తగా మరియు స్పష్టంగా ఉంచుకోండి. ఇంతకుముందు కూడా చెప్పాను కదా - ఆ బలహీనత యొక్క విషయాన్ని మీ బుద్ధి నుండి తీసేయండి. ఆ విషయాలను కూడా ఉంచుకుంటే బుద్ధిస్పష్టంగా ఉండదు.అప్పుడు బాప్‌దాదా ఏదైతే జవాబు ఇస్తారో దానిలో కల్తీ కలిసిపోతుంది. ఒకోసారి జవాబును అందుకోలేకపోతున్నారు, ఒక్కోసారి కల్తీ చేసేస్తున్నారు. అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు ఏమి చేస్తున్నారంటే ఈరోజు సమాచారం చెప్తున్నాను. కొందరు అనుకుంటున్నారు - సేవ అయితే చేస్తున్నాము; నేను సదా సహాయకారిని అని బాబా యొక్క ప్రతిజ్ఞ కానీ ఈ సేవలో నాకు సహాయం చేయలేదు, సఫలత తక్కువ వచ్చింది, బాప్‌దాదా ఎందుకు సహాయం చేయలేదు అని అనుకుంటున్నారు. ఇంకా ఏమి అనుకుంటున్నారంటే బహుశా నేను యోగ్యుడిని కాదేమో, నేను బలహీనం, సేవ చేయలేను ఇలా వ్యర్ధం ఆలోచిస్తున్నారు. కొంతమంది పిల్లలు సేవలో సహాయం కొరకు బాబా ముందు సంకల్పం కూడా చేస్తున్నారు కానీ స్వచ్ఛమైన మనస్సుతో చేయండి దానికి ఫలితంగా బాప్‌దాదా సేవా సమయంలో విశేష సహాయం ఇస్తారు. కానీ కేవలం ఒక విధిని ఉపయోగించండి - ఎటువంటి కష్టమైన సేవ అయినా కానీ బుద్ధితో ఆ సేవను బాబాకు అర్పణ చేసేయండి. నేను చేసాను, సఫలత రాలేదు అంటున్నారు. నేను అనేది ఎక్కడినుండి వచ్చింది? చేసిచేయించే బాబాది బాధ్యత అనేది మర్చిపోయి మీ పై ఎందుకు పెట్టుకుంటున్నారు అది పొరపాటు అవుతుంది. బాబిఆ సేవ, బాబా తప్పక చేస్తారు ఇలా బాబాను ముందు పెట్టుకోండి. స్వయాన్ని ముందు పెట్టుకోకండి. నేను ఇది చేసాను ఈ నేను అనే మాట సఫలతను దూరం చేస్తుంది. అర్ధమైందా! ఉత్తరాలు మరియు ఆత్మికసంభాషణ రెండు రకాలుగా ఉంటున్నాయి. 1. బలహీనతల ఉత్తరాలు లేదా ఆత్మికసంభాషణ. 2. సేవలో సఫలత గురించి ఉత్తరాలు లేదా ఆత్మికసంభాషణ. చేసే మీరు నిమిత్తులు.నేను యోగ్యుడిని

Created by Universal Document Converter

కాదేమో అనే సంకల్పం ఎందుకు చేస్తున్నారు! ఇది బలహీన సంకల్పం. బీజమే బలహీనమైనది వేస్తున్నారు, మంచి ఫలం ఎందుకు రాలేదా అని ఆలోచిస్తున్నారు. బీజం బలహీనం అయితే శక్తిశాలి ఫలం వస్తుందా? పునాదిని బలహీనంగా వేస్తున్నారు. బాప్‌దాదా మరియు బ్రాహ్మణ పరివారం, డ్రామా, సంగమయుగీ సమయం అన్నీ మీ సఫలతకు సహాయకారులు. మీరు నలువైపుల నుండి శక్తివంతులు. బాప్‌దాదా, బ్రాహ్మణ పరివారము, సమయము, మరియు స్వయం ఇలా నలువైపుల గట్టిగా ఉంటే ఎందుకు కదులుతున్నారు! అర్థమైందా? ఉత్తరాలు తప్పుగా వ్రాయటంలేదు. బాప్‌దాదాకి ప్రియమైనవారు. ప్రతి బిడ్డ యొక్క బాధ్యత బాప్‌దాదా సదాకాలికంగా తీసుకున్నారు. పొరపాటున కూడా మీరు బాధ్యత తీసుకోకండి. అప్పుడు చూడండి సఫలత మీ చరణాల వద్ద ఎలా ఉంటుందో! సఫలతయే స్వయంగా మీ కంఠహారం అయిపోతుంది, మీ పాదాలు తాకుతుంది. బ్రాహ్మణుల దగ్గరికి తప్ప సఫలత మరెక్కడికీ వెళ్ళలేదు. ఇది సంగమయుగీ వరదానం. బాబా యొక్క బాధ్యతను మీపై పెట్టుకోకండి చాలు అంతే అర్థమైందా?

సదా ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలతో ఎగిరేకళవైపుకి వెళ్ళండి, ఆగిపోయే కళలోకి రాకండి. పడిపోయే కళ, ఆగిపోయే కళ వద్దు. సదా ఎగిరేకళలో ఉండాలి. టీచర్స్ అందరు ఏ కళలోని వారు? టీచర్స్ అంటే సేవకు నిమిత్తులు.స్వసేవ అయినా, విశ్వసేవ అయినా కానీ సదా సేవలో తత్పరులై ఉండాలి ఇదే టీచర్స్ యొక్క విశేషత. మనస్సు, బుద్ధి మరియు శరీరం ద్వారా స్వయాన్ని బిజీగా ఉంచుకునేవారు. ఒక్కొక్కసారి శరీరం ద్వారా కర్మ చేస్తూ మనస్సు, బుద్ధిని ఫ్రీగా ఉంచుతున్నారు. మనస్సు, బుద్ధిని తీరికగా ఉంచుకోవటం అంటే మాయని ఆహ్వానించటం. ఆహ్వానించిన వారు తప్పక వచ్చి కూర్చుండిపోతారు కదా! ఆ తర్వాత మరలా మాయని పారద్రోలమని బాప్‌దాదాకి చెప్తున్నారు. పిలిచేది మీరు, పంపిచేది బాప్‌దాదాయా? టీచర్స్ లేదా నెంబర్‌వన్ ఈశ్వరీయ విద్యార్థి యొక్క విశేషత ఏమిటంటే మనస్సు, బుద్ధి మరియు శరీరంతో తమని తాము బిజీగా ఉంచుకుంటారు. విశేషంగా నిమిత్తమైన సేవాధారులు ఈ విషయాన్ని అండర్‌లైన్ చేసుకుంటే సహజంగానే అలసట లేనివారిగా అయిపోతారు. మంచిది.

ఈరోజు పూర్ణ కుంభమేళా, భారతవాసీయులకి మూడు అడుగుల స్థలం కావాలి మరియు డబల్ విదేశీయులకు డబల్ కావాలి. మూడు అడుగులు లగేజీ కోసం, మరో మూడు అడుగులు స్వయం కోసం. అన్ని భవనాలలో 1600 మంది భారతవాసీయులు ఉంటున్నారు. 1125 మంది విదేశీయులు ఉన్నారు. వీరికి మూడు అడుగుల స్థలం కావాలి. మంచిది.

**నలువైపుల ఉన్న సదా ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరే తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా బాబా హృదయంలో ఉండే విశేష మణులకు, సదా బాబా మరియు నేను అనే స్మృతి యొక్క ఛత్రఛాయలో ఉండేవారికి, సదా ఆగిపోయే కళ లేదా పడిపోయే కళను దాటి ఎగిరేకళలో ముందుకి వెళ్ళేవారికి, సదా స్వయాన్ని వెరైటీ పాయింట్స్ ద్వారా సంతోషం మరియు నషాలో ముందుకి వెళ్ళే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సర్వ అనుభూతుల యొక్క ఆధారం - పవిత్రత ..... 25-3-90

## అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు స్నేహసాగరుడైన బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క ఆత్మిక పిల్లల యొక్క ఆత్మిక ముఖకవళికలను చూస్తున్నారు. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క ముఖకవళికలతో ఆత్మీయత ఉంది కానీ నెంబర్‌వార్‌గా ఉన్నారు. ఎందుకంటే ఆత్మీయతకు ఆధారం - పవిత్రత. సంకల్పం, మాట, కర్మలో ఎంతెంత పవిత్రత యొక్క ధారణ ఉంటుందో దానిననుసరించి ఆత్మీయత యొక్క మెరుపు ముఖంలో కనిపిస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క మెరుపు - పవిత్రత. నిరంతరం అతీంద్రియసుఖం మరియు మధురమైన శాంతికి విశేష ఆధారం - పవిత్రత. పవిత్రత నెంబర్‌వార్‌గా ఉంటే ఈ అనుభూతుల యొక్క ప్రాప్తి కూడా నెంబర్‌వార్‌గా ఉంటుంది. పవిత్రత యొక్క మెరుపు నిరంతరం ముఖంలో కనిపిస్తుంది. పవిత్రత యొక్క ఆత్మిక నయనాలు సదా నిర్మలంగా కనిపిస్తాయి. నయనాలలో సదా ఆత్మ మరియు ఆత్మికతండ్రి యొక్క మెరుపు అనుభవం అవుతుంది. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క మెరుపు మరియు కాంతిని చూస్తున్నారు. పవిత్రత యొక్క మీ ఆత్మిక ముఖకవళికలను మీరు కూడా జ్ఞానమనే దర్పణంలో చూసుకోవచ్చు. ఎందుకంటే పవిత్రత విశేష ఆధారం. కేవలం బ్రహ్మచర్యాన్నే పవిత్రత అని అనరు. సదా బ్రహ్మచారి మరియు సదా బ్రహ్మాచారి అంటే బ్రహ్మాబాబా యొక్క ఆచరణలో ప్రతి అడుగు వేసి నడిచేవారు. వారి సంకల్పము, మాట మరియు కర్మ అనే అడుగు స్వతహాగానే బ్రహ్మాబాబా యొక్క అడుగుపై ఉంటుంది.దీనినే మీరు అడుగులో, అడుగు వేయటం అంటారు. వారి ప్రతి అడుగులో బ్రహ్మాబాబా యొక్క ఆచరణ కనిపిస్తుంది కనుక బ్రహ్మచారిగా అవ్వటం కష్టం కాదు కానీ మనసా, వాచా, కర్మణా ప్రతి అడుగులో బ్రహ్మాచారిగా అవ్వడాన్ని పరిశీలించుకోవటం అవసరం.బ్రహ్మాచారి అయిన వారి ముఖము మరియు నడవడిక సదా అంతర్ముఖీగా, అతీంద్రియసుఖీగా అనుభవం అవుతాయి.

1.విజ్ఞానసాధనాలు 2. బ్రాహ్మణజీవితంలో జ్ఞానసాధనాలు. బ్రహ్మాచారి ఆత్మ విజ్ఞానసాధనాలు లేదా జ్ఞానసాధనాల ఆధారంగా సదా సుఖీగా ఉండదు. సాధనాలను కూడా తమ సాధనాస్వరూపంతో కార్యంలో ఉపయోగిస్తారు. సాధనాలను ఆధారంగా చేసుకోరు కానీ తమ సాధన యొక్క ఆధారంతో సాధనాలను ఉపయోగిస్తారు. కొంతమంది బ్రాహ్మణాత్మలు అప్పుడప్పుడు అంటూ ఉంటారు - మాకు ఈ అవకాశం లభించలేదు, ఈ విషయంలో సహాయం లభించలేదు, తోడు లభించలేదు అందువలన సంతోషం తక్కువైపోయింది లేదా సేవ యొక్క , స్వయం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు తక్కువ అయిపోయాయి అని. మొట్టమొదట్లో అయితే చాలా అతీంద్రియసుఖం ఉండేది, ఉత్సాహ, ఉల్లాసాలు కూడా ఉండేవి నేను మరియు బాబా తప్ప మరేమీ కనిపించేవి కావు కానీ 5 నుండి 10 సంవత్సరాల లోపు ఎక్కువమంది స్వయంలో ఒకసారి ఒకలా, ఒకసారి ఒకలా అనుభవం చేసుకుంటున్నారు. దీనికి కారణం ఏమిటి? మొదటి సంవత్సరం నుండి పది సంవత్సరాలకు ఉత్సాహ, ఉల్లాసాలు పది రెట్లు పెరగాలి కానీ తక్కువ ఎందుకు అయిపోతున్నాయి? దానికి కారణమేమిటంటే - సాధన స్థితిలో స్థితులై సాధనాలను కార్యంలో ఉపయోగించడంలేదు. ఏదొక ఆధారాన్ని తమ ఉన్నతికి ఆధారంగా చేసుకుంటున్నారు. ఆ ఆధారం కదిలితే ఉత్సాహ, ఉల్లాసాలు కూడా కదులుతున్నాయి. ఆధారం తీసుకోవటమనేది

Created by Universal Document Converter

చెడ్డ విషయమేమీ కాదు కానీ ఆధారాన్నే పునాదిగా చేసేసుకుంటున్నారు. మధ్యలో బాబా తొలగిపోతున్నారు మరియు ఆధారాన్నే పునాదిగా చేసేసుకుంటున్నారు. ఇలా అయితే అలా జరగదు, ఇలా జరిగితే అలా జరుగదు ఇలా అలజడి అయిపోతున్నారు. ఇది చాలా అవసరం అనేటంతగా అనుభవం అవుతుంది. సాధనాలు మరియు సాధన యొక్క సమానత ఉండటంలేదు. సాధనాలవైపుకి బుద్ధి ఎక్కువ వెళ్ళిపోతుంది, సాధన వైపు తగ్గిపోతుంది అందువలన ఏ కార్యంలోనైనా లేదా సేవలోనైనా బాబా యొక్క ఆశీర్వాదాలు అనుభవం అవ్వటంలేదు.

ఆశీర్వాదాలు అనుభవం అవ్వని కారణంగా సాధనాల ద్వారా సఫలత లభిస్తుంటే ఉత్సాహ, ఉల్లాసాలు కూడా చాలా బాగా ఉంటున్నాయి. సఫలత తక్కువైతే ఉత్సాహ, ఉల్లాసాలు కూడా తగ్గిపోతున్నాయి. సాధన అంటే శక్తిశాలిస్మృతి, మనస్సు యొక్క సంబంధం నిరంతరం బాబాతో ఉండటం. కేవలం యోగంలో కూర్చోవడాన్నే సాధన అని అనరు. శరీరంతో ఎలా అయితే కూర్చుంటున్నారో హృదయము, మనస్సు, బుద్ధి కూడా ఒకే బాబా వైపు బాబాతో పాటు కూర్చోవాలి. శరీరం ఇక్కడ కూర్చుంది కానీ మనస్సు ఒక వైపుకి, బుద్ధి ఇంకోవైపుకి, హృదయం మరోవైపుకి వెళుప్తుంటే దానిని సాధన అని అనరు. మనస్సు, బుద్ధి, హృదయము మరియు శరీరము నాలుగు వెనువెంట మరియు బాబా వెంట సమానస్థితిలో ఉండాలి – ఇదే యదార్ధసాధన. అర్ధమైందా? యదార్ధసాధన లేకపోతే ఆరాధన నడుస్తుంది. ఇంతకుముందు కూడా చెప్పాను – ఒకోసారి స్మృతి చేస్తున్నారు, ఒకోసారి ఫిర్యాదులు చేస్తున్నారు. స్మృతిలో ఫిర్యాదులు చేయవలసిన అవసరం లేదు. సాధన చేసేవారికి సదా బాబాయే ఆధారం. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ పిల్లలు సదా ఎగిరేకళలో ఉంటారు. తక్కువ అవ్వరు, అనేకరెట్లు పెరుగుతూ ఉంటారు. ఒకసారి క్రిందికి, ఒకసారి పైకి అవుతుంటే దానిలో అలసట ఉంటుంది మీరేదైనా కుదుపు ఉన్న స్థానంలో కూర్చుంటే ఏమైతుంది? రైలులో బాగా కుదుపు ఉంటుంది కాబట్టి అలసట వచ్చేస్తుంది కదా! అదేవిధంగా ఒకోసారి చాలా ఉత్సాహ ఉల్లాసాలతో ఎగురుతున్నారు, ఒకోసారి మధ్యలో ఉంటున్నారు, ఒకోసారి క్రిందికి వచ్చేస్తున్నారు మరి ఇది కుదుపే కదా! అందువలనే అలసిపోతున్నారు లేదా బోర్ అయిపోతున్నారు. మరలా ఇలాగే నడవాలా అని ఆలోచిస్తున్నారు. సాధన ద్వారా బాబాని తోడు పెట్టుకున్నవారికి సంగమయుగంలో అన్నీ క్రొత్తవిగానే అనుభవం అవుతాయి. ప్రతి ఘడియ, ప్రతి సంకల్పంలో నవీనత. ఎందుకంటే ప్రతి అడుగులో ఎగారేకళ అంటే ప్రాప్తియే ప్రాప్తి. ప్రతి సమయము ప్రాప్తి. సంగమయుగంలో ప్రతి సమయము బాబా వారసత్వం మరియు వరదానం రూపంలో ప్రాప్తియే ప్రాప్తిని చేయిస్తున్నారు. ప్రాప్తిలో సంతోషం ఉంటుంది కదా! సంతోషంలో ఉత్సాహ, ఉల్లాసాలు పెరుగుతాయి. తక్కువ అవ్వనే అవ్వవు. మాయ వచ్చినా కానీ విజయీ అవుతాననే సంతోషం ఉంటుంది. ఎందుకంటే మాయపై విజయం పొందే జ్ఞానసాగరులు అయిపోయారు మరైతే 10 సంవత్సరాల వారికి 10రెట్లు, 20 సంవత్సరాల వారికి 20 రెట్లు ఉత్సాహ ఉల్లాసాలు పెరుగుతున్నాయా? అనడానికి అయితే ఇలా అంటారు కానీ అనేకరెట్లు పెరగాలి.

ఈ సంవత్సరంలో ఏం చేస్తారు? ఉత్సాహ, ఉల్లాసాలనేవి తండ్రి ద్వారా లభించిన మీ ఆస్తి. బాబా ఆస్తిని మీ సొంతం చేసుకున్నారు మరి ఆస్తిని పెంచుకోవాలా లేక తగ్గించుకోవాలా? ఈ సంవత్సరం విశేషంగా నాలుగు రకాలైన సేవలపై ధ్యాస పెట్టాలి. 1. స్వసేవ 2.విశ్వసేవ 3.మనసాసేవ, వాణీ ద్వారా సేవ ఒకటి, మరొకటి మనసాసేవ ఇది కూడా విశేషమైనది 4.యజ్ఞసేవ.

Created by Universal Document Converter

ఎక్కడ ఉన్నా కానీ, ఏ సేవాకేంద్రంలో ఉన్నా కానీ ఆ సేవాస్థానం యజ్ఞకుండం. కేవలం మధువనమే యజ్ఞం, మీ స్థానాలు యజ్ఞం కాదు అని కాదు. యజ్ఞసేవ అనగా కర్మణా ద్వారా ఏదొక సేవ తప్పక చేయాలి. బాప్‌దాదా దగ్గర అందరి యొక్క మూడు సేవాఖాతాలు జమ అవుతాయి. మనసా, వాచా, కర్మణా మరియు తనువు, మనస్సు, ధనం. కొంతమంది బ్రాహ్మణులు అనుకుంటున్నారు - మేము ధనంతో సహయోగి కాలేము, ధనంతో సేవ చేయలేము ఎందుకంటే మేము సమర్పణ అయిపోయాం అని. ధనం సంపాదనే లేనప్పుడు ఇక ధనం ద్వారా ఏవిధంగా సేవ చేస్తారు? అటువంటి సమర్పిత ఆత్మ యజ్ఞకార్యంలో ధ్యాసతో పొదుపు చేస్తే ఎంత ధనాన్ని పొదుపు చేశారో అంత ధనం వారి పేరిట జమ అవుతుంది. ఇది సూక్ష్మ ఖాతా. ఒకవేళ ఏదైనా నష్టం చేస్తే ఖాతాలో భారం జమ అవుతుంది. పొదుపు చేస్తే ధన ఖాతాలో జమ అవుతుంది. యజ్ఞం యొక్క కణకణం బంగారునాణెంతో సమానం. యజ్ఞంలో మనస్సుతో (చూపించడానికి కాదు) పొదుపు చేస్తే వారికి బంగారునాణాలు జమ అవుతాయి. మరో విషయం ఏమిటంటే ఒకవేళ సమర్పిత ఆత్మ సేవ ద్వారా ఇతరుల ధనాన్ని సఫలం చేయిస్తే దానిలో వారికి వాటా జమ అవుతుంది. అందువలన అందరికీ మూడు రకాల ఖాతాలు ఉంటాయి. మూడు ఖాతాల శాతం మంచిగా ఉండాలి. కొంతమంది అనుకుంటున్నారు - మేము వాచా సేవలో చాలా బిజీగా ఉంటున్నాము, మా కర్తవ్యమే వాచా సేవ అని కానీ మనస్సు మరియు కర్మణాలో శాతం తక్కువ అయిపోతుంది. కానీ ఈ సాకు కూడా నడవదు. వాచా ద్వారా సేవ చేసే సమయంలో మనస్సు మరియు వాచాని కలిపి చేయండి. అప్పుడు ఫలితం ఏమి వస్తుంది? మనసా మరియు వాచా రెండింటిని కలిపి సేవ చేయగలరా? వాచా అనేది సహజం, మనస్సుపై ధ్యాస పెట్టాలి. అందువలన వాచాకి అయితే జమ అయిపోతుంది కానీ మనసా ఖాతా ఖాళీగా ఉండిపోతుంది. వాచాలో అయితే అందరూ బాబా కంటే తెలివైనవారు. చూడండి, ఈరోజుల్లో దాదీల కంటే కూడా చిన్న చిన్న వారు మంచిగా ఉపన్యాసం చెప్పగలుగుతున్నారు. ఎందుకంటే కొత్తరక్తం కదా! ముందుకి వెళ్ళండి,బాబాకి కూడా సంతోషం. కానీ మనసా ఖాతా ఖాళీగా ఉండిపోతుంది. ఎందుకంటే ప్రతి ఖాతాకి 100 మార్కులు. కేవలం స్థూల సేవనే కర్మణా సేవ అని అనరు. కర్మణా అనగా సంఘటనలో సంబంధ సంపర్కాలలోకి రావాలి. ఇది కర్మణా ఖాతాలో జమ అవుతుంది. కొంతమందికి మూడు ఖాతాలలో చాలా తేడా ఉంది, కానీ మేము చాలా సేవ చేస్తున్నాం అనుకుని వారు సంతోషపడిపోతున్నారు. సంతోషంగా ఉండండి కానీ ఖాతా ఖాళీగా ఉండకూడదు. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరి స్నేహి. మాకు సైగ చేయలేదు అని నిందించకూడదు. ఇలా కూడా జరుగుతుంది. ఆ సమయంలో బాప్‌దాదా ఈ పాయింట్‌ని గుర్తు చేస్తారు. టి.విలో చిత్రం ఎదురుగా కనిపిస్తుంది. కనుక ఈ సంవత్సరం సేవ బాగా చేయండి కానీ ఈ మూడు రకాల ఖాతాలు మరియు నాలుగు రకాల సేవలు వెనువెంట ఉండాలి. వాచా వైపు బరువు అయిపోయి మనసా లేదా కర్మణా వైపు తేలిక అయిపోతే ఏమవుతుంది? సమానత ఉండదు కదా! సమానత లేని కారణంగా ఉత్సాహ ఉల్లాసాలు కూడా తగ్గుతూ, పెరుగుతూ ఉన్నాయి. ఒకటి ఈ విషయం యొక్క ధ్యాస ఉంచుకోవాలి కానీ బాప్‌దాదా మాటిమాటికి చెప్తూ ఉంటారు - ధ్యాసను ఒత్తిడిలోకి మార్చుకోకూడదు. కొన్నిసార్లు ధ్యాసను ఒత్తిడిగా చేసేసుకుంటున్నారు ఇలా చేయకూడదు. సహజ మరియు స్వతహా ధ్యాస ఉండాలి. డబల్ లైట్ స్థితిలో సహజ ధ్యాస ఉండనే ఉంటుంది. [illegible]

Created by Universal Document Converter

మూడవ విషయం - సేవలో ఏ విధిని పాటిస్తారు? ఇది అయితే సిద్ధి యొక్క విషయం. ఇప్పుడు ఏ విధిని పాటిస్తారు? రెండు సంవత్సరాల నుండి సర్వుల సహయోగం అనే కార్యక్రమం నడుస్తుంది దానిని సంపన్నం చేయండి. సమాప్తి అనరు సంపన్నం అని అంటారు. కార్యక్రమం చేయాలన్నా లేదా పుస్తకాలు తయారు చేసి అందరికీ ఇవ్వాలన్నా ఇవ్వండి. కానీ ఒక విషయం తప్పక ధ్యాసలో ఉంచుకోవాలి - తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం. బాప్‌దాదా ఆది నుండి అంతిమం వరకు ఇదే విధిని అనుసరించారు - చాలా ఉన్నతంగా ఉండకూడదు మరియు చాలా నీచంగా కూడా ఉండకూడదు, మధ్యస్థంగా ఉండాలి. ఎందుకంటే రెండు రకాలైన ఆత్మలు ఉంటారు. ఒకవేళ బాగా ఆర్భాటంగా చేస్తే ప్రజలు అనుకుంటారు వీరి దగ్గర ధనం చాలా ఉంది అని. అలాగని తక్కువగా చేస్తే విలువ ఉండదు. అందువలన సదా మధ్యస్థంగా ఉండాలి. ఇప్పటి వరకు తయారు చేసిన పుస్తకాలు బావున్నాయి. సంపన్నం చేయాలి కానీ ఎక్కువ విస్తారం చేయకూడదు. బాగా పెద్దగా తయారు చేయకూడదు. చిన్నదిగా ఉండాలి మరియు మధురంగా ఉండాలి, సారం కూడా ఉండాలి. అక్కడక్కడ విస్తారంలో సారం గుప్తం అయిపోతుంది, సారం ఉంటే బుద్ధికి టచ్ అవుతుంది. కార్యం సరిగ్గానే చేస్తున్నారు కానీ మీ బుద్ధిని అతిగా బిజీగా ఉంచుకోకూడదు. ఇది కూడా మధ్యస్థంగా ఉండాలి. సమయం మరియు బుద్ధి యొక్క శక్తిలో కూడా తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం. శ్రమించే వారందరికీ శుభాకాంక్షలు. కార్యక్రమం మరలా సంవత్సరంలో పెట్టుకున్నా కానీ కార్యాన్ని సంపన్నం చేయాల్సిందే. చాలా ఎక్కువ సమయం అయ్యింది అని కొందరు అనుకుంటున్నారు. అతిగా బిజీగా ఉంటున్నారు మరియు ఖర్చు కూడా బాగా అయ్యింది అని కానీ జరిగిందేదో మంచిగా జరిగింది మరియు ఇక ముందు జరిగేది కూడా మంచిగా జరుగుతుంది. అలసిపోకూడదు. ఉత్సాహ ఉల్లాసాలను మరింత పెంచండి. ఎంత ఆసక్తితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారో అంతకంటే అనేక రెట్లు తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం అనే విధితో ఈ కార్యాన్ని సంపన్నం చేయండి. అర్ధమైందా? పని చేసే సమయాన్ని నిర్ణయించుకోవాలి. రాత్రి మేల్కొని పని చేస్తే బావుంటుంది అని కొందరు అనుకుంటున్నారు కానీ బుద్ధి అలసిపోతుంది మరియు అమృతవేళ శక్తిశాలి ఉండదు అప్పుడు రెండు రెట్లు జరగవలసిన పని ఒక రెట్టు మాత్రమే జరుగుతుంది. అందువలన సమయానికి కూడా హద్దు ఉండాలి. ఆ తర్వాత మరలా ఉదయమే లేచి తాజా బుద్ధితో చదువు చదువుకోవాలి. పని చేయడానికి కూడా హద్దు ఉండాలి. పిల్లల ఉల్లాసాన్ని చూసి బాబా అయితే సంతోషిస్తున్నారు కానీ హద్దు పెట్టుకోవాలి కదా! బుద్ధి సదా తాజాగా ఉండాలి. ఆ తాజా బుద్ధితో ఏ పని అయినా కానీ ఒక గంటలో రెండు గంటల పనిని చేయగలరు. సేవాకార్యం ఇది ఒకటి.

రెండవది - వర్తమాన సమయంలో ధనం మరియు సమయాన్ని దేశవిదేశాల వారు ఈ బిజీ కార్యక్రమంలో ఎక్కువగా ఉపయోగించారు. అందువలన ఇప్పుడు, సంబంధ సంపర్కాలలోకి వచ్చిన వారు అయినా, క్రొత్తవారు అయినా కానీ సందేశాన్ని ఇచ్చి స్నేహ మిలనం చేయండి. చిన్న చిన్న సేవాకేంద్రాలలో అయిదుగురి స్నేహ మిలనం జరిగినా పర్వాలేదు. వారు మరింత తాజా అవుతారు, సమీపం అవుతూ ఉంటారు. చిన్న చిన్న స్నేహ మిలనాలు చేయండి. అయిదుగురి నుండి యాభైమంది వరకు లేదా వందమంది వరకు కూడా సమ్మేళనం చేయగలరు. పెద్ద కార్యక్రమం అని కాదు, ఎంత స్థానమో దానిని బట్టి తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం వచ్చేవిధంగా

Created by Universal Document Converter

చేయండి. మీకు స్థానం కూడా చాలా సహజంగా లభిస్తుంది. ఎక్కువగా పరుగుపెట్టకూడదు. మీ దగ్గర 100 మంది ఆత్మలు రావలసి ఉంటే డ్రామానుసారం వారికి సరిపడు స్థానం సహజంగానే లభిస్తుంది. కానీ చిన్న సేవాకేంద్రం వారు, మేము కూడా 100 మందితో కార్యక్రమం చేయాలి అని అనుకోకూడదు. శక్తిననుసరించి సహయోగి అవ్వండి. స్నేహాన్ని అనుసరించి, ధన శక్తిని అనుసరించి అయిదుగురికి చేసినా, 10 మందికి చేసినా, 25 మందికి చేసినా కానీ చేయటం అయితే తప్పక చేయండి. తప్పక బిజీగా ఉండాలి. ప్రతీ మూడు నెలలకు ముగ్గురికి లేదా అయిదుగురికి చేయండి. కానీ చేయటం తప్పనిసరి. మొదట అయిదుగురి స్నేహమిలనం చేస్తారు ఆ అయిదుగురు ఆత్మలు మరో ఇద్దరు ముగ్గురుని తీసుకువస్తారు అప్పుడు రెండవసారికి 10 మంది అవుతారు, ఆ 10 మంది మరలా 15 మందిని తీసుకువస్తారు. ఎందుకంటే డబల్ లైట్ అయ్యి చేస్తారు కనుక. భారంగా చేయకూడదు. అలాగని సేవ చాలా చేసేశాం అని సోమరిగా కూడా కాకూడదు. సేవ అనేది బిజీగా ఉండడానికి సాధనం. కానీ భారంగా సేవ చేస్తున్నారు అందువలనే అలసిపోతున్నారు. సేవ సంతోషాన్ని పెంచుతుంది. సేవ అనేకాత్మల ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది. సేవ చేయకపోతే 9 లక్షల వరకు ఎలా చేరుకుంటారు? సేవ చేయండి కానీ భారంగా చేయకూడదు అని ధ్యాస పెట్టుకోండి. బుద్ధికి, ధనానికి కూడా భారం కాకూడదు. స్వయం సహజంగా అయ్యి చేస్తే సేవ కూడా సహజంగా పెరుగుతుంది. ఏ విధులను అయితే పాటిస్తున్నారో వాటిని తప్పక పాటించండి. ఒకవేళ ఎవరైనా మీకు సహయోగియై తయారైన వేదికను మీకు పెద్ద కార్యక్రమాల కోసం ఇస్తుంటే పెద్ద కార్యక్రమం చేయండి. అప్పుడు బుద్ధికి, ధనానికి కూడా భారం ఉండదు. అటువంటి సంస్థలు కూడా ఉంటాయి, అటువంటి వారిని మీ సహయోగులుగా చేసుకోండి, దీనిని ప్రయత్నించండి. ధైర్యం ఉంటే ఒక పెద్ద కార్యక్రమాన్ని తప్పక చేయండి. ధైర్యం లేకపోతే చేయకూడదు. పెద్ద కార్యక్రమం సంస్థకు పేరు తీసుకువస్తుంది. కానీ డబల్ లైట్ అయ్యి చేయండి. మీ శక్తిని ఉపయోగించడానికి బదులు ఇతరుల శక్తి ఈ ఈశ్వరీయ కార్యంలో ఉపయోగపడాలి అనే లక్ష్యం పెట్టుకోండి. లక్ష్యం పెట్టుకుంటే చాలా ఆహ్వానాలు అందుతాయి. ఏదొక వర్గానికి సంబంధించిన సహయోగి క్షేత్రాలు అన్ని దేశాలలో లభిస్తాయి. వర్తమాన సమయంలో కొన్ని సంస్థల వారి దగ్గర శక్తి ఉంటుంది కానీ దానిని ఉపయోగించే విధి వారికి రాదు. వారు ఇటువంటి సహయోగాన్ని కోరుకుంటారు, కానీ వారికి ఎవరూ కనిపించరు. అటువంటి వారు మీకు చాలా ప్రేమతో సమయోగాన్నిస్తారు, సమీపంగా వస్తారు. అప్పుడు మీకు కూడా 9 లక్షల ప్రజలలో వృద్ధి జరుగుతుంది. కొందరు వారసులు కూడా వస్తారు, ప్రజలు కూడా కొందరు వస్తారు. సర్వుల సహయోగం అనే కార్యక్రమంలో కొందరు సహయోగులుగా వచ్చారు ఇప్పుడు వారు వారసులు అయిపోయారు. అతిథియై వచ్చారు, మహాన్ అయిపోయారు. ఈవిధమైన చాలా మంచి మంచి సమీపాత్మలు వచ్చారు మరియు ఇక ముందు కూడా వస్తారు. ఏదొకటి చేస్తూనే ఉండండి. కానీ బాప్‌దాదా మాటిమాటికి స్మృతి ఇప్పిస్తున్నారు - డబల్ లైట్ అయ్యి చేయండి. భారతదేశంలో కూడా ఈ విధితో స్నేహ మిలనాలు చేస్తూ చేస్తూ చివర్లో పెద్ద కార్యక్రమం తప్పక చేయండి. భారతదేశంలో అయితే ప్రదర్శని ద్వారా కూడా మంచి ఫలితం వస్తుంది. చిన్న చిన్న స్నేహమిలనాలు చేసి సమీపంగా తీసుకురండి ఆ తర్వాత పెద్ద కార్యక్రమంలో వారిని వేదికపైకి తీసుకురండి. అప్పుడు వారు తమ అనుభవంతో చెప్పగలిగి ఉండాలి. అప్పుడు మీరు

Created by Universal Document Converter

చెప్పవలసిన పని ఉండదు. పెద్ద కార్యక్రమం యొక్క ప్రభావం దానికే ఉంటుంది. స్నేహ మిలనం యొక్క ప్రభావం, సఫలత మీది. స్నేహ మిలనం చేయటం అంటే ఆత్మల భూమిని తయారుచేయటం. పెద్ద కార్యక్రమం అంటే ధ్వనిని ప్రసిద్ధం చేయటం. కానీ శక్తిననుసరించి చేయండి. ఆజ్ఞ లభించింది కదా అనుకుని చేయలేకపోయినా కానీ శ్రమతో చేయకండి. అర్థమైందా?

మూడవ విషయం – స్వ ఉన్నతి కొరకు ఇంతకు ముందు కూడా చెప్పాను – మీ యొక్క మూడు ఖాతాలను జమ చేస్కోండి. కానీ దానితో పాటు బాప్‌దాదా ఫలితంలో చూస్తున్నారు – సేవా వృద్ధితో పాటు ఎవరైతే నిమిత్తాత్మలు ఉన్నారో వారిని మీరు నిమిత్త సేవాధారి అని అంటారు. బాప్‌దాదా టీచర్ అనే మాటను వాడరు. ఎందుకంటే అక్కడక్కడ టీచర్ అనుకోవటం వలన నషా ఎక్కువైపోతుంది. అందువలన నిమిత్త సేవాధారి అని అంటారు. ఇలాంటి నిమిత్త సేవాధారులు సేవతో పాటు పురుషార్థం యొక్క విధిలో కూడా చాలా మంచి ఉన్నతి జరగాలి. సేవలో వేగం అయితే సమయానుసారంగా పెరుగుతుంది దానికి బాప్‌దాదా కూడా సదా మంచిది అని అంటారు కానీ సమయం యొక్క వేగం మరియు సేవ యొక్క సంపూర్ణ సమాప్తి స్థితిని చూసి బాప్‌దాదా అనుకుంటున్నారు – సేవాధారీల పురుషార్థం యొక్క విధిలో మరింత వృద్ధి అయితే సేవ నాలుగు రెట్లు వృద్ధి అవుతుంది. అందువలన మొదట ఆ సేవ కూడా చాలా చాలా అవసరం. సేవాసమయాన్ని వేరుగా నిర్ణయించుకోండి మరియు పురుషార్థం యొక్క వృద్ధిని కొరకు వేరుగా సమయాన్ని నిర్ణయించుకోండి. సేవకి నిమిత్తమైన ఆత్మలలో ఇప్పుడు ఆత్మికశక్తి కావాలి. ఆత్మికశక్తి పెరగటం ద్వారా ఇతరులను కూడా సహయోగిగా చేసి బాబాకి అర్పణ చేయగలరు. కొంతమంది ఆత్మలు మీ సహయోగం కొరకు చాత్రకులుగా ఉన్నారు. కానీ వారికి తమ శక్తి లేదు. మీరు వారికి మీ శక్తులను విశేషంగా సహాయం చేయవలసి ఉంటుంది. అందువలన నిమిత్తమైన సేవాధారులలో సర్వశక్తుల యొక్క శక్తి ఉంది కానీ ఎంత ఉండాలో అంత లేదు. స్వయం పట్ల ఉపయోగించు కుంటున్న కారణంగా ఇతరులకు పూర్తి శక్తిని ఇవ్వలేకపోతున్నారు. బ్రహ్మాబాబా అంతిమంలో శక్తులను అర్పణ చేశారు, ఆ శక్తితోనే ఈ కార్యం నడుస్తుంది, ఆదిలో ధనాన్ని అర్పణ చేశారు దాని ద్వారా యజ్ఞం స్థాపన అయ్యింది మరియు అంతిమంలో శక్తులను అర్పణ చేశారు దాని ద్వారా సేవ వృద్ధిని పొందుతుంది. బ్రహ్మాబాబా అయితే చేశారు కానీ అనుసరించవలసిన వారు పిల్లలే కదా! ఒక్క బ్రహ్మాబాబా చేసిన అర్పణ ద్వారా ఎంతమంది ఆత్మలు వచ్చారు మరియు వస్తున్నారు. ఒకవేళ ఇంతమంది నిమిత్తాత్మలు కూడా తమ శక్తులను ఆత్మల కొరకు అర్పణ చేస్తే ఏమైపోతుంది? ఇప్పుడు ఇది అవసరం. మీ పురుషార్థంలోనే శక్తిని వ్యర్థం చేసుకోకూడదు. మీ ఉన్నతి కూడా చేసుకోవాలి కానీ వ్యర్థం కూడా అవుతుంది. అందువలన సమయం యొక్క వేగాన్ని అనుసరించి మరింత అధికం అవ్వాలి. ఇప్పుడు మధ్యమధ్యలో చిన్న చిన్న ఆటలు ఆడుతున్నారు. కనుక స్వఉన్నతి కొరకు ప్రతి ఒక్కరు మనస్సుతో స్వయాన్ని నిమిత్తంగా భావించండి. దీనిలో ఇతరులను ముందు మీరు అనకండి. మొదట మిమ్మల్ని మీరు ముందు నేను అనుకోండి. మనస్సుతో, ఉల్లాసంతో నేను అర్జునుడిగా అవ్వాలి అని అనుకోండి. అర్జునుడు అనగా మాస్టర్ బ్రహ్మ. కార్యక్రమానుసారంగా స్వ ఉన్నతి యొక్క కార్యక్రమాన్ని పెట్టుకుంటూ వచ్చారు, కానీ ఈ సంవత్సరం బాప్‌దాదా ప్రతి ఒక్క స్నేహి ఆత్మ ద్వారా స్నేహం యొక్క ప్రత్యక్ష రూపంగా మనస్పూర్వక ఉన్నతిని కోరుకుంటున్నారు కానీ కార్యక్రమం అనుసారంగా కాదు. ఎక్కడ స్నేహం ఉంటుందో

Created by Universal Document Converter

అక్కడ బలి అవ్వటం కూడా ప్రేమగానే ఉంటుంది కానీ శ్రమగా ఉండదు. అందరి మనస్సులలో ఈ ఉల్లాసం ఉంటే సఫలత వస్తుంది. ఒకవేళ బాబాతో ప్రేమ ఉంటే ఈసారి మనస్సు యొక్క ప్రేమను చూస్తాను. కొంచెం బలి అవ్వవలసి వచ్చినా కానీ గొప్పవిషయమా? సేవలో సఫలత కొరకు దేనిని బలి చేయాలో తెలుసు కదా? దీని కొరకు కూడా సమయం కావాలి. సేవ కూడా తప్పక చేయాలి మరియు స్వ ఉన్నతి కూడా తప్పక చేసుకోవాలి. ఈసారి బాప్‌దాదా తన మిలన సమయాన్ని దీని కొరకు ఇస్తారు. ఫలితాన్ని చూసిన తర్వాత బాప్‌దాదా కార్యక్రమాన్ని తయారుచేస్తారు. అప్పుడు మేము రాము కదా అనుకోకండి.

దేశవిదేశాల వారు ఎవరైనా కానీ ఈ సంవత్సరం బాప్‌దాదాని కలుసుకోవడానికి రాము అనే వారి కోసం విధి ఏమిటో చెప్తున్నాను. భారతదేశం వారు 5 రోజులు ప్రతి గ్రూపు రిఫ్రెష్ అవ్వాలి మరియు ఒకరోజు రావటం, ఒకరోజు వెళ్ళటం. ఈ విధి ద్వారా భారతవాసీయులు 4 గ్రూపులు మరియు విదేశీయులు 3 గ్రూపులుగా రావాలి. విదేశీయులకి 15 రోజుల కార్యక్రమం ఉంటుంది. బాప్‌దాదా ప్రతి గ్రూపు వారిని ఒకసారి కలుసుకుంటారు. మురళీ ద్వారా మరియు గ్రూపుల వారీగా కూడా. ఇక మిగిలిన సమయం విశేషంగా సేవాధారుల కొరకు. విదేశాల వారి గ్రూపు ఒకటి అయినా కానీ మధువనంలోనే. మిగిలిన నాలుగు గ్రూపులను మధువనంలో సౌకర్యాల ఆధారంగా మీరు ప్లాన్ చేసుకోండి. విదేశీయులు డిసెంబరులో మరియు మార్చిలో వస్తారు కనుక రెండు గ్రూపులు ఒకనెలలో, ఒకటి మరోనెలలో పెట్టుకోవచ్చు. భారతవాసీయులకి అయితే జనవరి 18 ఉంది. విదేశీయులకి శివజయంతి. సెప్టెంబరు నుండి నవంబరు ఈ నెల సేవ కొరకు చాలా మంచిది. పూర్తి శక్తితో సేవ చేయండి. మిగిలిన సమయంలో సేవాధారుల గ్రూపుని పెట్టండి. కానీ బాప్‌దాదా చెప్పిన విషయాన్ని మరువకూడదు - కార్యక్రమం ఆధారంగా ఉన్నతి చేసుకోకూడదు, మనస్ఫూర్వకంగా ఉన్నతి అవ్వాలి. మనస్ఫూర్వక ఉల్లాసంతో భట్టీ కార్యక్రమం చేయాలి. స్వయం ధృడ సంకల్పం చేయండి. నేను మారాలి, నేను అర్జునునిగా అవ్వాలి, మాస్టర్ బ్రహ్మ అవ్వాలి అని ధృడత పెట్టుకోండి.

నాల్గవ విషయం - అన్ని సేవాస్థానాలలో తక్కువలో తక్కువ 7 రోజులు లేదా అంతకంటే ఎక్కువ చేయగలిగితే 15 రోజులు స్వ ఉన్నతి కొరకు లేదా స్నేహ మిలనాలు ప్రతి సేవాకేంద్రం వారు వ్యక్తిగతంగానైనా లేదా చిన్న చిన్న స్థానాలు అన్నీ కలిపి పెట్టుకోవాలి. కానీ ప్రతీ ఈశ్వరీయ విద్యార్థికి లేదా బ్రాహ్మణాత్మకి స్వ ఉన్నతి యొక్క కార్యక్రమం ఉండాలి. స్నేహ మిలనం లేదా మనస్సుతో పురుషార్థం యొక్క ప్రగతి కొరకు కార్యక్రమం తప్పక పెట్టుకోవాలి. నలువైపుల ఉన్న బ్రాహ్మణాత్మలందరికీ ఈ అవకాశం ఇవ్వాలి మరియు తీసుకోవాలి కూడా. బాప్‌దాదా ఒక గుప్త రహస్యం కూడా చెప్తున్నారు - ఎవరైతే విశేషంగా మనస్ఫూర్వకంగా ప్రగతి భట్టీ చేస్తారో వారికి బాప్‌దాదా నుండి మరిన్ని ఆశీర్వాదాల బహుమతి లభిస్తుంది. స్థూల బహుమతి అనేది గొప్ప విషయం కాదు, కానీ విశేషంగా ఆ ఆత్మ యొక్క సెకను సెకను యొక్క టి.వి బాప్‌దాదా దగ్గర ఉంటుంది. బాబా ఒకే సమయంలో అందరినీ చూడగలరు. అందువలన ఎవరైతే మనస్సుతో తమ ప్రగతి కొరకు సంకల్పం చేస్తారో, ఉన్నతి చేసుకుంటారో వారికి విశేష ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆ రోజు విశేష ఆశీర్వాదాల రోజుగా అనుభవం చేసుకుంటారు. మీటింగ్‌లో కూడా మొదట ఈ నవీనత చేయాలి. బుద్ధి కొరకు లేదా సేవ కొరకు కార్యక్రమం తయారవుతుంది కానీ మనస్సుకి

Created by Universal Document Converter

కూడా తయారవ్వాలి. బుద్ధి విషయంలో ఎక్కువగా ఉంది. ఈ ఫలితం చూసిన తర్వాత మరలా సంవత్సరానికి కొత్త కార్యక్రమం చెప్తాను. పాతవారి కొరకు కొత్త ప్లాన్ కూడా తర్వాత చెప్తాను. మంచిది.

సదా తమ ముఖం మరియు నడవడికలో పవిత్రత యొక్క ఆత్మిక మెరుపు గల వారికి, సదా ప్రతి అడుగులో బ్రహ్మాచారిగా ఉండే శ్రేష్ఠాత్మలకు, సదా తమ యొక్క సేవాఖాతాలన్నింటినీ నిండుగా ఉంచుకునేవారికి, సదా మనస్సుతో స్వయం యొక్క ఉన్నతిని చేసుకోవాలనే ధృడ సంకల్పం చేసేవారికి, సదా స్వ ఉన్నతి కొరకు స్వయాన్ని మొదటి నెంబరు ఆత్మగా తయారు చేసుకునేవారికి, శివబాబాకి మరియు బ్రహ్మాబాబాకి ప్రియమైనవారికి, ఈరోజు విశేషంగా మాతల రోజుని (మదర్స్ డే) జరుపుకున్నారు కదా, కనుక బ్రహ్మా తల్లి యొక్క రాజకుమారులకు బ్రహ్మాబాబా యొక్క విశేష మరియు తండ్రి యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దయాహృదయము మరియు బేహద్ వైరాగ్యవృత్తి.... ౩౧-౩-౯౦

అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు ప్రేమసాగరుడు మరియు దయాసాగరుడైన బాప్‌దాదా తన సమాన పిల్లలను చూస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా విశ్వంలో ఉన్న అజ్ఞానీ పిల్లలందరినీ చూస్తున్నారు. వారు అజ్ఞానులైనా కానీ పిల్లలే. బాప్‌దాదా యొక్క సంబంధంతో పిల్లలందరినీ చూసి ఏమి అనుభవం చేసుకున్నారంటే - ఎక్కువమంది ఆత్మలకి సమయానుసారంగా, ఏదొక కారణానుసారంగా బాబాని తెలుసుకున్నా, తెలుసుకోకపోయినా ఇప్పుడు వర్తమాన సమయంలో దయ యొక్క అవసరం ఉంది కనుక దయాసాగరుడైన బాబాని జ్ఞాపకం చేస్తూ ఉంటారు. నలువైపుల ఆవశ్యకతను అనుసరించి ఈ సమయంలో దయాదృష్టి కొరకు పిలుస్తున్నారు ఎందుకంటే భిన్న-భిన్న సమస్యల కారణంగా తమ మనస్సు,బుద్ధి యొక్క సంతులత లేని కారణంగా దయాసాగరుడైన తండ్రిని లేదా తాము నమ్ముకున్న వారిని దయ కొరకు చాలా దు:ఖంతో, అలజడితో పిలుస్తున్నారు. అజ్ఞాని ఆత్మలు బాబాని తెలుసుకోని కారణంగా తమ ధర్మపితలను లేదా గురువులను లేదా ఇష్టదైవాలను దయాసాగరులుగా భావించి పిలుస్తున్నారు కానీ మీ అందరికీ తెలుసు - ఈ సమయంలో పరమాత్మ తండ్రి ఒకరి నుండి తప్ప ఏ ఆత్మ ద్వారా దయ లభించదు. కానీ బాబా వారి కోరికను పూర్తి చేసేటందుకు లేదా వారి భావనకు ఫలం ఇచ్చేటందుకు ఏ ఇష్టదేవతను లేదా మహానాత్మను నిమిత్తం చేసుకున్నా కానీ దాత ఒక్కరే అందువలన వర్తమాన సమయ ప్రమాణంగా దయాసాగరుడైన తండ్రి పిల్లలకు కూడా చెప్తున్నారు - బాబాకి సహయోగి తోడు అయిన భుజాలు బ్రాహ్మణపిల్లలైన మీరే. ఏది వారికి అవసరమో దానిని ఇవ్వటం ద్వారా వారు ప్రసన్నం అవుతారు. అయితే మాస్టర్ దయాసాగరులు అయ్యారా? మీ సోదరీ, సోదరులే కదా! సొంతవారైనా లేక సవతివారైనా మీ కుటుంబీకులే కదా! మీ కుటుంబంలోని అజ్ఞానీ, అలజడి ఆత్మలపై దయాహృదయులు అవ్వండి. హృదయం నుండి దయ రావాలి. విశ్వంలోని అజ్ఞానీ ఆత్మలపై

Created by Universal Document Converter

కూడా దయ రావాలి. దానితో పాటు బ్రాహ్మణ పరివారంలో పురుషార్థం యొక్క తీవ్రగతి కొరకు, స్వ ఉన్నతి కొరకు దయాహృదయం అవసరం. స్వ ఉన్నతి కొరకు స్వయంపై దయాహృదయము గల ఆత్మకి సదా బేహద్‌వైరాగ్యవృత్తి స్వతహాగానే వస్తుంది. స్వయం పట్ల కూడా దయ ఉండాలి – నేను చాలా ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క ఆత్మను. బాబా సమానంగా అయ్యే లక్ష్యధారిని అని భావించి దాని ప్రమాణంగా బాబా సమానమైన వాస్తవిక, శ్రేష్ఠ, స్వభావ సంస్కారాలలో ఒకవేళ ఏదైనా లోటు ఉంటే మీపై మీకు ఉన్న హృదయపూర్వక దయ ఈ లోపాలపై వైరాగ్యాన్ని ఇప్పిస్తుంది.

బాప్‌దాదా ఈరోజు ఇదే ఆత్మికసంభాషణ చేస్తున్నారు – పిల్లలందరు జ్ఞానంలో చాలా తెలివైనవారిగా ఉన్నారు. పాయింట్స్ యొక్క స్వరూపంగా అయితే అయ్యారు కానీ ప్రతి బలహీనతను తెలుసుకునే పాయింట్స్ ఉన్నాయి. ఇలా అవ్వకూడదు, ఇలా చేయకూడదు అని తెలుసుండి కూడా ఆ పాయింట్ స్వరూపంగా అవ్వటము మరియు ఏదైనా వ్యర్థం చూసినా, వినినా లేదా తమ ద్వారా జరిగినా దానికి బిందువు అనే పాయింట్‌ని ఉపయోగించటం రావటంలేదు. పాయింట్స్ అయితే ఉన్నాయి కానీ పాయింట్ స్వరూపంగా అయ్యేటందుకు విశేషంగా ఏమి అవసరం? స్వయంపై దయ మరియు ఇతరులపై దయ అవసరం. భక్తి మార్గంలో కూడా సత్యమైన భక్తులను చూసే ఉంటారు. మీరు కూడా సత్యమైన భక్తులు అయ్యారు. ఆత్మలో రికార్డ్ నిండి ఉంది.అటువంటి సత్యమైన భక్తులు సదా దయాహృదయులుగా ఉంటారు. అందువలన వారు పాపకర్మతో భయపడతారు. బాబాకి భయపడరు కానీ పాపానికి భయపడతారు.అందువలన వారు కొన్ని పాపకర్మల నుండి రక్షణగా ఉంటారు అదేవిధంగా జ్ఞానమార్గంలో కూడా యదార్థ దయాహృదయులు అయిన వారిలో మూడు విషయాల నుండి దూరంగా ఉండే శక్తి ఉంటుంది. ఎవరిలో దయ ఉండదో వారు అర్థం చేసుకుని, తెలిసుండి కూడా మూడు విషయాలకు పరవశం అయిపోతారు. ఆ మూడు విషయాలు – సోమరితనం, ఈర్ష్య మరియు అసహ్యం. ఏదో బలహీనత లేదా లోపం కారణంగా 90% ఈ మూడు విషయాలు ఉంటున్నాయి. దయాహృదయులుగా ఉండేవారు బాబాతో పాటు ఉన్న ధర్మరాజు శిక్షల నుండి తప్పించుకోవాలనే శుభకోరిక పెట్టుకుంటారు. భక్తులు భయం కారణంగా సోమరిగా అవ్వరు. అదేవిధంగా బ్రాహ్మణాత్మలు బాబా యొక్క ప్రేమ కారణంగా ధర్మరాజుపురికి వెళ్ళకూడదు అనే మధుర భయంతో సోమరిగా అవ్వరు. బాబా ప్రేమ వాటిని దూరం చేసేస్తుంది. మీ హృదయం యొక్క దయ సోమరితనాన్ని సమాప్తి చేసేస్తుంది. ఎప్పుడైతే స్వయం పట్ల దయాభావన వస్తుందో ఎటువంటి వృత్తి మరియు స్మృతియో ఆవిధంగా సర్వ బ్రాహ్మణపరివారం పట్ల స్వతహాగానే దయాహృదయులుగా అవుతారు.ఇది యదార్థ జ్ఞానయుక్తదయ. జ్ఞానయుక్తం కాని దయ అప్పుడప్పుడు నష్టం చేస్తుంది. కానీ జ్ఞానయుక్తమైన దయ ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ఈర్ష్య లేదా అసహ్య భావాన్ని మనస్సులో ఉత్పన్నం కానివ్వదు. జ్ఞానయుక్తమైన దయతో పాటు ఆత్మీయత యొక్క సారం కూడా ఉండాలి కేవలం దయ ఒక్కటే కాదు. దయ మరియు ఆత్మీయత రెండింటి సమానత ఉండాలి. జ్ఞానయుక్తం కాని సాధారణ దయ ఉంటే ఎవరో ఒక ఆత్మ పట్ల తగుల్పాటు రూపంలో లేదా ఏదోక బలహీనతతో వారికి ప్రభావితం అవ్వవచ్చు కానీ ప్రభావితం కూడా అవ్వకూడదు, అసహ్యించుకోకూడదు ఎందుకంటే తనువు, మనస్సు, బుద్ధి సహితంగా బాబాకి ప్రభావితం అయిపోయారు మీరు. మనస్సు మరియు

Created by Universal Document Converter

బుద్ధి ఒకనివైపు మరియు ఉన్నతోన్నతుని వైపు ప్రభావితం అయిపోతే తిరిగి మరోవైపు ఎలా ప్రభావితం కాగలదు! ఒకవేళ మరోవైపు ప్రభావితం అయ్యింది అంటే దానిని ఏమంటారు? ఇచ్చేసిన వస్తువుని మరలా స్వయం ఉపయోగించుకోవడాన్ని ఏమంటారు? తాకట్టు పెట్టిన వస్తువుని నాదిగా భావించడం. మనస్సు, బుద్ధి ఇచ్చేసిన తర్వాత మీదంటూ ఏదైనా ఉందా ప్రభావితం అవ్వటానికి. బాబాకి అర్పణ చేసేసారా లేక సగం ఉంచుకున్నారా, సగం ఇచ్చారా? పూర్తిగా ఇచ్చేసాము అనేవారు చేతులెత్తండి! బ్రాహ్మణజీవితానికి ఆధారమైన మహామంత్రం ఏమిటి? మన్మనాభవ! మరయితే మన్మనాభవగా అవ్వలేదా? జ్ఞానసహిత దయాహృదయం గల ఆత్మ ఎప్పుడు ఎవరిపై, ఎవరి గుణాలపై, సేవపై ఏదోక సహయోగం ప్రాప్తించిన కారణంగా ఏ ఆత్మకి ప్రభావితం అవ్వదు ఎందుకంటే బేహద్ వైరాగి కనుక ఒకే బాబా యొక్క స్నేహము, సహయోగము, తోడు తప్ప మరేదీ కనిపించదు, బుద్ధిలోకి రాదు. నీతోనే మేల్కొంటాము, నీతోనే నిద్రపోతాము, నీతోనే తింటాము, నీతోనే సేవ చేస్తాము, నీతో పాటే కర్మయోగి అవుతాము సదా ఇదే స్మృతి ఆత్మకు ఉంటుంది.ఏదో ఒక శ్రేష్టాత్మ ద్వారా సహయోగం లభించినా కానీ వారికి కూడా దాత ఎవరు? అప్పుడు ఒకే బాబా వైపుకి బుద్ధి వెళ్తుంది కదా! సహయోగం తీసుకోండి కానీ దాత ఎవరు అనేది మర్చిపోకూడదు. ఒకే బాబా యొక్క శ్రీమతం. ఏ నిమిత్త ఆత్మ అయినా మీకు బాబా యొక్క శ్రీమతం స్మృతి ఇప్పిస్తుంటే అది వారి శ్రీమతం అని అనరు కదా వారు బాబా శ్రీమతాన్ని అనుసరించి, ఇతరులచే కూడా అనుసరింప చేయడానికి స్మృతి ఇప్పిస్తారు. నా మతంపై నడవండి, నామతమే శ్రీమతం అని నిమిత్త ఆత్మలు, శ్రేష్టాత్మలు అనరు. శ్రీమతాన్ని తిరిగి స్మృతి ఇప్పిస్తారు అంతే. దీనినే యదార్ధ సహయోగం తీసుకోవటం మరియు ఇవ్వటం అని అంటారు. దాదీ లేదా దీదీ యొక్క శ్రీమతం అని అనరు. నిమిత్తం అవుతారు మరియు శ్రీమతం యొక్క స్మృతిని ఇప్పిస్తారు. అందువలన ఏ ఆత్మపై ప్రభావితం అవ్వకూడదు.ఒకవేళ ఏ విషయంలోనైనా, ఎవరిపైనైనా ప్రభావితం అయితే వారి పేరు యొక్క మహిమపై, రూపంపై, లేదా ఏదో విశేషతపై తగుల్పాటు కారణంగా ప్రభావితం అయితే బుద్ధి అక్కడే చిక్కుకుపోతుంది. బుద్ధి చిక్కుకుపోతే ఎగిరేకళ ఉండదు. స్వయంపై కూడా ప్రభావితం అవుతున్నారు – నాది చాలా మంచి ప్లానింగ్ బుద్ధి, నా జ్ఞానం చాలా స్పష్టం, నాలా మరెవ్వరు సేవ చేయలేరు, నాది క్రొత్త ఆవిష్కరణలు చేసే బుద్ధి, నేను గుణవంతుడిని ఇలా మీపై మీరు కూడా ప్రభావితం అవ్వకూడదు, మీలో విశేషత ఉంది, మీది ప్లానింగ్ బుద్ధియే కానీ సేవకి నిమిత్తం చేసింది ఎవరు? అందువలన స్వ ఉన్నతి కొరకు యదార్ధ జ్ఞానయుక్త దయాహృదయులు అవ్వటం చాలా అవసరం. అప్పుడు ఈర్ష్య, అసహ్యం సమాప్తి అయిపోతాయి. వేగం యొక్క తీవ్రత తక్కువగా ఉండడానికి ముఖ్య కారణం – ఈర్ష్య లేదా అసహ్యం లేదా ప్రభావితం అవ్వటం. ప్రభావితం అవ్వటం అంటే మీ పై కావచ్చు లేదా ఇతరులపై కావచ్చు. ఇక నాల్గవ విషయం – సోమరితనం. ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, సమయానికి తయారైపోతాం ఇదే సోమరితనం. బాప్‌దాదా నవ్వు వచ్చే ఒక విషయాన్ని ఇంతకుముందు కూడా చెప్పారు – బ్రాహ్మణాత్మలకు దూరదృష్టి ఎక్కువగా ఉంది, దగ్గర దృష్టి తక్కువగా ఉంది. అందువలన ఇతరుల లోపాలు త్వరగా కనిపించేస్తున్నాయి. స్వయంలో లోపాలు ఆలస్యంగా కనిపిస్తున్నాయి. ప్రేమసాగరులుగా ఉండాలి మరియు దయాసాగరులుగా కూడా ఉండాలి. అప్పుడు హృదయంతో వైరాగ్యం వస్తుంది. ఇప్పుడు ఇలా ఏనే సమయంలో లేదా ఛట్టీ

Created by Universal Document Converter

సమయంలో, ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు ఇలాగే చేయాలనుకుంటారు కానీ అది అల్పకాలిక వైరాగ్యం, హృదయ పూర్వకమైనది కాదు. బాబాకి ఇష్టంకాని వాటిపై హృదయంతో వైరాగ్యం రావాలి. మీకు కూడా ఇష్టమనిపించడంలేదు. బేహద్‌వైరాగ్యవృత్తి అనే నాగలిని నడిపించండి. దయాహృదయులు అవ్వండి. కొంతమంది పిల్లలు చాలా మంచిమంచి విషయాలు చెప్తున్నారు. ఎప్పుడైనా ఎవరైనా అబద్ధం చెప్తుంటే చాలా కోపం వస్తుంది అంటున్నారు. అసత్యం చెప్తుంటే కోపం వస్తుంది లేదా ఏదైనా పొరపాటు జరుగుతుంటే కోపం వస్తుంది అంటున్నారు. మామూలుగా అయితే రావటంలేదు. వారు అసత్యం మాట్లాడారు సరే, వారిది తప్పుగా భావిస్తున్నారు మీరు కోప్పడుతున్నారు అది ఒప్పా? తప్పు తప్పుని ఎలా అర్ధం చేయంచగలదు? దాని ప్రభావం ఎలా పడుతుంది? ఆ సమయంలో మీ పొరపాటుని చూడటంలేదు. ఇతరుల అసత్యాన్ని చిన్న విషయాన్ని పెద్దదిగా చేస్తున్నారు. అటువంటి సమయంలో దయాహృదయులు అవ్వండి. బాబా ద్వారా మీకు ప్రాప్తించిన శక్తుల ద్వారా దయాహృదయులు అవ్వండి.వారికి సహయోగం ఇవ్వండి. వీరిని అసత్యం నుంచి రక్షిస్తున్నాను అని లక్ష్యం అయితే మంచిగా పెట్టుకుంటున్నారు,లక్ష్యం మంచిదే దానికి శుభాకాంక్షలు కానీ ఫలితం ఏమి వచ్చింది? వారు కూడా ఫెయిల్, మీరూ ఫెయిల్. ఫెయిల్ అయిన వారు ఫెయిల్ అయిన వారిని ఎలా పాస్ చేయించగలరు? వారిని మంచిగా తయారుచేయటం, వారిని ముందుకు తీసుకువెళ్ళటం మా బాధ్యత అని అనుకుంటున్నారు కానీ ఇతరుల బాధ్యతను నిర్వర్తించేవారు మొదట మీ బాధ్యతను నిర్వర్తిస్తున్నారా లేదా వారిదే నిర్వర్తిస్తున్నారా? ఎవరైనా నిమిత్త టీచర్ అయితే చిన్నవారి బాధ్యత మాది, వారికి శిక్షణ ఇవ్వాలి, నేర్పించాలి అనుకుంటున్నారు కానీ సదా ఆలోచించండి - యదార్ధజ్ఞానం సంపాదనకు ఆధారం. ఒకవేళ మీరు శిక్షకులు కనుక బాధ్యతతో శిక్షణ ఇస్తే ఆ శిక్షణ ద్వారా ఇతరుల సంపాదన జమ అయ్యిందా? అని చూసుకోండి. మీరిచ్చే శిక్షణ సంపాదనకి ఆధారం అయ్యిందా? లేక పడవేయటానికి ఆధారమైందా? అందువలన బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు - ఏ కర్మ అయినా కానీ త్రికాలదర్శిస్థితిలో స్థితులై చేయండి అని. వీరు ఇలా చేసారు కనుకనే చెప్పాను అని కేవలం వర్తమానాన్నే చూడకండి దాని యొక్క భవిష్య పరిణామం ఏవిధంగా ఉంటుందో కూడా చూడండి. గతంలో బ్రాహ్మణాత్మల యొక్క ఆది, అనాది స్థితి ఏదైతే ఉండేదో ఇప్పుడు ఉంటుంది మరియు ఇక ముందు కూడా ఉంటుందో దాని అనుసారంగా ఉందా? ఇలా మూడు కాలాలను పరిశీలించుకోండి. అయితే బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? స్వ ఉన్నతి అయితే చేసుకుంటారు కానీ ఏమి పరివర్తన తీసుకువస్తారు? మహారధీలైనా, క్రొత్తవారైనా బాప్‌దాదా యొక్క శుభాశ ఏమిటంటే - ఎంత కావాలనుకుంటున్నారో ఇప్పుడు అంత జరగలేదు. ఫలితం అయితే చెప్పాలి కదా! బాప్‌దాదా అల్పకాలిక వైరాగ్యాన్ని కోరుకోవటంలేదు, నిజమైన వైరాగ్యం రావాలి. బాబాకి ఇష్టం కానిది చేయకూడదు. ఆలోచించుకూడదు, మాట్లాడకూడదు దీనినే బాబాపై హృదయ పూర్వకమైన ప్రేమ అంటారు. ఇప్పుడు కొంచెం కల్తీ ఉంది, ఒక్కోసారి హృదయపూర్వక ప్రేమ, ఒక్కోసారి బుద్ధిపూర్వక ప్రేమ ఉంటుంది. మాలలోని ప్రతి మణి, ప్రతి మణితో సమీపంగా, స్నేహిగా ఉండాలి, ప్రగతి కోసం సహయోగిగా ఉండాలి అందువలనే మాల ఆగి ఉంది. ఎందుకంటే మాల తయారవ్వటం అంటే దంపతపూస సమానంగా ఒకరికొకరు స్నేహిగా, సమీపంగా అవ్వాలి. మొదట 108 మాల తయారవ్వాలి, తర్వాత రెండవది తయారవుతుంది. బాప్‌దాదా చాలాసార్లు

Created by Universal Document Converter

మాలను తయారుచేసేటందుకు కూర్చున్నారు కానీ ఇప్పటికీ తయారవ్వలేదు. మణి, మణికి ఎప్పుడు సమీపంగా వస్తుందో బాబా ఎప్పుడు గుచ్చుతారంటే ఆ మణికి మూడు సర్టిఫికెట్‌లు ఉండాలి 1.బాబాకి ప్రియంగా 2.బ్రాహ్మణపరివారానికి ప్రియంగా 3.తమ యదార్ధ పురుషార్ధానికి ప్రియంగా ఉండాలి. మూడు విషయాలను పరిశీలిస్తే మణి చేతిలోనే ఉండిపోతుంది మాలలోకి రావటంలేదు. కనుక ఈ సంవత్సరం ఏ స్లోగన్ గుర్తు పెట్టుకుంటారు? త్రిమూర్తి తండ్రి మరియు విశేష మూడు సంబంధాల ద్వారా విశేష మూడు సర్టిఫికెట్‌లు తీసుకోవాలి మరియు ఇతరులకు ఇప్పించటంలో కూడా సహయోగి అవ్వాలి. మాలలో మాల యొక్క సమీపమణిగా అవ్వాల్సిందే. స్వ ఉన్నతి ఏమి చేసుకోవాలో విన్నారా? బ్రహ్మబాబా యొక్క పునాది, మొదటి నెంబర్ పరివర్తన ఏమిటి? బేహద్‌వైరాగ్యం. శివబాబా ఏదైతే చెప్పారో అది బ్రహ్మబాబా చేసారు, అందువలనే విజయీ (విన్) అయ్యి మొదటి నెంబరు (వన్) అయ్యారు. మంచిది. బాప్‌దాదా ఈ ఫలితం చూస్తారు. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు చూసుకోండి, ఇతరులను చూడకండి. ఈ సీజన్‌లో ఇది చివరి రోజు అని కొందరు అనుకుంటున్నారు కానీ బాప్‌దాదా అంటున్నారు, ఇది చివరిరోజు కాదు మాల తయారయ్యేటందుకు ఫాస్ట్ సీజన్ యొక్క రోజు. అందరికీ అవకాశం ఉంది. ఇప్పుడు మాలలో మణులు గ్రుచ్చబడలేదు, నిర్ణయించబడలేదు. మూడు సర్టిఫికెట్‌లు తీసుకోండి మరియు గ్రుచ్చబడండి. ప్రత్యక్ష ముఖము మరియు నడవడిక ద్వారా ప్రత్యక్ష ఋజువుని ఎంతగా చూస్తారో అంత క్రొత్త రంగుని చూస్తారు. ఒకవేళ మీరు కూడా ఎక్కడివారు అక్కడే ఉంటే రంగు కూడా ఎక్కడిది అక్కడే ఉంటుంది. అందువలన స్వయంలో నవీనత తీసుకురండి. పరివారంలో తీవ్రపురుషార్ధం యొక్క కొత్త అలను తీసుకురండి ఆ తర్వాత ఇక ఎన్ని అద్భుత దృశ్యాలు చూస్తారో చూడండి. ఇప్పటి వరకు జరిగిందేదో జరిగిపోయింది ఇప్పుడు ప్రతి కర్మలో క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలతో ఎగురుతూ ఉండండి. ఎవరు ఏ సేవలో సహయోగం ఇచ్చారో వారి భాగ్యాన్ని మంచిగా జమ చేసుకున్నారు. దేశవిదేశాల యొక్క నలువైపుల సేవాధారులు మంచిగా సేవ చేసారు అందువలన సేవాధారులకు బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు, సేవాధారి అంటే స్వర్ణిమ అవకాశం యొక్క భాగ్యాన్ని పొందేవారు. ఎక్కడికి వెళ్ళినా కానీ ఈ భాగ్యాన్ని పెంచుకుంటూ వెళ్ళాలి. తక్కువ అవ్వనివ్వ కూడదు. కొద్ది సమయం యొక్క అవకాశం సదాకాలిక తీవ్రపురుషార్ధం యొక్క స్వర్ణిమ అవకాశాన్ని ఇప్పిస్తుంది. వెళ్ళిపోయిన మరియు వెళ్తున్న సేవాధారులందరికీ శుభాకాంక్షలు.

సర్వ దయాహృదయ శ్రేష్టాత్మలందరికీ, సదా స్వయాన్ని స్వ ఉన్నతి యొక్క ఎగిరే కళలోకి తీసుకువెళ్ళేవారికి, తీవ్ర పురుషార్ధి ఆత్మలకు, సదా ప్రతి సమయం ఒకే బాబా తోడుని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సదా బాబా హృదయంలోని ఆశలను పూర్తి చేసే కులదీపకులైన ఆత్మలకు, సదా స్వయాన్ని మాలలో సమీప మణిగా తయారుచేసుకునే విజయీ ఆత్మలకు, బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా ప్రతి సమయం బాబాని అనుసరించి బాబా సమానంగా తయారయ్యే అతి స్నేహి, కుడిభుజాలైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# తపస్సుకి పునాది - బేహద్‌వైరాగ్యం .... 13-12-90

**అవ్యక్త బాప్‌దాదా తన యొక్క తపస్వీమూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు బాప్‌దాదా స్నేహి పిల్లలందరినీ స్నేహ పుష్పాలను అర్పిస్తున్నట్లు చూస్తున్నారు. దేశవిదేశాలలో పిల్లలందరి మనస్సుల నుండి స్నేహపుష్పాల వర్షాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలందరి మనస్సు యొక్క ఒకే పాట లేదా గీతాన్ని వింటున్నారు. ఆ ఒకే పాట - 'నా బాబా' నలువైపుల బాబాని కలుసుకోవాలనే శుభాశల దీపాలు వెలుగుతూ ఉన్నాయి. ఈ దివ్యదృశ్యాన్ని మొత్తం కల్పంలో బాప్‌దాదా మరియు పిల్లలు తప్ప మరెవ్వరు చూడలేరు. ఈ అమూల్య స్నేహపుష్పాలు ఈ పాత ప్రపంచపు కోహినూరు వజ్రం కంటే అమూల్యమైనవి. మనస్సు యొక్క ఈ పాటను పిల్లలు తప్ప మరెవ్వరు పాడలేరు. ఇటువంటి దీపావళి మరెవ్వరూ జరుపుకోలేరు. బాప్‌దాదా ఎదురుగా పిల్లలందరు ప్రత్యక్షంగా ఉన్నారు. ఈ స్థూలస్థానంలో అయితే అందరు కూర్చోలేరు కానీ బాప్‌దాదా యొక్క హృదయసింహాసనం చాలా విశాలమైనది. అందువలన అందరినీ ప్రత్యక్షరూపంలో చూస్తున్నారు. అందరి ప్రియస్మృతులు మరియు స్నేహంతో నిండిన అధికారంతో చేసే నిందలు కూడా వింటున్నారు మరియు వెనువెంట ప్రతి ఒక బిడ్డకు బదులుగా కోటానుకోట్లరెట్లు ఎక్కువ ప్రియస్మృతులు ఇస్తున్నారు.పిల్లలు అధికారంతో అంటున్నారు - మేమందరం సాకారరూపంలో కలయిక జరుపుకుంటున్నాము అని. బాబా కూడా కోరుకుంటున్నారు, పిల్లలు కూడా కోరుకుంటున్నారు. అయినా కానీ సమయానుసారం బ్రహ్మబాబా అవ్యక్తఫరిస్తా రూపంలో సాకార స్వరూపం కంటే అనేక రెట్లు తీవ్రవేగంతో సేవ చేస్తూ పిల్లలను తన సమానంగా తయారుచేస్తున్నారు. కేవలం ఒకటి, రెండు సంవత్సరాలే కాదు, అనేక సంవత్సరాలు అవ్యక్త కలయిక, అవ్యక్తరూపంలో సేవ యొక్క అనుభవం చేయించారు మరియు చేయిస్తూ ఉన్నారు కూడా! బ్రహ్మబాబా అవ్యక్తం అయినా కానీ వ్యక్తంలో ఎందుకు పాత్ర అభినయించారు? సమానంగా తయారుచేయడానికి. బ్రహ్మబాబా అవ్యక్త నుండి వ్యక్తంలోకి వచ్చారు కనుక దానికి బదులుగా పిల్లలు ఏమి చేయాలి? వ్యక్తం నుండి అవ్యక్తం అవ్వాలి. సమయానుసారం ఇప్పుడు అవ్యక్త కలయిక, అవ్యక్తరూపం ద్వారా సేవ చాలా అవసరం. అందువలనే సమయానుసారం బాప్‌దాదా అవ్యక్త కలయిక యొక్క అనుభూతి గురించి సైగ చేస్తూ ఉన్నారు. దీని కొరకు తపస్యా సంవత్సరం కూడా జరుపుకుంటున్నారు కదా! బాప్‌దాదాకి సంతోషంగా ఉంది - ఎక్కువమంది పిల్లలకు ఉత్సాహ, ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. కొద్దిమంది మాత్రం ప్రోగ్రామ్ అనుసరించి చేయాల్సిందే అని అనుకుంటున్నారు. 1. ప్రోగ్రామ్ అనుసరించి చేయటం, 2. మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో చేయటం. నేను దేనిలో ఉన్నాను? అని ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి. సమయం యొక్క పరిస్థితులు అనుసరించి, స్వ ఉన్నతి కొరకు, సేవలో తీవ్రవేగం కొరకు, బాప్‌దాదా యొక్క స్నేహానికి బదులు ఇచ్చేటందుకు ఇప్పుడు తపస్సు చాలా అవసరం. ప్రేమించడం చాలా సహజం మరియు అందరు ప్రేమిస్తారు, బాబాకి ఇది కూడా తెలుసు కానీ ప్రేమకు ఫలితంగా బాప్‌దాదా సమానంగా అవ్వాలి. ఈ సమయంలో బాప్‌దాదా ఇది చూడాలను కుంటున్నారు. దీనిలో కొద్దిమందిలో కొద్దిమందే వస్తున్నారు. కోరిక అందరికీ ఉంది కానీ కోరుకునేవారు మరియు చేసేవారు - వీటి సంఖ్యలో తేడా ఉంది. ఎందుకంటే తపస్సుకి సహా

Created by Universal Document Converter

మరియు సహజ పునాది - బేహద్‌వైరాగ్యం. బేహద్‌వైరాగ్యం అంటే నలువైపుల ఉన్న హద్దులను వదిలేయాలి. ఎందుకంటే హద్దులను తోడుగా చేసేసుకున్నారు. సమయప్రమాణంగా ప్రియంగా అయ్యారు కానీ సమయప్రమాణంగా, శ్రీమతానుసారం, నిమిత్తమైన ఆత్మల సైగ ప్రమాణంగా సెకనులో బుద్ధిని ప్రియం నుండి మరలా అతీతం అయిపోవాలి, కానీ అలా అవ్వటంలేదు. ఎంత తొందరగా ప్రియంగా అవుతున్నారో అంత తొందరగా అతీతం అవ్వలేకపోతున్నారు. ప్రియంగా అవ్వటంలో తెలివైనవారు కానీ అతీతంగా అవ్వటంలో ధైర్యం కావాలి అని అనుకుంటున్నారు. అతీతం అవ్వటమే హద్దులను వదలడం, హద్దులను వదలడమే బేహద్‌వైరాగ్యవృత్తి. హద్దులను తోడుగా చేసుకుని పట్టుకోవటం వస్తుంది కానీ వదలటంలో ఏం చేస్తున్నారు? పెద్ద ప్రశ్నార్ధకం పెట్టేస్తున్నారు. సేవకి ఇన్‌చార్జ్ అవ్వటం చాలా బాగా వస్తుంది కానీ ఇన్‌చార్జ్‌తో పాటు స్వయం యొక్క మరియు ఇతరుల యొక్క బ్యాటరీ చార్జ్ చేసుకోవటం కష్టం అనిపిస్తుంది. అందువలన వర్తమాన సమయంలో తపస్సు ద్వారా బేహద్‌వైరాగ్యవృత్తి చాలా అవసరం.

తపస్సు యొక్క సఫలతకు విశేష ఆధారం లేదా సహజసాధనం - ఒక మాట యొక్క పాఠాన్ని పక్కా చేసుకోండి. రెండు, మూడు వ్రాయటం కష్టంగా ఉంటుంది, కానీ ఒకటి వ్రాయటం చాలా సహజం. తపస్సు అనగా ఒకని వారిగా అవ్వటం. దీనినే బాప్‌దాదా ఏక్‌నామి అని అంటారు. తపస్సు అంటే మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయటం, తపస్సు అంటే ఏకాంత ప్రియులుగా ఉండటం, తపస్సు అంటే స్థితిని ఏకీరసంగా ఉంచుకోవటం, తపస్సు అంటే ప్రాప్తించిన సర్వ ఖజానాలను వ్యర్ధం నుండి రక్షించాలి, అంటే ఎకానమిగా (పొదుపు) నడుచుకోవాలి. కనుక ఒకటి అనే పాఠం పక్కా అయ్యింది కదా - ఒకటి యొక్క పాఠం కష్టమా లేక సహజమా? అవ్వటానికి సహజమే, కానీ.... అని ఇలాంటి భాష మాట్లాడటంలేదు కదా!

చాలా చాలా భాగ్యవంతులు. అనేక రకాలైన శ్రమల నుండి విముక్తులయ్యారు. ప్రపంచం వారి చేత అయితే సమయం చేయిస్తుంది మరియు సమయానికి గత్యంతరం లేక చేస్తారు. పిల్లలను బాబా సమయానికి ముందుగానే తయారుచేస్తున్నారు మరియు బాబాపై ప్రేమతో చేస్తున్నారు. ఒకవేళ ప్రేమతో చేయకుండా, కొద్దిగానే చేస్తే ఏమౌతుంది? గత్యంతరం లేక చేయవలసే వస్తుంది. బేహద్‌వైరాగ్యాన్ని ధారణ చేయవలసే ఉంటుంది కానీ గత్యంతరం లేక చేస్తే ఫలం లభించదు. ప్రేమకు ప్రత్యక్షఫలం మరియు భవిష్యఫలం తయారవుతుంది మరియు గత్యంతరం లేక చేసేవారు ఎక్కడోఅక్కడి నుండి క్రాస్ చేయవలసి ఉంటుంది.
క్రాస్ చేయటం కూడా కనుక ఏది ఇష్టం? ప్రేమతో చేస్తారు. బాప్‌దాదా మరెప్పుడైనా హద్దులు యొక్క జాబితా చెప్తారు. తెలుసుకోవటంలో అయితే తెలివైనవారే, రివైజ్ చేయిస్తారు. ఎందుకంటే బాప్‌దాదా అయితే పిల్లల యొక్క ప్రతి రోజు యొక్క దినచర్య ఎప్పుడు కావాలంటే అప్పుడు చూడగలరు. మొత్తం రోజంతా ఒక్కొక్కరినీ చూసే వ్యాపారం చేయరు. సాకార బ్రహ్మాబాబాని చూసారు కదా - ఆయన దృష్టి స్వతహాగానే ఎక్కడ పడేది? మీ ఉత్తరాలైనా, మీ లెక్కలఖాతా అయినా, ఏదైనా నడవడిక గురించి అయినా, 8 పేజీల ఉత్తరం వ్రాసినా కానీ బాబా యొక్క దృష్టి ఎక్కడ పడేది? ఎక్కడ సలహా ఇవ్వాలో అక్కడ తప్పక దృష్టి పడేది. బాప్‌దాదా అందరినీ చూస్తారు మరియు చూడరు కూడా, బాప్‌దాదాకి అన్నీ తెలుసు మరియు తెలియవు కూడా అంటే అవసరం కానివి చూడరు, తెలుసుకోరు. ఆటలు అయితే చాలా మంచివి చూస్తున్నారు, వాటి గురించి

Created by Universal Document Converter

మరోసారి ఎప్పుడైనా చెప్తాను. మంచిది. తపస్సు చేయటం, బేహద్‌వైరాగ్యవృత్తిలో ఉండటం సహజమే కదా! హద్దులను వదలటం కష్టమా? కానీ తయారవ్వవలసింది కూడా మీరే. కల్పకల్పం ప్రాప్తికి అధికారిగా అయ్యారు మరియు తప్పక అవుతారు కూడా. మంచిది. ఈ సంవత్సరం కల్పపూర్వపు వారు, అనేక కల్పాల పాతవారు, మరియు ఈ కల్పంలో క్రొత్తవారు అయిన పిల్లలకు అవకాశం లభించింది. అవకాశం లభించినందుకు సంతోషంగా ఉంది కదా? ఎక్కువమంది క్రొత్తవారు, టీచర్స్ పాతవారు. కనుక టీచర్ ఏమి చేస్తారు? వైరాగ్యవృత్తిని ధారణ చేస్తారు కదా? హద్దులను వదిలేస్తారా? లేదా ఆ సమయంలో చేయాలనుకుంటున్నాము కానీ ఎలా చేయము అంటారా? చేసి చూపించేవారా లేక చెప్పేవారా? నలువైపుల నుండి పిల్లలు ఎవరైతే వచ్చారో వారందరినీ బాప్‌దాదా సాకారరూపంలో చూసి హర్షిస్తున్నారు. ధైర్యం పెట్టుకున్నారు మరియు బాబా సహాయం సదా ఉండనే ఉంటుంది. అందువలన సదా ధైర్యం ద్వారా సహాయాన్ని అనుభవం చేసుకుంటూ సహజంగా ఎగురుతూ వెళ్ళండి. బాబా సహాయం చేస్తారు కానీ తీసుకునేవారు తీసుకోవాలి. దాత అయితే ఇస్తున్నారు కానీ తీసుకునేవారు శక్తిననుసరించి తయారవుతున్నారు. శక్తిననుసరించి తీసుకునేవారిగా కాకూడదు., సదా సర్వశక్తివంతులుగా అవ్వాలి. అప్పుడు వెనుక వచ్చినవారు కూడా ముందు నెంబర్ తీసేసుకుంటారు. అర్థమైందా! సర్వశక్తుల అధికారాన్ని పూర్తిగా పొందండి.

**నలువైపుల ఉన్న సర్వస్నేహి ఆత్మలకు, సదా బాబా యొక్క ప్రేమకు బదులు ఇచ్చేవారికి, అనన్య ఆత్మలకు, సదా తపస్వీమూర్తి స్థితిలో స్థితులయ్యే వారికి, బాబాకి సమీప ఆత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని లక్షణ రూపంలోకి తీసుకువచ్చేవారికి, దేశవిదేశాల పిల్లలందరికీ మనోభిరాముడైన బాబా యొక్క మనస్పూర్వక లేదా ప్రాణప్రదమైన, దయ లేదా ప్రేమతో కూడిన ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తపస్సే పెద్ద సమారోహం, తపస్సు అంటే బాబాతో మజా జరుపుకోవటం .... 31-12-90

సదా మజాలో ఉండే భాగ్యవంతులైన పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న క్రొత్త జ్ఞానం ద్వారా ప్రతి సమయం క్రొత్త జీవితం, క్రొత్త వృత్తి, క్రొత్త దృష్టి, క్రొత్త సృష్టి యొక్క అనుభవం చేసుకునే పిల్లలకు ప్రేమపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సమయంలో నలువైపుల ఉన్న పిల్లలందరు తమ మనస్సు రూపీ దూరదర్శిని ద్వారా వర్తమాన సమయం యొక్క దివ్యదృశ్యాన్ని చూస్తున్నారు. అందరికీ ఒకే సంకల్పం - దూరంగా ఉంటూ సమీపంగా ఉండాలి అని. బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూస్తున్నారు. అందరి క్రొత్త ఉత్సాహఉల్లాసాల యొక్క, మనస్సు యొక్క శుభాకాంక్షల పాటను వింటున్నారు. స్నేహంతో నిండిన అందరి వెరైటీ పాటలు చాలా బావున్నాయి. అందువలన అందరికీ వెనువెంటనే బదులు లేదా జవాబు ఇస్తున్నారు. క్రొత్త సంవత్సరం యొక్క, క్రొత్త ఉత్సాహఉల్లాసాల యొక్క, ప్రతి సమయం మీలో దివ్యతను తీసుకురావాలని సదాకాలిక శుభాకాంక్షలు. కేవలం ఈరోజు

Created by Universal Document Converter

క్రొత్తసంవత్సరం కారణంగా శుభాకాంక్షలు చెప్పడంలేదు; అవినాశి బాబాపై అవినాశిప్రీతిని నిలుపుకునే పిల్లలకు సంగమయుగం యొక్క ప్రతి ఘడియ జీవితంలో క్రొత్తదనం తీసుకువచ్చేదే. అందువలన ప్రతి ఘడియకు అవినాశి బాబా యొక్క అవినాశి శుభాకాంక్షలు. బాప్‌దాదా యొక్క విశేష సంతోషంతో నిండిన అభినందనల ద్వారానే బ్రాహ్మణాత్మలందరూ వృద్ధి పొందుతున్నారు. బ్రాహ్మణజీవితం యొక్క పాలనకు ఆధారం - అభినందనలు. అభినందనల యొక్క సంతోషం ద్వారానే ముందుకు వెళ్తున్నారు. తండ్రి స్వరూపంలో ప్రతి సమయం అభినందనలు. శిక్షకుని స్వరూపంతో ప్రతి సమయం శభాష్, శభాష్ అనే మాట పాస్‌విత్‌ఆనర్ చేస్తుంది. సద్గురువు రూపంలో ప్రతి శ్రేష్టకర్మకు ఆశీర్వాదాలు లభిస్తాయి ఆ ఆశీర్వాదాలు సహజ మరియు ఆనందజీవితాన్ని అనుభవం చేయిస్తున్నాయి. అందువలన కోటానుకోట్ల భాగ్యవంతులు. భాగ్యవిధాత భగవంతుని పిల్లలుగా అయ్యారు అంటే సంపూర్ణ భాగ్యానికి అధికారులు అయ్యారు. ప్రజలైతే విశేషమైన రోజుల్లోనే విశేష శుభాకాంక్షలు ఇస్తారు కానీ మీకు కేవలం క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలే లభిస్తున్నాయా? మొదట తారీఖు నుండి రెండవ తారీఖు వచ్చేసరికి శు భాకాంక్షలు కూడా సమాప్తి అయిపోతాయా? మీకు ప్రతి సమయం, ప్రతి ఘడియ విశేషమే, సంగమయుగమే విశేషయుగం, శుభాకాంక్షల యుగం. అమృతవేళ ప్రతి రోజు బాబా నుండి శుభాకాంక్షలు తీసుకుంటున్నారు కదా! ఈరోజు కేవలం నిమిత్తమాత్రంగా జరుపుకుంటున్నారు కానీ సదా జ్ఞాపకం పెట్టుకోండి - ప్రతి ఘడియ ఆనంద ఘడియ. మాజాయే మజా కదా? ఎవరైనా మీ జీవితంలో ఏమి ఉంది? అని అడిగితే ఏమి జవాబు చెప్తారు? ఆనందమే ఆనందం అంటారు కదా! కల్పమంతటి మజా ఈ జీవితంలో అనుభవం చేసుకుంటున్నారు. ఎందుకంటే బాబాతో కలయిక యొక్క మజా యొక్క అనుభవం కల్పమంతటిలో రాజ్యాధికారం మరియు పూజ్యాధికారం రెండింటినీ అనుభవం చేయిస్తుంది. పూజ్యస్థితి యొక్క ఆనందం మరియు రాజ్యం చేసే ఆనందం - రెండింటి జ్ఞానం ఇప్పుడే ఉంది. అందువలనే ఇప్పుడే ఆనందం.

ఈ సంవత్సరం ఏమి చేస్తారు? నవీనత చేస్తారు కదా! ఈ సంవత్సరాన్ని సమారోహ సంవత్సరంగా జరుపుకోవాలి. తపస్సు చేయాలా లేక సమారోహం జరుపుకోవాలా అని ఆలోచిస్తున్నారా? తపస్సే పెద్ద సమారోహం. ఎందుకంటే హఠయోగం చేయనక్కర్లేదు. తపస్సు అంటే బాబాతో ఆనందంగా ఉండటం, కలయిక యొక్క ఆనందం, సర్వప్రాప్తుల యొక్క ఆనందం, సమీపత యొక్క అనుభవం యొక్క ఆనందం, సమానస్థితి యొక్క ఆనందం అంటే ఇది సమారోహమే అయ్యింది కదా! సేవ యొక్క పెద్దపెద్ద సమారోహాలు చేయరు కానీ తపస్సు యొక్క వాతావరణం వాణీ శాంతి, మరియు శక్తి యొక్క అనుభవం దూరం నుండే అవుతుంది. కనుక మీలో ఏ నవీనత తీసుకువస్తారు? నవీనతయే అందరికీ ప్రియంగా అనిపిస్తుంది. సదా మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - ఈరోజు మనస్సు అంటే స్వయం యొక్క సంకల్ప శక్తిలో విశేషంగా ఏ విశేషతను తీసుకువచ్చాను? మరియు ఇతరాత్మల కొరకు మనసాసేవ అంటే శు భభావన, శుభకామన యొక్క విధి ద్వారా ఎంత వృద్ధిని పొందాను? అంటే శ్రేష్టత యొక్క నవీనత ఏమి తీసుకువచ్చాను? వెనువెంట మాటలో మధురత, సంతుష్టత, సరళత యొక్క నవీనతను ఎంత తీసుకువచ్చాను? అని. బ్రాహ్మణాత్మల మాటలు సాధారణంగా ఉండవు. మాటలో ఈ మూడు విషయాలు స్వయానికి మరియు ఇతరాత్మలకు అనుభవం అవ్వాలి; దీనినే నవీనత అని

Created by Universal Document Converter

అంటారు. వెనువెంట ప్రతి కర్మలో నవీనత అంటే ప్రతి కర్మ స్వయానికి మరియు ఇతరులకు ప్రాప్తి యొక్క అనుభవం చేయిస్తుంది. కర్మ యొక్క ప్రత్యక్షఫలం లభించాలి మరియు భవిష్యఫలం జమ అయినట్లు అనుభవం అవ్వాలి. వర్తమాన సమయంలో ప్రత్యక్షఫలంగా సదా సంతోషం మరియు శక్తి యొక్క ప్రసన్నత అనుభవం అవ్వాలి మరియు భవిష్యత్తుకి జమ అయినట్లు అనుభవం అవ్వాలి. అప్పుడు సదా స్వయాన్ని నిండుగా, సంపన్న ఆత్మగా అనుభవం చేసుకుంటారు. కర్మరూపి బీజం ప్రాప్తి అనే వృక్షంతో నిండుగా ఉండాలి; ఖాళీగా ఉండకూడదు. నిండుగా ఉన్న ఆత్మకు అలౌకిక నషా స్వతహాగా ఉంటుంది. ఇలా నవీన కర్మ చేసారా? వెనువెంట సంబంధ, సంపర్కంలో ఏమి నవీనత తీసుకురావాలి? ఈ సంవత్సరం దాత యొక్క పిల్లలం, మాస్టర్ దాతలం- ఈ స్మృతిని స్వరూపంగా అనుభవం చేసుకోండి. బ్రాహ్మణాత్మ అయినా, సాధారణ ఆత్మ అయినా కానీ ఎవరి సంబంధ, సంపర్కంలోకి వచ్చినా కానీ వారికి మాస్టర్ దాతలైన మీ ద్వారా ప్రాప్తి యొక్క అనుభవం అవ్వాలి. ధైర్యం లభించినా, ఉత్సాహఉల్లాసాలు లభించినా, శాంతి లేదా శక్తి లభించినా, సహజ విధి లభించినా, సంతోషం లభించినా కానీ అనుభవం వృద్ధి అయినట్లు అనుభూతి అవ్వాలి. ప్రతి ఒక్కరికీ ఎంతో కొంత ఇవ్వాలి, తీసుకోకూడదు, ఇవ్వాలి. ఇవ్వటంలో తీసుకోవటం నిండి ఉంటుంది, కానీ నేను మాస్టర్‌దాత అవ్వాలి అనుకోవాలి. ఈవిధంగా మీ స్వభావ, సంస్కారాలలో కూడా బాబా సమానత యొక్క నవీనతను తీసుకురావాలి. నా స్వభావం అనకూడదు, బాబా స్వభావమే నా స్వభావం అనాలి. బ్రహ్మ యొక్క సంస్కారమే బ్రాహ్మణుల సంస్కారం. ఇలా ప్రతి రోజు మీలో క్రొత్తదనం తీసుకువస్తూ ఉంటే స్వతహాగానే క్రొత్త ప్రపంచం స్థాపన అయిపోతుంది. అర్థమైందా! క్రొత్త సంవత్సరంలో ఏమి చేస్తారు? గడిచిపోయిన సంవత్సరం గడిచిపోయినది అని సమాప్తి సమారోహం జరుపుకోవాలి మరియు వర్తమానం యొక్క సమానత మరియు సమీపత యొక్క సమారోహం జరుపుకోవాలి మరియు భవిష్యత్తుకి సదా సఫలత యొక్క సమారోహం జరపాలి. సమారోహ సంవత్సరం జరుపుకుంటూ ఎగురుతూ ఉండాలి. డబల్ విదేశీయులు మజాలో ఉండటం ఇష్టపడతారు కదా! మజాగా ఉండేటందుకు రెండు మాటలు గుర్తు పెట్టుకోవాలి - 1.డాట్ (బిందువు) 2. నాట్ (కాదు). దేనిని నాట్ అనాలో తెలుసు కదా! మాయని నాట్ ఎలౌవ్ (మాయని రానివ్వకూడదు). నాట్ చేయటం వస్తుందా లేక కొద్దికొద్దిగా ఎలౌవ్ చేస్తున్నారా? (మాయని రానివ్వటంలేదు కదా, అప్పుడప్పుడు రానిస్తున్నారా) డాట్ (బిందువు) పెట్టేస్తే అది ఇక రాదు (నాట్). డబల్ నషా ఉంది కదా!

భారతవాసీయులు ఏం చేస్తారు? భారతదేశం మహాన్ దేశం ఇది ఈనాటి స్లోగన్. మరియు భారతదేశం యొక్క మహాన్ ఆత్మలకు మహాత్ములుగా మహిమ ఉంది. భారత్ మహాన్ అంటే భారతవాసీయులు మహాన్ ఆత్మలు. ప్రతి సమయం మీ మహానత ద్వారా భారతదేశం మహానాత్మల స్థానంగా, దేవాత్మల స్థానంగా సాకారరూపంలో తయారుచేయండి. చిత్రం సమాప్తి అయ్యి చైతన్య దేవాత్మల స్థానంగా అందరికీ చూపించాలి. డబల్‌విదేశీయులు మరియు భారతవాసీయులు అని కాదు ఇప్పుడు అందరు మధువననివాసీలు. మంచిది.

**నలువైపుల ఉన్న మాస్టర్ దాత పిల్లలకు, సదా బాబా ద్వారా శుభాకాంక్షలు పొందే విశేషాత్మలకు, సదా ఆనందంలో ఉండే భాగ్యవాన్ ఆత్మలకు, సదా స్వయంలో నవీనత తీసుకువచ్చే మహాన్ ఆత్మలకు, ఫరిస్తా నుండి దేవాత్మగా అయ్యే సర్వశ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter